ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 93 పేజీలు: 12 వెల: 6.50

రాష్ట్రంలో కొనసాగుతున్న పెన్షన్ల పంపిణి
'గాజుగ్లాసు'పై హైకోర్టు విచారణ వాయిదా
2లో




## బిసి, మైనారిటీలకు 50 యేళ్లకే పెన్షన్

### మీ భూములపై జగన్ ఫోటో ఎందుకు?

### మాటతప్పిన జగన్‌కు ఓటడిగే హక్కు లేదు

### కడప, రాయచోటి సభల్లో మాజీ సిఎం చంద్రబాబు

**కడప, ప్రభాతవార్త 2 కడప బ్యూరో:** గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాట తప్పిన జగన్‌కు ఓటు అడిగే హక్కులేదని మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. 99 శాతం హామీలు అమలు చేసినట్లు సిఎం పచ్చి అబద్దాలు చెబుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు కడప, రాయచోటిలలో జరిగిన రోడ్‌షో, బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో వెలవెల బోతుందన్నారు. భూములపై ఏహక్కుతో పాసుపుస్తకాలలో తమ ఫోటో వేసుకున్నారని ప్రశ్నించారు. ఆయన తాతవా, తండ్రివా అని నిలదీశారు. జగన్ ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తీసుకొచ్చి భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని తాము అధికారంలోకి వస్తే ల్యాండ్ టైటిల్ చట్టం రద్దుచేసి కొత్త చట్టం తీసుకొచ్చి మీ పట్టాలు మీకిస్తామని హామీ ఇచ్చారు. పెట్రోల్, డీజిల్ 9 సార్లు పెంచడంతోపాటు విద్యుత్ చార్జీలు, నిత్యావసర ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. జే బ్రాండ్ మద్యం అమ్మకాలు ద్వారా మందుబాబుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయనకుమాత్రం కమిషన్ వస్తున్నదని ధ్వజమెత్తారు. మద్యపాన నిషేధం, సిపిఎస్ రద్దు జాబు గ్యారంటీ, మెగా డీఎస్సీ అంటూ ఓట్లు దండుకొని అధికారంలోకివచ్చాక వాటిని గాలికి వదిలేశారన్నారు. ఎన్నికల ముందు >>2


గురువారం కడపలో జరిగిన రోడ్‌షోలో ప్రసంగిస్తున్న చంద్రబాబు



### మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాం

### 3 లక్షలు పైగా ఉద్యోగాలు ఇచ్చాం

### ప్రజలు వైఎస్సార్సీపై పూర్తి విశ్వాసంతో ఉన్నారు: సిఎం జగన్

## మళ్లీ అఖండ విజయమే

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు మనం ఎన్నికల ప్రణాళికలో చేసిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామనే నమ్మకంతో ఉన్నారని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మళ్లీ అఖండ విజయం సాధించి అధికారంలోకి వస్తుందన్నారు. వైనాట్ 200(175 అసెంబ్లీ, 25 పార్లమెంటు స్థానాలు) అనే మన నమ్మకం ఒమ్ముకాదనే విశ్వాసంతోనే అడుగులు ముందుకు వేద్దామన్నారు. గురువారం సిఎం జగన్ వర్చువల్‌గా రాష్ట్రంలోని పార్టీనేతలు, కార్యకర్తలతో తాజా ఎన్నికల సరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ మనం తెచ్చిన సంక్షేమ పథకాలు, అమలు చేసిన వాగ్దానాలనే తాను చెస్తానని చంద్రబాబు ప్రజలను నమ్మించాలని ప్రయాసపడుతున్నాడన్నారు.

వాస్త వానికి ఆయన ఏమీ ఇస్తానన్నాడో అవన్ని మనం ఎన్నికల నూతన ప్రణాళిక నవరత్నాలు ప్లస్‌లో పొందుపర్చామన్నారు. తాను ఇచ్చిన ప్రతి వాగ్దానం అమలు సాధ్యమైన వన్నారు. వాటిని చేసి చూపిస్తానన్నారు. ఈ ప్రణాళికలో విద్యా, వైద్యం, ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై స్పష్టత నిచ్చామన్నారు. గత అయిదేళ్లలో రాష్ట్రంలో విద్యా, ఉపాధి అవకాశాలు పెంచామన్నారు. భారీ పారిశ్రామిక పెట్టుబడులు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెచ్చామన్నారు. అందుబాటులోకి పోర్టులు, షిపింగ్ హర్బర్లు వస్తున్నాయన్నారు. ఇప్పటికే దగ్గర మూడు లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించామన్నారు.

గ్రామ సచివాలయ వ్యవస్థలోనే రెండు లక్షల ఉద్యోగాలు, వైద్య రంగంలో 53వేల ఉద్యోగాలు, అధ్యాపకరంగంలో ,గ్రూప్ సర్వీస్సులో ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఏ విషయంలోనైనా మనం ఇచ్చిన వాగ్దానం తప్పలేదన్నారు. ఎన్నికల ప్రణాళికలో లేకుండా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. మనం రూపొందించిన నవరత్నాలు ప్లస్ ఎన్నికల ప్రణాళికలను ప్రజలు దగ్గరకు తీసుకుని వెళ్లాలన్నారు.

మన పట్ల విశ్వసనీయతే వారిని మనం అండగా నిలుపుతుంది. నవరత్నాలు ప్లస్‌లో మనం అమలులో ఉన్న సంక్షేమ పథకా లను అమలు చేస్తూ, వాటి లబ్ది మొత్తాన్ని పెంచుతామన్నారు. వీటితో పాటుగా స్పష్టంగా తొమ్మిది హామీలను ఇచ్చారన్నారు. ఇక నుంచి రోజుకు నాలుగు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటానన్నారు.

## జగన్ చేసింది ఇసుక దోపిడీయే


గురువారం పాలకొండలో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో పవన్‌కల్యాణ్

### అన్నివర్గాలను ప్రభుత్వం ముంచేసింది: పాలకొండ వారాహి యాత్రలో పవన్

**శ్రీకాకుళం, మే 2 ప్రభాతవార్త:** కలలు నిజం చేయడానికి సిద్ధం అంటూ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద పెద్ద పోస్టర్లు వేయించాడు. ఆయన ఎవరి కలలు నిజం చేశాడు? యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాడా? మెగా డిఎస్సీ ప్రకటించాడా? తోటపల్లి ఆధునీకరణ చేశాడా? ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేశాడా? వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పాడు చేశాడా? ఆయన చేసింది ఏదైనా ఉంది అంటే రూ.60లు ఉన్న మద్యం బాటిల్‌ను రూ.200లకు పెంచాడు. 30వేల ఆడబిడ్డలు అదృశ్యం కావడం, వారి ఇళ్లల్లో కన్నీరు మిగల్చాడు. ఇలాంటి వ్యక్తా మన కలలను నిజం చేసేది? ఇంకోసారి జగన్‌కు ఓటు అడిగే అర్హత ఉందా? అని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ ప్రశ్నించారు.

గురువారం పాలకొండలో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో పవన్‌కల్యాణ్ ప్రసంగించారు. పాలకొండ అసెంబ్లీ అభ్యర్థి నిమ్మక జయకృష్ణ అరకు లోక్‌సభ అభ్యర్థి కొత్తపల్లి గీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అంటే నాకు పంచప్రాణాలు. ఇక్కడి భాష, యాసలు, మనుషుల స్వచ్ఛమైన మనసు నా గుండెను కదిలిస్తుంది. ప్రముఖ విప్లవకవి శ్రీశ్రీ, తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి వంటి వారికి జన్మనిచ్చిన నేల నాకు నటన నేర్పిన నేల ఉత్తరాంధ్ర. ఇక్కడి యువత కడుపు మంటను అర్థం చేసుకున్నాను కనుకే రెండు చోట్ల ఓడిపోయినా దశాబ్ద కాలంగా మీకోసం నిలబడి ఉన్నాను.

**గిరుజనులకు ట్రైకార్ రుణాలు అందిస్తాం:** చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవాలనుకునే గిరిజనులకు ఐటిడిఎ ఆధ్వర్యంలో ట్రైకార్ రుణాలు అందించేది. గిరిజనులకు అందించే రుణాల్లో కేంద్రం 60శాతం, రాష్ట్రం 35 శాతం సబ్సిడీఇచ్చేవి. మిగిలిన 5శాతం లబ్ధిదా >>2

## 7న రాష్ట్రానికి ప్రధాని రాక

### రెండు రోజులు ప్రచారం

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. రాష్ట్రంలో మూడు పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని పలు ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు. ఏపీలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు కూటమిగా పోటీ చేస్తున్నాయి. కూటమి పక్షాలకు అనుకూల రీతిలో ప్రచారం చేసేందుకు ప్రధాని నరేంద్రమోడీ ఈ నెల7న ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నారు. రెండు రోజుల పాటు ప్రధాని ఎపిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు.

7వ తేది సాయంత్రం 3,30గంటలకు వేమగిరిలో తలపెట్టిన సభలో మోడీ పాల్గొని ప్రసంగిస్తారు. సాయంత్రం 5.45గంటలకు అనకాపల్లిపరిధిలోని రాజుపాలెం సభలో మోడీ పాల్గొని ప్రసంగిస్తారు. 8వ తేది సాయంత్రం పీలేరు సభలో మోడీ పాల్గొని ప్రసంగిస్తారు. అదే రోజు రాత్రి 7గంటలకు విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియం నుంచి సర్కిల్ వరకు జరిగే రోడ్‌షోలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటారు. ఎపిలో టిడిపి, జనసేన, బిజెపికూటమి ఉమ్మడి ప్రణాళికను విడుదల చేసిన నేపథ్యంలో ప్రధాన మంత్రి పాల్గొంటున్న సభల్లో ఆయా >>2



## రూ. 203 కోట్లు స్వాధీనం

### తొమ్మిది వేల కేసులు నమోదు

### 46,389 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు: సిఇఒ ఎంకె మీనా

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తాజాగా చేరిన నూతనంగా నమోదు చేసుకున్నవారితో కలిపి 4.14కోట్లు మంది ఓటర్లు ఉన్నారని ఎపి ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారరు. ఇసి కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు తెలిపారు. రాష్ట్రంలో 65,707మంది సర్వీసు ఓటర్లు ఉన్నట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒక్కో పోలింగ్ స్టేషనులో 1500 మంది ఓటర్లుకు అవకాశం కల్పిస్తామన్నారు.

ఓటర్లు సంఖ్య1500లు దాటితే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో 224 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలను పంపినట్లు వివరించారు. సీ విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 16.345 ఫిర్యాదులు అందాయన్నారు. డబ్బు. మద్యం పంపిణీపై 200 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇందులో 10,403 ఫిర్యాదులు కచ్చితమైనవి కావడంతో పరిష్కరించామన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 864 ఎఫ్ఐఆర్ నమోదైనట్లు తెలిపారు.

ఎన్నికల సందర్భంగా జరిగిన హింసాత్మక ఘటనల్లో ఇద్దరు మృతిచెందగా, 156 మందికి గాయాలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 150 ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసామన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.203 కోట్లు నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. సీజ్‌లకు సంబంధించి 9వేల >>2



03-5pg2exHMNWJQE.qxd:03-5pg2exHMNWJQE.qxd 01/01/01 7:27 AM Page 1





రాష్ట్రపతి ముర్ము గురువారం అయోధ్యలోని బాలరాముని సందర్శించిన దృశ్యం

## గాజు గ్లాసు స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించవద్దన్న
# పిటిషన్‌పై హైకోర్టు విచారణ వాయిదా
### పోలింగ్ ప్రక్రియ మారిన తరువాత గుర్తులు మార్చలేమని స్పష్టం చేసిన ఇసి

**విజయవాడ.మే2.ప్రభాతవార్తప్రతినిధి:**జనసేనకు కేటాయించిన గాజు గ్లాస్ గుర్తును ఇతరులు, స్వతంత్ర అభ్యర్దులకు కేటాయించకుండా ఆదేశించాలని తెలుగుదేశం పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది.ఇదే అంశంపై జనసేన దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ ముగించినట్లు ప్రకటించింది. ఈ క్రమంలో టిడిపి పిటిషన్‌లో తమ పార్టీ,బిజెపి,జనసేన కూటమిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.కూటమిలో అంతర్భాగంగా ఉన్న జనసేన ఇతర అభ్యర్దులకు కేటాయించడం వలన తమ గ్రాండ్ అలియెన్స్ నష్టం వాటిల్లుతుందని స్పష్టం చేసారు.ఇప్పటికే రాష్ట్రంలో పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైందని ఇసి తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.ఈ దశలో అభ్యర్దులకు కేటాయించిన సింబల్ మార్చలేమని కోర్టు దృష్టికి తెచ్చారు.ఎలక్ట్రానిక్ బ్యాలెట్‌ను ఇప్పటికే పంపించామన్నారు. ఇసి నిబంధనలను అనుసరించి మాత్రమే అభ్యర్దులకు గుర్తులు కేటాయించామని ఎన్నికల సంఘం న్యాయవాది వివరించారు. టిడిపి న్యాయవాది ఇప్పటికి స్వతంత్ర అభ్యర్దులకే కేటాయించిన గాజు గ్లాసు సింబల్‌కు బదులు మరో గుర్తు కేటాయించవచ్చునని వాదించారు. గుర్తులుకేటాయింపబడి ప్రచారంలో ఉన్న అభ్యర్దులకు చివరి క్షణంలో సింబల్ మార్చడం నిబంధనలకు విరుద్ధమని ఇసి న్యాయవాది ప్రతివాదన చేసారు.ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసినట్లు సమాచారం.ఇప్పటికే ఇసి జనసేన పోటీ చేస్తున్న కాకినాడ,మచిలీపట్టణం పార్లమెంట్ నియోజకవర్గాల్లోని ఏ అసెంబ్లీలోను గాజు గ్లాస్ గుర్తును ఇతర పార్టీలకు కేటాయించలేదని కోర్టు వివరించింది.

# 50 యేళ్లకే పెన్షన్

>> వరాలు ఇచ్చి ముద్దులు పెట్టి అనంతరం అన్నింటిపై బాదుడేబాదుడు అన్నారని పేర్కొన్నారు. మైనారిటీల హక్కులు కాపాడుతామని వారికి నాలుగుశాతం రిజర్వేషన్లు వ్యవహారం సుప్రీం కోర్టులో ఉందని మంచి న్యాయవాధులను పెట్టి పోరాడి న్యాయం చేస్తామని వారికి భరోసా ఇచ్చారు.

తాము ఇండియాలో భాగస్వామిగా ఉన్నప్పుడు ఉర్దూ యూనివర్సిటీ నిర్మించామని, కడప, విజయవాడలో హజ్ హౌస్ నిర్మిస్తామని తెలిపారు. అంతేకాక వారికి పెన్షన్‌లు ఇవ్వడంతో పాటు హజ్ యాత్రకు రూ.లక్ష ఇస్తామని హామీ ఇచ్చారు. రంజాన్‌తోఫాకూడా ఇస్తామన్నారు. నాయకుడంటే సంపద సష్టించి ఉద్యోగాలు కల్పించడంతో పాటు మౌలిక వసతులను కల్పించేవారనన్నారు. తాను బటన్ నొక్కుతున్నట్లు జగన్ గొప్పలు చెబుతున్నాడని, బటన్ ఎవరైనా నొక్కవచ్చునని ప్రధానమంత్రి కూడా బటన్‌నొక్కుతున్నప్పటికి ఆయన బయటకు చెప్పుకోవడం లేదని స్పష్టం చేశారు. ఒంటిమిట్టలో చేనేత కుటుంబం ఆత్మహత్యకు వైఎస్సార్సీ నాయకులే కారణమని ఇలాంటి వారు మళ్లీ అధికారంలోకి వస్తే మన బ్రతుకులు ఛిద్రమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమరి ప్రజా మేనిఫెస్టోని ముఖ్యంగా బీసీ,మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాక, చంద్రన్న బీమా మళ్లీ పునరుద్దరిస్తామని తద్వారా బాధితులకు ఆర్దిక సహకారం అందిస్తామన్నారు. ఆరోగ్య భీమా కింద రూ.25లక్షలు ఇస్తామని ఎక్కడైనా ప్రయివేటు ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవచ్చని, మండల కేంద్రాలలో జనరిక్ మందుల షాపులు ఏర్పాటుచేస్తామని షుగరు, బిపిఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.వివేకా హత్యకేసులు నిందితుడిగా ఉన్న అవినాష్‌రెడ్డి చిన్న పిల్లవాడని జగన్‌మోహన్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని చిన్నవాడైతే బడికి పంపాలి కాని, పార్లమెంటుకు పంపుతారా అని ప్రశ్నించారు. కడపలో స్టీలు ప్లాంటు నిర్మాణం చేయలేదని అన్నారు.

తాము అధికారంలోకి వస్తే మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడంతో పాటు, ఆర్టీసీ బస్సుల్లో వారికి ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు .అంతేకాక విద్యుత్ బిల్లులను కూడా నియంత్రిస్తామని తెలిపారు. కూటమి అధికారంలోకి వస్తే కొత్తగా ఏర్పాటుచేసిన రాయచోటి జిల్లా కేంద్రాన్ని మారుస్తారని ప్రచారం చేస్తున్నారని ఎట్టి పరిస్థితిలో జిల్లా కేంద్రాన్ని మార్చమని హామీ ఇచ్చారు. కొత్తగా ఏర్పాటైన అన్నమయ్య జిల్లాను అభివద్ది పరచడంతోపాటు పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రూ.4వేలు పెన్షన్‌లు ఇచ్చి ప్రతి నెల 1వ తేదీ ఇంటికి పంపిస్తామని చెప్పారు. మాజీ సిఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి సిఎంగా ఉన్న సమయంలో ఈప్రాంతం అభివద్ధి జరిగిందని, ఎన్నికల్లో ఆయనను ఆదరించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి నాలుగుసార్లు అవకాశం ఇచ్చామని, రాంప్రసాద్ రెడ్డికి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు.

# ఎపికి మరో వందేభారత్..

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైలు ప్రయాణికులకు కేంద్రం శుభవార్త తెలిపింది.రాష్ట్రంలో కీలక పట్టణాల మధ్య ఇప్పటికే నడుస్తున్నవందేభారత్ రైళ్లకు ప్రజాదరణ భారీగా పెరిగింది. ఈ క్రమంలో మరో వందేభారత్ రైలును రాష్ట్ర ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రానున్నది, ప్రస్తుతం సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య నడుస్తోన్న రెండు వందేభారత్ రైళ్లు, అలాగే విజయవాడ-చెన్నై, విశాఖపట్నం-భువనేశ్వర్, సికింద్రాబాద్-తిరుపతి, కాచిగూడ-యశ్వంత్‌పూర్ వందేభారత్ రైళ్లు ఫుల్ ఆక్యుపెన్సీ తో దూసుకుపోతున్నాయి. ఈ క్రమంలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లతో పాటు వందేభారత్ మెట్రో రైళ్లను కూడా త్వరలోనే ప్రవేశపెట్టబోతున్నట్టు కేంద్రం తెలిపింది. వచ్చే జులై నుంచి వందేమెట్రో రైళ్లు పట్టాలెక్కనుండగా..ఏపీకి కూడా ఒకటి కేటాయిస్తున్నట్టు సమాచారం. తిరుపతి నుంచి చెన్నై మధ్య ఈ వందేభారత్ మెట్రో రైటు పరుగులు పెట్టనున్నట్లు తెలుస్తోంది. జులై నెలలో ట్రయిల్ రన్ చేపట్టనుండగా..రెండు వారాల ట్రయిల్ రన్ అనంతరం . చెన్నై -తిరుపతి వందేమెట్రో పూర్తిస్థాయిలో నడవనుంది. 100 నుంచి 250 కిలోమీటర్ల దూరం ఉన్న నగరాల మధ్య ఈ వందేభారత్ మెట్రో సర్వీసులను ప్రవేశపెట్టనుంది కేంద్ర రైల్వేశాఖ. గరిష్ఠంగా గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ రైళ్లకు కనీసం బోగీలు ఉండనున్నాయి. తొలిదశలో 50 వందేభారత్ మెట్రో రైళ్లు దేశవ్యాప్తంగా అందుబాటులోకి రానున్నాయి.




గురువారం బీహార్‌లోని శరన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# ఎపిలో మండుతున్న ఎండలు
## ప్రకాశం జిల్లా ఎండ్రపల్లి 47.1 డిగ్రీలు, మార్కాపురంలో 47 డిగ్రీలు నమోదు

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఎండల తీవ్రత అధికంగా ఉంటుంది.ఎండ దెబ్బకు జనం బెంబేలు ఎత్తున్నారు.ఇంటి నుంచి బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. గురువారం ప్రకాశం జిల్లా ఎండ్రపల్లి 47.1 డిగ్రీలు, మార్కాపురంలో 47 డిగ్రీలు, నంద్యాల జిల్లా బనగాన పల్లిలో 46.7 డిగ్రీలు, నెల్లూరు జిల్లా వేషినాపి అక్కమాంబపురంలో 46.6 డిగ్రీలు,చిత్తూరు జిల్లా తవణంపల్లె, వైఎస్సార్ కడపజిల్లా జమ్మలమడుగులో 45.4 డిగ్రీలు,అనంతపురం జిల్లా తెరన్నపల్లి,కర్నూలు జిల్లా గూడూరు,పల్నాడు జిల్లా విజయపురిలో 45.3 డిగ్రీలు తిరుపతి జిల్లా చియ్యవరంలో 44.8, ఎన్టీ జిల్లా జగ్గయ్యపేట(చిల్లకల్లు), నందిగామలో 44,7 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖాధికారులు వెల్లడించారు.14జిల్లాల్లో సగటు ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు నమోదయ్యాయి.33 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 188 మండలాల్లో వడగాల్పులు వీచాయి.రాయలసీమ జిల్లాలలో ఎక్కువగా వడగాలులు వీస్తున్నాయి. కోస్తాంధ్ర ఉక్కపోత వాతావరణం ఉంది. మరో 5 రోజుల పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్ర అధికారులు వెల్లడించారు. తిరుపతి వాసులను భానుడు బెంబేలెత్తిస్తున్నాడు. ఎండలు మండిపోతున్నాయి. ఫిబ్రవరి చివరి నుంచి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరుగుతూ పోయాయి. గ్రీష్మ తాపానికి తల్లిడిల్లిపోతున్నారు. ఎటు చూసిని కర్ఫ్యూ వాతావరణం తిరుపతి నగరంలో కనిపిస్తోంది.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇదే తరహాలో ఎండలు మండిపోతున్నాయి. ఎండల దాటికి ప్రజలు ఇళ్లు వదిలి బయటకు రావా లంటేనే భయపడే పరిస్థితి ఉంది. నగరంలోని ప్రధాన కూడళ్లు బోసిపోయి కనిపిస్తున్నాయి. గడిచిన నాలుగైదు రోజులుగా తిరుపతి, చుట్టుపక్కల ఉన్న కొన్ని ప్రాంతాల్లో సుమారుగా 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది. శుక్రవారం,శనివారం వరకు ఇదే పరిస్దితి కొన సాగే అవకాశంఉందని వాతావరణ శాఖాధికారులు తెలిపారు. వడగాల్పులు,ఎండలు దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# రాష్ట్రంలో కొనసాగుతున్న పెన్షన్ల పంపిణీ

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో వృద్దులు,ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఆసరా పెన్షన్లు పంపిణీ రెండు రోజులుగా కొనసాగుతుంది.ప్రభుత్వం 48.92.503 లబ్దిదారులకు రూ.1.471 కోట్లును నేరుగా డీబీటీ విధానంలో వారి బ్యాంకు ఖాతాల్లో కార్మికదినోత్సవం బ్యాంకులకు శెలవైనప్పటికి జమచేసింది . దివ్యాంగులు,దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు.వీల్‌చైర్‌కు పరిమితమైన వారికి మరో 16,57,361 మందికి వారి ఇళ్ళ వద్దే ఫించన్లు పంపిణీ మొదలు పెట్టారు.రేపటితో ఈ పంపిణీ ముగుస్తుంది.డీబీటీలో బ్యాంకు ఖాతాల్లో పెన్షన్లు పడినప్పటికి ఫించన్‌దారులను బ్యాంకర్లు ఇబ్బందులు పెట్టారు.మే1న పెన్షన్లు లబ్దిదారుల ఖాతాలకు జమయినప్పటికి బ్యాంకు సిబ్బంది,వారి డబ్బు డ్రా చేసుకునే విషయంలో ఇబ్బందులు పెట్టారు.సర్వర్లు పనిచేయడం లేదని.సర్వీసు సెంటర్లుకు వెళ్లాలని అనడంతో లబ్దిదారులు ముఖ్యంగా వృద్దులు ఇబ్బందులు పడ్డారు.బ్యాంకుల వద్ద వరుసల్లో నిలబడ్డ లబ్దిదారులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించక పోవడంతో వారు ఎండకు ఇబ్బంది పడ్డారు.ఇళ్ళ వద్ద పెన్షన్లు తీసుకున్న వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగలేదు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:02/05/24

| DAY - SINGAM SERIES Dr No:237 | DAY - KUIL SERIES Dr No:237 |
|---|---|
| 1st Prize Rs.100000/- 819634 | 1st Prize Rs.100000/- 128382 |
| 2nd Prize Rs.7000/- 86148 | 2nd Prize Rs.7000/- 59918 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11441 19577 36272 41990 54354 | 11249 16629 27922 28279 58515 |
| 58113 67121 86287 88339 92381 | 60809 70053 75222 81809 93956 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0110 0120 1450 2062 2650 3403 4157 | 2926 2982 3465 5608 5680 5856 6078 |
| 4465 5761 7734 | 8544 8854 9014 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1920 3540 4726 4886 6594 7146 8112 | 2968 3320 3407 5389 6662 7073 7348 |
| 8832 9100 9298 | 7978 8808 9607 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1050 2607 4142 5376 7091 9035 | 0231 1901 3184 5526 6820 7549 8706 |
| 0034 1143 2684 4211 5502 7230 9187 | 0430 1942 3291 5568 6856 7608 8714 |
| 0043 1301 2905 4277 5867 7274 9226 | 0475 1954 3329 5575 6891 7799 9244 |
| 0069 1343 2987 4327 6310 7277 9237 | 0794 2061 3402 5580 6995 7811 9566 |
| 0127 1470 3128 4359 6529 7396 9335 | 0831 2355 3413 5733 7023 7823 9676 |
| 0133 1841 3241 4413 6532 7404 9589 | 1086 2377 3481 5814 7112 7909 9707 |
| 0319 1878 3321 4502 6535 7484 9738 | 1105 2392 3678 5861 7127 7974 9823 |
| 0379 1992 3622 4551 6711 7603 9861 | 1190 2422 3984 5898 7133 8031 9886 |
| 0474 2077 3627 4593 6797 7826 9894 | 1226 2585 4278 6147 7263 8179 9906 |
| 0508 2131 3720 4650 6813 8115 9964 | 1231 2627 4302 6169 7289 8272 9920 |
| 0545 2146 3760 4730 6819 8525 | 1616 2791 4340 6280 7396 8358 |
| 0645 2184 3939 4771 6855 8567 | 1633 2807 4437 6331 7405 8377 |
| 0849 2186 3968 5077 6888 8603 | 1644 2885 5125 6549 7443 8532 |
| 0886 2214 4019 5271 6938 8808 | 1764 3044 5314 6635 7459 8618 |
| 1004 2277 4022 5328 7011 8951 | 1897 3047 5350 6663 7539 8628 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:02/05/24

| DAY - ROSA SERIES Dr No:237 | DAY - DEAR SERIES Dr No:237 |
|---|---|
| 1st Prize Rs.100000/- 365691 | 1st Prize Rs.100000/- 941856 |
| 2nd Prize Rs.7000/- 56010 | 2nd Prize Rs.7000/- 18653 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03021 03462 06768 25761 28961 | 05081 32296 40693 52782 57623 |
| 39982 43808 49289 71655 92696 | 82799 88705 90544 97928 98723 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3613 5008 5121 5504 6528 8131 8749 | 0268 1246 2725 5484 5626 5747 5767 |
| 8822 9699 9758 | 6677 8388 8595 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0703 2739 3132 4764 5005 5105 6378 | 0336 1200 1213 2240 4288 4579 7934 |
| 7613 8593 8936 | 7989 8864 8874 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1654 3502 4579 5665 7085 8925 | 0071 1369 3027 4667 6616 7799 9109 |
| 0094 1676 3510 4710 5951 7151 8965 | 0135 1371 3097 4684 6636 8091 9207 |
| 0193 1896 3596 4756 5979 7255 9129 | 0518 1759 3139 4740 6802 8102 9315 |
| 0261 1928 3606 4817 6074 7438 9274 | 0591 1796 3144 5045 6896 8192 9328 |
| 0397 2134 3694 4826 6076 7564 9340 | 0653 1854 3165 5285 6966 8287 9392 |
| 0399 2305 3890 4880 6081 7746 9474 | 0662 1903 3200 5360 7001 8289 9451 |
| 0489 2313 4155 4910 6293 7917 9652 | 0719 2020 3347 5403 7196 8317 9528 |
| 0628 2496 4165 4973 6333 8193 9691 | 0970 2331 3366 5527 7298 8392 9649 |
| 0649 2505 4186 5068 6447 8329 9778 | 1002 2372 3551 5599 7316 8394 9759 |
| 0652 2824 4289 5187 6517 8336 9921 | 1037 2621 3654 5803 7324 8407 9887 |
| 0848 3058 4354 5282 6634 8496 | 1054 2647 4015 5967 7355 8505 |
| 1146 3067 4380 5344 6684 8506 | 1098 2654 4036 6075 7402 8774 |
| 1308 3160 4406 5413 6819 8685 | 1216 2674 4102 6274 7450 8939 |
| 1348 3195 4513 5476 7014 8780 | 1265 2712 4451 6446 7550 9018 |
| 1621 3501 4560 5494 7050 8811 | 1295 2949 4636 6612 7680 9063 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:02/05/24

| DAY - THANGAM SERIES Dr No:237 | DAY - VAIRAM SERIES Dr No:96 |
|---|---|
| 1st Prize Rs.100000/- 244445 | 1st Prize Rs.50000/- 795908 |
| 2nd Prize Rs.7000/- 74786 | 2nd Prize Rs.7000/- 85211 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00014 01195 04748 10806 15588 | 08533 08741 28279 39455 42343 |
| 17231 79721 81623 89092 91772 | 55171 61554 61723 73696 87009 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0084 0307 1948 2125 3108 3985 4231 | 0156 3092 3226 6286 7069 7807 9252 |
| 5282 8932 9621 | 9316 9738 9987 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0132 1186 4023 4297 5670 7576 8299 | 0935 1997 4956 6171 6525 6826 7552 |
| 8620 9446 9545 | 8467 9210 9271 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 1876 2871 4149 5276 8047 9051 | 0014 1500 2383 5007 6193 7354 9244 |
| 0081 1910 2910 4311 5360 8149 9244 | 0055 1744 3426 5045 6267 7384 9293 |
| 0172 1914 2998 4320 5435 8321 9254 | 0090 1950 3533 5201 6401 7507 9341 |
| 0386 2081 3001 4374 5438 8502 9299 | 0136 2253 3541 5301 6440 7609 9383 |
| 0504 2114 3050 4511 5518 8515 9494 | 0217 2557 3872 5333 6618 7713 9387 |
| 0525 2165 3078 4608 6314 8528 9499 | 0396 2388 3914 5510 6621 7835 9461 |
| 0688 2253 3144 4609 6383 8576 9605 | 0534 2610 3930 5520 6707 7960 9580 |
| 1048 2322 3329 4646 6396 8697 9730 | 0725 2762 4005 5612 6740 8209 9745 |
| 1145 2362 3407 4716 6542 8771 9883 | 0865 2952 4197 5649 6780 8428 9901 |
| 1421 2386 3446 4732 6655 8789 9961 | 0979 3010 4267 5674 6855 8653 9930 |
| 1443 2565 3451 4737 7055 8805 | 1023 3064 4307 5716 6992 8701 |
| 1659 2727 3467 4757 7068 8836 | 1069 3077 4340 5775 7041 8929 |
| 1739 2754 3553 4821 7306 8893 | 1109 3141 4754 5969 7124 9068 |
| 1746 2788 3947 5040 7783 8898 | 1322 3163 4917 6075 7227 9168 |
| 1810 2865 3969 5085 7825 8910 | 1380 3275 4942 6189 7272 9191 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:02/05/24

| DAY - NALLANERAM SERIES Dr No:237 | DAY - MANI SERIES Dr No:96 |
|---|---|
| 1st Prize Rs.50000/- 522978 | 1st Prize Rs.50000/- 449133 |
| 2nd Prize Rs.7000/- 50425 | 2nd Prize Rs.7000/- 83322 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02890 04360 05296 17867 34125 | 06620 10015 12922 37527 39691 |
| 48377 52810 60715 66922 80546 | 53332 58452 59384 82852 91638 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0281 0505 3806 3820 7532 8312 8826 | 0484 2032 2478 3942 4361 5603 5904 |
| 9072 9514 9628 | 6410 7986 9355 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 4155 4341 4715 4822 6857 6970 7667 | 1061 1492 5710 6382 7500 8175 8679 |
| 7822 9931 9955 | 9148 9612 9816 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 1614 3199 4518 5896 6939 9012 | 0225 2104 3295 5315 7070 7973 9309 |
| 0048 1961 3200 4675 6162 7293 9081 | 0227 2130 3733 5442 7109 8168 9414 |
| 0178 2120 3230 4683 6214 7306 9131 | 0245 2132 3761 5487 7190 8200 9450 |
| 0264 2153 3498 4689 6254 7474 9148 | 0264 2229 4014 5502 7295 8276 9462 |
| 0491 2275 3501 4696 6289 7550 9237 | 0272 2356 4040 5551 7321 8319 9490 |
| 0868 2419 3603 4794 6331 7768 9599 | 0367 2464 4084 5742 7460 8335 9553 |
| 1170 2680 3699 4824 6354 7845 9606 | 0467 2574 4251 5747 7542 8364 9576 |
| 1331 2689 3710 4922 6370 8112 9625 | 0522 2659 4257 6015 7598 8368 9605 |
| 1374 2792 3756 5249 6375 8252 9637 | 0604 2755 4395 6125 7676 8517 9946 |
| 1383 2794 3984 5307 6673 8414 9903 | 0814 2847 4509 6130 7796 8617 9975 |
| 1454 2814 4013 5514 6697 8463 | 0933 2862 4691 6543 7800 8740 |
| 1659 2868 4329 5547 6732 8605 | 1504 2891 4767 6602 7828 8754 |
| 1726 2947 4418 5583 6847 8694 | 1897 2988 4976 6833 7914 8830 |
| 1774 3003 4462 5606 6851 8747 | 1907 3111 5051 7034 7943 8912 |
| 1812 3109 4493 5816 6902 8824 | 2102 3190 5272 7050 7964 9246 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:02/05/24

| DAY - KUMARAN SERIES Dr No:237 | DAY - VISHNU SERIES Dr No:237 |
|---|---|
| 1st Prize Rs.50000/- 174819 | 1st Prize Rs.50000/- 964895 |
| 2nd Prize Rs.7000/- 74590 | 2nd Prize Rs.7000/- 47183 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02608 26221 28915 31836 37702 | 07308 09926 20484 53639 53802 |
| 58372 88797 89066 92063 94841 | 58873 66557 80149 89689 97738 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0528 0654 0988 1192 2572 7132 8272 | 0937 0986 1645 2044 3037 4555 4996 |
| 8717 8872 9701 | 7924 8074 8502 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1743 2539 3130 3589 4148 4162 4791 | 0057 0211 1203 1488 2664 3671 4532 |
| 4886 7078 9841 | 5151 7867 8701 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0003 1596 3264 4983 6625 7708 9278 | 0351 1591 2675 3864 5345 6764 9005 |
| 0248 1794 3270 5080 6700 7754 9290 | 0404 1599 2741 4098 5397 6883 9015 |
| 0431 1876 3274 5242 6785 7784 9551 | 0480 1673 2810 4456 5457 7050 9030 |
| 0488 2048 3324 5419 6844 7870 9630 | 0516 1715 2866 4591 5465 7336 9488 |
| 0579 2088 3547 5448 6970 7920 9654 | 0531 1830 2919 4627 5680 7552 9555 |
| 0693 2228 3654 5653 7122 8216 9668 | 0607 1874 3028 4641 5794 7568 9558 |
| 0723 2248 3672 5766 7178 8226 9758 | 0846 1914 3086 4700 5796 7739 9760 |
| 0916 2401 3773 5984 7278 8233 9762 | 1025 1972 3137 4739 5832 7975 9818 |
| 0920 2414 3875 6086 7381 8331 9872 | 1096 2223 3278 4897 5856 8034 9824 |
| 0952 2449 4063 6147 7389 8405 9912 | 1232 2300 3300 5033 5903 8079 9828 |
| 1071 2630 4203 6429 7403 8719 | 1253 2341 3423 5038 5967 8197 |
| 1298 3020 4233 6457 7485 8790 | 1267 2521 3426 5058 6083 8678 |
| 1299 3043 4271 6520 7530 8832 | 1368 2549 3698 5191 6264 8764 |
| 1385 3175 4319 6588 7642 9198 | 1427 2663 3728 5229 6585 8890 |
| 1404 3225 4384 6613 7670 9245 | 1441 2671 3846 5239 6744 8997 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:02/05/24

| SWARNALAXMI SERIES Dr No:237 | DAY - LION SERIES Dr No:96 |
|---|---|
| 1st Prize Rs.50000/- 685973 | 1st Prize Rs.50000/- 173649 |
| 2nd Prize Rs.7000/- 51324 | 2nd Prize Rs.7000/- 18882 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17684 29688 29947 35670 49567 | 13269 28467 33853 44376 56791 |
| 59234 65524 73356 83102 98506 | 64382 71309 78361 82360 93452 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0512 1254 1538 2177 3484 3705 4019 | 3039 3546 3681 3919 4186 4635 5931 |
| 4817 4862 9088 | 6973 8554 9193 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0059 0643 2713 4706 4819 5092 5530 | 0825 3308 4902 5847 6760 7951 8750 |
| 5908 6342 6881 | 9155 9894 9984 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0046 1272 2874 4154 5612 7120 8592 | 0057 1312 2494 4448 6115 8060 9094 |
| 0160 1530 2880 4271 5702 7169 8612 | 0111 1348 2582 4494 6122 8070 9098 |
| 0278 1582 2986 4369 5987 7372 8675 | 0170 1513 2636 4751 6290 8300 9132 |
| 0324 1701 3006 4435 6008 7375 8923 | 0220 1538 2799 4950 6386 8340 9221 |
| 0407 1807 3058 4442 6162 7454 8997 | 0258 1616 2942 5010 6470 8342 9241 |
| 0477 1861 3163 4455 6234 7525 9214 | 0499 1634 3130 5023 6815 8509 9290 |
| 0588 1903 3402 4612 6255 7587 9435 | 0512 1703 3214 5155 6943 8522 9484 |
| 0615 2088 3552 4902 6354 7676 9543 | 0537 1730 3321 5344 6958 8553 9515 |
| 0693 2312 3566 4921 6368 7801 9800 | 0554 1739 3384 5398 7142 8570 9855 |
| 0944 2335 3580 4986 6382 7836 9817 | 0557 1819 3487 5415 7159 8649 9996 |
| 0948 2344 3717 5042 6453 7947 | 1001 1913 3533 5468 7168 8674 |
| 0976 2366 3849 5048 6562 8189 | 1129 1927 3749 5489 7346 8693 |
| 1088 2431 3889 5135 6610 8277 | 1172 1963 4243 5613 7454 8799 |
| 1220 2593 3961 5512 6891 8294 | 1275 2206 4289 5867 7468 8829 |
| 1247 2819 4000 5601 7109 8398 | 1283 2456 4335 5942 7650 8864 |

# ప్రధాని రాక

>> అంశాలపై ఒక స్పష్టతను ఇచ్చింది.మోడీ ప్రభుత్వం సమర్ధిస్తున్న దేశవ్యాప్త విధానాలను మెనిఫెస్టోలో రద్దు చేస్తామని ప్రకటించారు,ఈ ఎన్నికల ప్రణాళిక టిడిపి,జనసేన పరిధిలోనిదని ఇప్పటికే బిజెపి నేతలు స్పష్టం చేసారు.

# రూ. 203 కోట్లు స్వాధీనం

>> కేసులు నమోదు చేసినట్లు వివరించారు.14 నియోజకవర్గాలో వందశాతం వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తామని తెలిపారు.ఈ నియోజకవర్గాల్లో భద్రత కుడా పెంచుతామన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఎండతో ఇబ్బంది లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.ఎండల కారణంగా క్యూలైన్లలో ఉండే ఓటరుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.కోడ్ నిబంధనల అతిక్రమణ,ఇతరంశాలకు సంబంధించి వచ్చిన ప్రతి ఫిర్యాదుపై ఇసి స్పందిస్తుందన్నారు.ప్రతి ఫిర్యాదుకు సంబంధించిన ఆధారాలను పరిశీలించి, ఆయా ఫిర్యాదుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులకు నోటీసులు పంపి,రెండురోజుల్లో వివరణ తీసుకోవడం జరుగుతుందన్నారు.ఆ వివరణ సంతృప్తికరంగా లేకపోతే,కేంద్ర ఎన్నికల సంఘానికి తగిన చర్యల కోసం నివేదిక పంపిస్తామన్నారు.ఎన్నికల సంఘానికి ఎటువంటి వివక్ష ఉండదన్నారు.

# జగన్ చేసింది ఇసుక దోపిడీయే

>> రులు తిరిగి కడితే సరిపోయేది. వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చాక ఆ రుణాలను నిలిపేసింది. అరకొర ఇచ్చిన వాళ్లకు కూడా రాష్ట్రం తన సబ్సిడీని 35 శాతం నుంచి 30 శాతానికి తగ్గించింది. నేను కూటమి తరపున మాట ఇస్తున్నాను. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే గిరిజనులకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడంతో పాటు స్వయం ఉపాధి చేసుకునే వాళ్లకు పాత సబ్సిడీకే ట్రైకార్ రుణాలు అందిస్తాం.

**గ్రామం నుంచి సంగ్రామానికి ఎక్కువ సమయం పట్టదు:** సిక్కోలు అంటే ఉద్యమాల పురిటి గడ్డ. ఈ ప్రాంతంలో అన్యాయాన్ని ఎదిరించే తత్వం ఉంది. 1960లో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గడ్డ ఇది. ఇప్పుడు జగన్ లాంటి దోపిడీదారుడిని నిలువరించలేమా? సూర్యుడు నుంచి సూర్యుడికి మధ్య 24 గంటల దూరం. మనిషి నుంచి మనిషికి రెండు గుండెలే దూరం. గ్రామం నుంచి సంగ్రామానికి ఎంతో కాలం పట్టదని జగన్‌కు చెప్పాలి. దోపిడీ, దౌర్జన్యాలు, అన్యాయాలు చేస్తే చూస్తూ ఊరుకుంటామా? తిరగబడతాం, ఎదిరిస్తాం, మన హక్కుల కోసం పైకి లేచి నిలబడి పోరాటం చేస్తాం. వంశధార, నాగావళి నదుల నుంచి ఇసుకను అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ఉత్తరాంధ్ర భూములు స్థానికుల నుంచి లాక్కుంటున్నారు. తప్పు జరిగినప్పుడు ఎదిరించకపోతే భవిష్యత్తు తరం నలిగిపోతుంది. 1960లో జరిగిన పోరాటం గుర్తుకు తెచ్చుకోండి. అన్యాయంపై తిరగబడటానికి కత్తులు, కటారులు అవసరం లేదు. ఒక్క ఓటు అనే ఆయుధంతో వైసీపీని అంతం చేయండి. తండ్రి లేని బిడ్డను ఒక్క ఛాన్స్, ఒక్క ఛాన్స్ అంటే జాలిపడి మీరు ఛాన్స్ ఇచ్చారు. ఇక చాలు ఆయన అడిగిన చాన్స్ అయిపోయింది. రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమికి మద్ధతుగా నిలబడండి.

**భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధికి రూ.కోటి విరాళం:** ప్రతి చేనుకు నీరు-ప్రతి చేతికి పని ఇదే కూటమి లక్ష్యం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగులకు రూ.3వేల భృతి ఇస్తాం. ఏడాది లోపు మెగా డిఎస్సీ నిర్వహిస్తాం. వృద్ధాప్య పెన్షన్ రూ.4వేలు చేస్తాం. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తాం. ప్రతి కుటుంబానికి రూ.25లక్షల హెల్త్ ఇన్సురెన్స్ చేస్తాం. ప్రతి మహిళకు మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లతో పాటు ఆర్టీసీ ప్రయాణం ఉచితం చేస్తాం. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి రూ.450 కోట్లును వైఎస్సార్సీ ప్రభుత్వం దారి మళ్లించింది. సంక్షేమ నిధిని తిరిగి పునరుద్దరిస్తాం. దానికి నా తరపున కోటి విరాళం అందిస్తాను. సీతంపేటలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, డాక్టర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటాం. ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డులు అందిస్తాం. విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయంబర్స్‌మెంట్ చేసే బాధ్యత తీసుకుంటాం. సీపీఎస్ రద్దుకు ఏడాదిలోగా బలమైన పరిష్కారం తీసుకొస్తాం. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు వచ్చేలా చర్యలు తీసకుంటాం.

**పాలకొండను బంగారు కొండగా మారుస్తాం:** పాలకొండ నియోజకవర్గంలో వాగులు, వంకలు, జలపాతాలు ఎక్కువ ఉన్నాయి. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం. సీతంపేట, భామిని మండలాల్లో తాగునీటికి చాలా ఇబ్బందులు ఉన్నాయి. ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించేలా బాధ్యత తీసుకుంటాం. ఉద్దానం సమస్యకు సంపూర్ణ పరిష్కారం దొరికే వరకు ఆ ప్రాంత ప్రజలకు అండగా నిలబడతాం. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తాం. వైఎస్సార్సీ ప్రభుత్వం ఎస్టీలకు చెందిన 16 పథకాలను తొలగించింది. వాటిని పునరుద్దరిస్తాం. మొత్తంగా పాలకొండను బంగారుకొండగా మారుస్తాం. కూటమి తరపున అరకు ఎంపీ అభ్యర్థిగా కొత్తపల్లి గీత పోటీ చేస్తున్నారు. పాలకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిమ్మక జయకృష్ణ పోటీ చేస్తున్నారు. వారిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 03-05-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
దశమి రా.11.25, శతభిష రా.12.05,
వర్జ్యం ఉ.8.29-9.58 వరకు
దు.ఉ.8.22-9.13, మ.12.38-1.29,
శుభసమయం ఉ.6.00-7.00,సా.5.30-6.00
రాహుకాలం - ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగస్తులు అనుకూల ఫలితాలను సాధించగలుగుతారు. ఒక అవకాశాన్ని చేజార్చుకుంటారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి ఆశించిన రీతిలో ఉంటుంది. దీర్ఘాలోచనలు చేస్తారు.

**మిథునం:** ఆలోచనలలో స్పష్టత లోపిస్తుంది. వృత్తిలో వృద్ధి ఉంటుంది.

**కర్కాటకం :** నూతన ఉద్యోగానికై చేసే దరఖాస్తులు, సంప్రదింపులు, పర్యటనలు లాభిస్తాయి.

**సింహం :** విదేశీయాన యత్నాలు కలిసి వస్తాయి. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

**కన్య :** ప్రయాణాలలో మెలకువలు పాటించండి. వ్యాపారంలో మీ ఆధిపత్యం కొనసాగుతుంది.

**తుల :** పట్టుదలే ప్రగతికి మూలం అన్నట్లు ముందుకు సాగుతారు. శ్రమకు తగిన ప్రతిఫలం ఉంటుంది.

**వృశ్చికం:** ఆర్థిక విషయాలు ఆశాజనకంగా ఉంటాయి. వాదోపవాదాలకు దూరంగా ఉండాలి.

**ధనుస్సు:** కనుమరుగైందనుకున్న ఒక ముఖ్యమైన పత్రం దొరుకుతుంది. ఋణాలు కొంతమేరకు లభిస్తాయి.

**మకరం :** సోదరులతో అభిప్రాయ భేదాలు ఏర్పడతాయి. మానసిక ప్రశాంతత కొంత లోపిస్తుంది.

**కుంభం :** మిమ్మల్ని అభిమానించే వారికి గట్టి మేలును చేయాలని నిర్ణయించుకుంటారు.

**మీనం :** సలహాలతో మనుషులను మార్చలేమని అనుభవపూర్వకంగా తెలుసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్రంలో ఎండలు తీవ్రం

## - పోలింగ్ వ్యవధిని గంట పొడిగించండి
## - ఎన్నికల కమిషన్‌కు టిడిపి నేత వర్ల రామయ్య లేఖ



**అమరావతి, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:** మే 13న వేసవి వేడి తీవ్రంగా ఉంటుందని పోలింగ్ సమయాన్ని గంట పొడిగించాలని కోరుతూ టిడిపి సీనియర్‌నేత, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యు వర్ల రామయ్య ఈసీకి గురువారం లేఖ రాశారు.. రాష్ట్రం లో తీవ్రమైన ఎండలు కాస్తున్నాయని, వేసవి వేడిమితో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈనేపథ్యంలో మే13న పోలింగ్ సమయాన్ని ఒక గంట పొడిగించి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటలవారకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి ఒక గంట పోలింగ్ సమయాన్ని పెంచుతూ ఉత్తర్వులు ఇప్పటికే జారీ చేసినట్టు గుర్తుచేశారు.. ఎపిలోకూడా పోలింగ్ సమయాన్ని గంట పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈసి తీసుకునే నిర్ణయంతో పోలింగ్ శాం పెరగడమే కాకుండా ప్రజలను ఎండ వేడిమి నుంచి కాపాడుతుందని తెలిపారు.



# గోపాలపురంలో 2.4కోట్లు సీజ్ చేసిన పోలీసులు

## ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు లగేజ్‌లో అక్రమంగా తరలింపు
## ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్ వద్ద తనిఖీల్లో పట్టుపడ్డ నగదు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 2, ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం జగన్నాథపురం పోలీస్ ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 2 కోట్ల 40 లక్షల రూపాయలను పోలీసులు సీజ్ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గోపాలపురం మండలం జగన్నాథపురం వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ పోలీస్ చెక్ పోస్టు వద్ద పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. గురువారం ఉదయం హైదరాబాదు నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు బేరింగ్ నెంబర్ ఒడి 10 డబ్ల్యు 4387లో తనిఖీలు చేశారు. బస్సు పక్కన ఉండే లగేజ్ క్యారియర్ రాక్‌లో ఉంచిన రెండు బ్యాగులలో సుమారు 2 కోట్ల 40 లక్షల రూపాయలను పోలీసులు గుర్తించారు. ఆ నగదుకు ఎటువంటి సరైన పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్నట్లు నిర్ధారించారు. చెక్‌పోస్టు సిబ్బంది ఆ నగదును సీజ్ చేశారు. ఒకరిని అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో జిల్లా అంతటా 21 ఫ్లయింగ్ సా్క్వడ్లు, 24 స్టాటిక్ సర్వేలెన్స్ టీములు, 15 ఇంటిగ్రేటెడ్ పోలీస్ చెక్ పోస్టు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు, అక్రమ రవాణాకు తావు లేకుండా నిరంతర నిఘా ఉంచామని, ఇదే టెంపోను ఎన్నికలు విజయవంతంగా పూర్తి అయ్యే వరకు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది సహాయ సహకారాలతో సమిష్టిగా కొనసాగిస్తామని అన్నారు. జిల్లా ప్రజలు కూడా తమ వంతుగా ఎవరైనా ఇటువంటి అక్రమ రవాణాలకు పాల్పడినచో వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్కు గాని లేదా డయల్ 112 గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ సందర్భంగా చెక్ పోస్టు వద్ద అలర్ట్‌గా డ్యూటీ నిర్వహించి అక్రమ నగదును సీజ్ చేసినందుకు గానూ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్లు రద్దు

## - రెండు వందే భారత్‌లతో సహా మరికొన్ని దారి మళ్లింపు..

**గుంతకల్లు రైల్వే, మే 02 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే, నైరుతి రైల్వే జోన్‌లలో జరుగుతున్నరైలు మార్గాల అభివృద్ధి, భద్రతా పనులు కారణంగా నేటి నుంచి ( ఈ నెల 02 నుంచి) పలు రైలు సర్వీసులను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి అరిసికెర వెళ్లే నెంబర్ 07231 ప్రత్యేక పాసంజర్ రైలును ఈ నెల 02 నుంచి అరిసికెర నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07232 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 03 నుంచి తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు రద్దు చేశారు. హైదరాబాద్ నుంచి అరిసికెర వెళ్లే నెంబర్ 07265 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07 నుంచి, అరిసికెర నుండి హైదరాబాద్ వెళ్లే.. నెంబర్ 07266ను ఈ నెల 08 తేదిల నుంచి తదుపరి ఆదేశాల జారీ చేసే వరకు రద్దు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మక్కాజిపల్లి యార్డులో జరుగుతున్న భద్రతా పనుల కారణంగా బెంగుళూరు-ధర్మవరం-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్ 06595/96 మెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 06, 08, 10, 12, 14, 16, 18, 20, 22 తేదీల్లో రద్దు చేశామన్నరు.

**దారిమళ్లించిన రైళ్లు :** ఈ నెల 5, 19 తేదీల్లో రాజ్‌కోట్ నుంచి కో యంబత్తూరుకు బయల్దేరే నెంబర్ 16613 ఎక్స్ ప్రెస్‌ను ధర్మవరం, పుట్టపర్తి, పెనుకొండ, హిందూపురం మీదుగా మళ్లించారు. ఈ నెల 05, 09, 19 తేదీల్లో కోర్బా నుంచి కోయంబత్తూరుకు బయల్దేరే నెంబర్ 12252 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 06, 08, 12, 14, 16, 18, 20, 22 తేదీల్లో గుల్బర్గా నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 22231 వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ధర్మవరం, పుట్టపర్తి, పెనుకొండ, యలహంకల మీదుగా మళ్లించారు. ఈ నెల 06, 10, 12, 14, 16, 18, 20 తేదీల్లో కాచిగూడ నుంచి యశ్వంత్ పూర్‌కు బయల్దేరే నెంబర్ 20703 వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ధర్మవరం, పుట్టపర్తి, పెనుకొండ, యశ్వంతపూర్ మీదుగా మళ్లించారు. ఈ నెల 06, 08, 20 తేదీల్లో జై పూర్ నుంచి మైసూర్‌కు బయల్దేరే నెంబర్ 12976 ఎక్స్‌ప్రెస్‌ను ధర్మవరం, పుట్టపర్తి, పెనుకొండ, హిందూపురం మీదుగా మళ్లించారు. ఈ నెల 10న కోయంబత్తూరు నుంచి రాజ్‌కోట్‌కు బయల్దేరే నెంబర్ 16614 ఎక్స్‌ప్రెస్‌ను హిందూపురం, పెనుకొండ, పుట్టపర్తి, ధర్మవరంల మీదుగా, ఈ నెల 11న, జాబల్పూర్ నుంచి యశ్వతపూర్‌కు బయల్దేరే నెంబర్ 12194 ఎక్స్‌ప్రెస్‌ను ధర్మవరం, పుట్టపర్తి, పెనుకొండ, హిందూపురం మీదుగా, ఈ నెల 16న బెంగుళూరు నుంచి అగ్దోరికు బయల్దేరే నెంబర్ 00635 పార్సిల్ కార్గో ఎక్స్‌ప్రెస్‌ను బెంగుళూరు, పెనుకొండ, పుట్టపర్తి, ధర్మవరంల మీదుగా, అలాగే లక్నో నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 22684 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 17న ఓఖా నుంచి ట్యూటికోరిన్‌కు బయల్దేరే నెంబర్ 19568 ఎక్స్‌ప్రెస్‌ను ధర్మవరం, పుట్టపర్తి, పెనుకొండ, హిందూపురం మీదుగా మళ్లించామన్నారు.

# గురుదక్షిణామూర్తికి విశేష అలంకారాలు



**శ్రీకాళహస్తి,మే 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద గురువారం గురుసంక్రమణ సందర్భంగా ఏర్పాటు చేసిన ధార్మిక కార్యక్రమాలకు విశేష స్పందన వచ్చింది, నవగ్రహాల్లో పంచమ గ్రహమైన గురు గ్రహం, మేష రాశి నుంచి వృషభ రాశిలోకి ప్రవేశించు శుభ సమయాన దక్షిణామూర్తి ఆలయం వద్ద ఉదయం 9గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా ఆలయ ప్రదానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సారధ్యంలో ఆలయ పౌరోహితులు అర్ధగిరి వేదమంత్రాలను పఠిస్తుండగా ఇక్కడి సంప్రదాయం మేరకు పూజలు ప్రారంభమయ్యాయి.

ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా మొదట కలశాలను ఏర్పాటు చేసి ఆవాహన గావించారు.

తరువాత హోమాలను ఏర్పాటు చేసారు. ఇక ఇక్కడ 108 శంఖాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.

కరుణాకర్ గురుకుల్ ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ ఎస్ వి నాగేశ్వరరావు దంపతులచే సంకల్పం చేయిం చారు. వేదపండితులు వేద మంత్రాలను పఠి స్తుంగా డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్, కరుణాకర్ గురుకుల్ హోమాలు నిర్వహించారు.

# తిరుమల సమాచారం

## తిరుమల కొండపై వడగళ్ల వాన
### ఎండవేడి నుండి భక్తులకు ఉపశమనం



**తిరుమల,మే 2 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై వేసవి సూర్యుని తీవ్రత ప్రభావం ఎక్కువగానే ఉంది. గత నెలరోజులుగా తిరుమలలోకూడా ఉష్ణోగ్రతలు బాగానే నమోదై 43డిగ్రీల నుండి 45డిగ్రీల వరకు వేడితో ఉక్కపోతతో భక్తులు విలవిలలాడిపోతున్నారు. తిరుమలలో పచ్చదనం పెంపొందినా, భక్తుల సంఖ్య పెరగడంతో ఉష్ణోగ్రతల్లోమార్పు ఉందని వాతావరణ శాస్త్రవేత్తల సమాచారం. ఈ నేపథ్యంలో గత మూడురోజులుగా తీవ్రమైన సూర్యుని వేడితో వడగాడ్పులు కూడా వీచాయి. గురువారం ఉదయం నుండి సూర్యుడు తీక్షణంగా ప్రభావం చూపినా మధ్యాహ్నం 12.30గంటల ప్రాంతంలో ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమైంది. వడగళ్ళ వర్షం కురిసింది. మోస్తరుగా కురిసిన వర్షంతో భక్తులు ఊరటచెందారు. ఆలయం ముందు, మాఢవీధులు, పరిసరాల్లో వడగళ్ళ వాన కురవడంతో వేడినుండి ఉపశమనం పొందారు. సుమారు 10నిమిషాలుపైగా వర్షం కురిసింది. సాయంత్రానికి మళ్ళీ యధావిధిగా వాతావరణం వేడిగానే కనిపించింది. మళ్ళీ ఎండల్లో వాన ఎప్పుడూ అంటూ భక్తులు ఆకాశం వైపు చూస్తున్నారు.

## కొండపై మోస్తరుగా భక్తులు

**తిరుమల,మే 2 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు మొదలవడంతో సాధారణరోజులు కావడంతో తిరుమలలో భక్తులు మోస్తరుగా ఉన్నారు. గురువారం ఉదయం 7గంటలకు వైకుంఠంలో 16కంపార్టుమెంట్లలో భక్తులు ఉండి సర్వదర్శనానికి 10గంటలు సమయం కేటాయించారు. సాయంత్రానికి భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది. సర్వదర్శనానికి 10గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశదర్శనాలకు మూడుగంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 50వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. స్వామివారి దర్శనానంతరం అన్న ప్రసాదం కోసం భక్తులు మోస్తరుగానే కనిపించారు.

# పల్నాటి పులిగా పేరొందిన 'కోడెల': చంద్రబాబు నివాళి

**అమరావతి, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి సీనియర్ నేత, నవ్యాంధ్ర స్పీకర్ దివంగత డాక్టర్ కోడెల శివప్రసారావు జయంతి సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబు నివాళులర్పించారు.

వైద్యుడిగా ప్రజలకు సేవలందిస్తూ, ఎన్టీఆర్ పిలుపుతో రాజ కీయాల్లోకి వచ్చి పల్నాడు సీమలో హింసా రాజకీయాలకు సామాజిక చికిత్స అందించి పల్నాటి పులిగా డాక్టర్ కోడెల పేరొందారని అన్నారు. ప్రజలను పార్టీ శ్రేణులను కాపాడు కుంటూనేన పల్నాడు సీమకి, అభివృద్ధికి అందించిన చిరస్మరణీయుడు కోడెల అని అన్నారు. కోడెల జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులర్పిసున్నానని చంద్రబాబు తెలిపారు.

# ప్రధాని రోడ్‌షోకు ఏర్పాట్లు

## మూడు పార్టీల సన్నాహక సమావేశం



టిడిపి కేంద్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సిద్ధార్థ్‌నాథ్‌సింగ్‌ను సత్కరించి బొకే అందజేసిన వర్ల రామయ్య

**అమరావతి, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 8వ తేదీన విజయవాడలో జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ రోడ్‌షో కార్యక్రమంపై టిడిపి కేంద్ర కార్యాలయంలో గురువారం టిడిపి, జనసేన, బిజెపి నేతలు ప్రిపరేషన్ సమావేశం నిర్వహించారు.. ఈ సమావే శానికి బిజెపి సీనియర్ నేత,
బిజెపి రాష్ట్ర ఎన్నికల వ్యవహారాల ఇన్‌చార్జి సిద్ధార్థనాథ్ సింగ్ హాజర య్యారు.. ఈ సమావేశంలో విజయవాడలో ఈనెల 8వ తేదీన జరగనున్న ప్రధాని రోడ్‌షో ఏర్పాట్లు, జన సమీకరణ తదితర అంశాలపై మూడు పార్టీల నేతల చర్చించారు.. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కొనకళ్ల సత్యనారాయణ, కేశినేని చిన్నితదితరులు ఉన్నారు.

# వచ్చే ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు

## చంద్రబాబు పాలనలో రూ.15 లక్షల కోట్లతో ఎంఒయులు, జగన్ పాలనలో గంజాయి, పన్నుల మోత, దోపిడీలు, ఓటు ద్వారా చరిత్రను తిరగరాయాలి! టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**చంద్రగిరి, మే 2 ప్రభాతవార్త:** వచ్చే 5 ఏళ్ళలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పించేందుకు టిడిపి ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కట్టుబడి వుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, అగరాల సమీపంలో గురువారం నారా లోకేష్ యువగళం కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం ప్రపంచ వ్యాప్తంగా తగిన గుర్తింపు పొందడమే కాకుండా రూ.15 లక్షల కోట్లతో 35 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ఆయా కంపెనీలతో యంఓయులు కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు అనేక కంపెనీలను తీసుకువచ్చి దాదాపు 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. గడచిన 5 ఏళ్ళ వైసిపి ప్రభుత్వ జగన్ పాలనలో రాష్ట్రం గంజాయి వనంగా మారిందన్నారు. ఈ 5 ఏళ్ళలో కంపెనీలను తరిమేయ డంలో, పన్నుల మోత మోగించడంలో, ఇసుక, మైన్స్, మద్యం, ల్యాండ్ ఇలా ఒకటేమిటీ అన్నిరంగాలను దోచు కోవడంలో జగన్ ప్రభుత్వం నంబర్ వన్‌గా పనిచేసిందని ఎద్దేవా చేశారు. అదేవిధంగా పేదలకు విదేశీ విద్యను దూరం చేయడం, ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను రద్దు చేయడంపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. 2019 ఎన్నికలలో ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన సైకోను నమ్మి జిల్లాలో 14 ఎంఎల్ఏ సీట్లను అందించారని గుర్తు చేశారు. నిరుద్యోగులను నిండాముంచిన ఘనత ఈ సైకోకే దక్కుతుందన్నారు. ప్యాలెస్‌కే పరిమితమైన ముదుసలి జగన్ అంటూ ఎద్దేవా చేశారు. ఈ 2024 ఎన్నికలలో జిల్లాలో చెవిలోపువ్వు పెట్టిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, పాపాల పెద్దిరెడ్డితో సహా అందరినీ సాగనంపాలంటూ పిలుపునిచ్చారు. పుంగనూరులో పాపాల పెద్దిరెడ్డి దుర్మార్గాలపై సోషల్ మీడియా ప్రశ్నించి ఓంప్రతాప్‌ను రాత్రికి రాత్రే చంపించిన విషయం మరచిపోవద్దన్నారు. జిల్లా అంతటా పెద్దిరెడ్డికి చెందిన టిప్పర్లే తిరుగుతూ ప్రకృతిని దోచుకుంటున్నట్లు ఆరోపించారు. క్యాన్సర్‌వలే వ్యాపించిన ఈ కుటుంబాలకు రేడియేషన్ అనే ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు.

మే 13న జరిగే ఓటు ద్వారా వైసిపి అరాచకాలకు చరమగీతం పాడి టిడిపి అభ్యర్థులను గెలిపించి చరిత్రను తిరగరాయాలన్నారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిలో తాను బాధ్యత తీసుకుంటానని పునరుద్ఘాటించారు. చంద్రగిరి ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తి నాని, ఎంపి అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఎన్‌డిఏ అభ్యర్థులను గెలిపించండి:కేశన శంకరరావు



మీడియాతో మాట్లాడుతున్న కేశన శంకరరావు

**విజయవాడ, మే 2, ప్రభాత'వార్త' :** నేషనల్ డెమాక్రటిక్ అలయెన్స్ (ఎన్‌డిఎ) కూటిమి పక్షాల గెలుపుకు కృషి చేయాలని గుంటూరులో ఏప్రిల్ 14 న జరిగిన ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశంలో తాము ఏకగ్రీవంగా తీర్మానం చేశామని సంఘ రాష్ట్ర అద్యక్షులు కేసన శంకరరావు తెలిపారు. గురువారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి వై సుజనా చౌదరీలతో పాటు ఎన్‌టిఆర్ జిల్లాలోని మిగతా శాసనసభ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులందరి గెలుపుకు కృషి చేయాలని సంఘ కార్యకర్తలు, నాయకులతో పాటు, దళిత గిరిజన మైనారిటీ బలహీన వర్గాల ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రప్రజల సంక్షేమం, అభివృద్ధిలతో పాటు, అన్ని సామాజికతరగతులకు సమన్యాయం జరిగి, సమగ్రాభివృద్ధి చెందాలంటే ఎన్‌డిఏ పక్షాలకే ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు.
చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలతో పాటు, ఎన్‌డియే కూటమి పార్టీలువిడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజల మన్ననలు అందుకుందన్నారు. ముఖ్యంగా అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి కావడానికి, విభజన హామీలన్నీ సక్రమంగా అమలుజరగడానికి బిజెపి, టిడిపి జనసేనల ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలన్నారు. సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర యువజన అద్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


**FORMAT C-1**

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **RAMAKRISHNAREDDY PINNELLI**
**H.No. 1-111, Kandlakunta Village,Veldurthy Mandal, Palnadu District**

Name of political party : **Yuvajana Sramika Rythu Congress Party**

(Independent candidates should write "Independent" here)

Name of Election : Andhra Pradesh State legislative Assembly

Name of Constituency : **101 - MACHERLA**

I, **RAMAKRISHNAREDDY PINNELLI** (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal case

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Hon'ble II Additional Junior Civil Judge, Guntur. | CC No. 7/2024 In FIR No.125/2019 of Macherla Town Police Station, 12.04.2019 | No Summon is received from the court. | 147, 148, 427, 307 R/W 149. 188 IPC, Sec 32 Police Act-1861, 132(1) Representation of People Act- 1951 The allegation is that on 11-04-2019 after the completion of election about 5.45 Pm the candidate along with 24 others who are the supporters of YSR congress party formed into a unlawful assembly armed with weapons and attacked the defacto complainant and others and damaged the vehicles. |
| 2 | Hon'ble II Additional Junior Civil Judge, Guntur. | CC No. 4/2024. in FIR No.92/2019 of Macherla Town Police Station, 22.03.2019 | No Summon is received from the court. | 143, 188 IPC, R/W 34 IPC & 32 Police Act-1861, Sec 131 Representation of people Act- 1951. The allegation is that on 21-03-2019 the candidate along with 6 others participated in the nomination program of A1 and there after participated in huge gathering by violating the model code of conduct of General Election 2019. |
| 3 | In the special Court for trail of criminal cases related to elected MP's and MLA's Vijayawada. | CC No: 9/2022. in FIR No. 331/2018 Gurazala Town Police Station, Dt. 21.12.2018 | No Summon is received from the court. | 143, 341, 188 R/w. 149 of IPC On 21-12-2018 the candidate and 15 others conducted Rasta-Rhoko on Macherla Guntur State High Way by obstructing the free flow of public and traffic. |
| 4 | Hon'ble IV Additional District Sessions Judge CUM SC/ST District Session Judge, Guntur. | SC. 56/S/2020. In FIR No. 75 /2014 of Machavaram Police Station, Dt. 07.10.2014 | No Summon is received from the court. | 147, 148, 324, 307, 354, 427, R/w 149 of IPC and Section 3(i)(x), 3(2)(V), 3(1)(xi) of SC ST POA Act 1989 & Sec 3 of Explosive Substances Act. The allegation is that on 07.10.2014 thecandidate conspired with A1 and others made an attempt to take back the lands of Saraswathi industries from the persons who are in possession and abused and insulted the defacto complainant by using the caste name. And committed the act of atrocity by using the Explosives. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of orders(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| Nil | Not Applicable | Not Applicable | Not Applicable |

* In the case of election to Council of States or election to Legislative Councii by MLAs, mentioned the election concerned in place of name of constituency.

Sd/- **RAMAKRISHNAREDDY PINNELLI**

వార్త


కోపం తెలివి తక్కువ తనంతో ప్రారంభమై పశ్చాత్తాపంతో అంతం అవుతుంది.

-పైథాగరస్

# నేతల ఫీట్లు.. పేదల పాట్లు!

అధికార, ప్రతిపక్షపార్టీల నేతలు ఎన్నికల్లో విజయం ఎలా సాధించాలనే వ్యూహ, ప్రతివ్యూహాలలో మునిగి తేలుతున్నారే తప్ప సామాన్య ప్రజలకు ఆందోళన కలిగించే సమస్యలపై దృష్టిసారించలేకపోతున్నారు.ప్రజలపై ఎలా భారం వేసి ఆదాయాన్ని పెంచుకోవాలనే ధ్యేయంగానే ప్రభుత్వంలోని నేతలు ఆలోచిస్తుంటే, వేసిన భారాన్ని ప్రభుత్వ వ్యతిరేకంగా మార్చడానికి ప్రతిపక్ష నేతలు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికలప్పుడే కాదు అంతకుముందు కూడా ఇదే పరిస్థితి. అంతేకానీ సమస్యలను పరిష్కరించేందుకు రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా కృషి చేయడం లేదనే చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలపై విపరీత భారం పడుతున్న ధరల పెరుగుదలను నియంత్రించే విషయంలో ఏమాత్రం పాలకపక్షాలు కానీ, ప్రతిపక్షాలు కానీ ఆలోచించకపోవడం దురదృష్టకరం. ఇతర సమస్యల మాట ఎలావున్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న ఈ నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ చేయడం లేదు. అదేమంటే సంస్కరణలు అంటున్నారు. ఇంకేదో హామీలంటున్నారు. ఉచిత పథకాలు అంటున్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో ప్రవేశపెడుతూ వందల కోట్ల రూపాయల ప్రజాధనంతో ఊదరగొడుతున్నారు. అంతేకానీ పూటగడవని సామాన్యునిని ఆదుకోవడం కోసం ఆలోచించకపోవడం దురదృష్టకరం. అదుపుతప్పిపోతున్న ధరలను నియంత్రించడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. అసలు ధరల పెంపుదల, సామాన్యులు పడుతున్న ఇబ్బందుల గూర్చి అసెంబ్లీ, పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావనకు కూడా రావడం లేదు. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని, నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కానీ కూలీనాలి చేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెలజీతం మీద ఆధారపడి జీవనం సాగించే ఆదాయవర్గాలదే సమస్య అంతా. గ్యాస్ ధరనే తీసుకుందాం. 1980లో గ్యాస్ ధర యాభైఆరు రూపాయలు ఉంటే 1986 నాటికి ఆరేళ్లలో ఆరు రూపాయలు మాత్రమే పెరిగింది. కానీ ఆ తర్వాత అదుపు లేకుండాపోయింది. పదకొండువందలకు చేరింది. ఎన్నికల ముందు వందో, రెండువందలో తగ్గించినా, ఆ తర్వాత అంతకు రెట్టింపు స్థాయిలో పెంచుకుంటున్నారు. ఇక కిరోసిన్ గూర్చి చెప్పాల్సిన పనిలేదు. ఐదింతలు పెంచారు. ఒకపక్క గ్రామాల్లో సైతం కట్టెల పొయ్యిలను మరచిపోతున్నారు. రానురాను కట్టెలు దొరకడం కూడా కష్టతరం అవుతున్నది. మరొకపక్క కిరోసిన్ అందుబాటులో లేకుండాపోతున్నది. కాలపరిస్థితులకు అనుగుణంగా మనుషుల అలవాట్లు కూడా మారిపోతున్నాయి. పప్పుబెల్లాలే కాదు, ఉప్పు, మిరపకాయలు భగ్గున మండిపోతున్నాయి. కందిపప్పు లాంటివి కిలో రెండువందల రూపాయలకు చేరిపోయాయి. విస్తారంగా దిగుబడులు వచ్చినా బియ్యం ధర మాత్రం గతంలో ఎన్నడూ లేనంతగా కిలో డెబ్బై రూపాయల వరకు చేరుకున్నది. ఇలా ధరలన్నీ ఇష్టానుసారంగా పెరిగిపోతున్నాయి. అయితే రైతుల వద్ద సరుకులు ఉన్నప్పుడు మాత్రం ధరలు కొంత అదుపులో ఉంటున్నాయి. ఉత్పత్తిదారుడి వద్ద నుండి వినియోగదారుడి వద్దకు వచ్చేసరికి రెట్టింపు అయిపోతున్నాయి. పోని వ్యాపారస్తులు సంతోషంగా ఉన్నారంటే అదీ లేదు. ముందూ వెనుక రాజకీయ అండ ఉన్నవారు తప్ప వ్యాపారులు రకరకాల ఇబ్బందులు పడుతున్నారు. ఉత్పత్తిదారుడికి, వినియోగదారుడికి మధ్య ఉన్న వ్యత్యాసంలో నిత్యావసర వస్తువుల్లో ఏది తీసుకున్నా యేడాదిగా పరిశీలిస్తే కొన్ని వందల కోట్లతేడా వస్తుంది. ఇదంతా ఎటుపోతున్నదో పరిశీలిస్తే దళారులు ఎంత చేయివాటం ప్రదర్శిస్తున్నారో అర్థమవుతుంది. దళారులతోపాటు వారికి లోపాయికారిగా చేయూతనిచ్చే కొందరు అవినీతి అధికారుల వాటా కూడా ఈ ధరల పెంపునకు కారణమవుతున్నది. కూరగాయల పరిస్థితి మరింత విచిత్రంగా ఉంది. చిల్లర సామానుల కంటే కూరగాయల ధరలు నిప్పులేకుండా మండిపోతున్నాయి. కానీ అవి ఎప్పుడు తగ్గుతాయో, ఎందుకు పెరుగుతాయో చెప్పలేని అయోమయ పరిస్థితి. మొన్న టమాటో ధర కిలో రెండు వందల రూపాయలకు అమ్మేవి ఇప్పుడు ఇరవై రూపాయలకే అమ్ముతున్నారు. ఇక ఆకుకూరల సంగతి చెప్పాల్సిన పనిలేదు. మొత్తం మీద పరిస్థితి ఎలా ఉందంటే సంచి నిండా డబ్బులు తీసుకుపోతే జేబు నిండయినా సరుకులు వస్తాయో లేవో అన్నట్టుగా ఉంది. పోనీ కూరగాయలు పండించే రైతులు సంతోషంగా ఉన్నారంటే అదీ లేదు. రానురాను కూరగాయలు పండించే రైతులు తగ్గిపోతున్నారు. ఫలితంగా విస్తీర్ణం కూడా గణనీయంగా తగ్గిపోతున్నది. ఇతర పంటల మాదిరి కూరగాయలు ఎప్పటికప్పుడు మార్కెట్‌కు తీసుకుపోయి అమ్ముకోవాల్సి ఉంటుంది. రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే. మార్కెట్లలో వసతులు లేవు. ఇన్ని బాధలు పడలేక, మధ్యతరగతి రైతులు కూరగాయలకు మంగళం పాడుతున్నారు. నగరాలకు దగ్గరలో ఉన్నవారు రవాణా సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో సన్నకారు రైతులు కూరగాయలు కొంతమేరకు పండిస్తున్నారు. చివరకు పరిస్థితులు ఎలా దాపురిస్తున్నాయంటే నగరాల మార్కెట్ నుండి గ్రామాలకు కూరగాయలు తీసుకుపోతున్నారు. అయితే ధరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సమీక్షలు చేస్తున్నామని పాలకులు చెప్తున్నారు. ఆచరణలో మాత్రం కన్పించడం లేదు.

ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే, ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.



సెనెకా

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### విమాన సౌకర్యం కల్పించాలి

తెలుగు రాష్ట్రాల నుండిఅమెరికా దేశంలో స్థిరపడ్డ వారు, ఉన్నత విద్య కోసంవెళ్లే వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. నిత్యం అనేక మంది అమెరికాకు ప్రయాణం చేస్తూఉన్నారు. ప్రతియేటా లక్షలాదిమంది తెలుగు విద్యార్థులు ఉన్నత విద్యకోసం అమెరికా బాట పడుతున్నారు. హైదరాబాద్ నుండి అమెరికా దేశానికి నేరుగా విమాన సౌకర్యంలేదు.హైదరాబాద్ నుండి ఖతార్,జర్మనీ, లండన్, దోహాల మీదుగా అమెరికా వెళ్లడానికి సుమారు ఇరవైఆరు గంటల సమయం పడుతుంది.వయస్సు ఉన్నవారు నానాయాతన పడుతూఉన్నారు.అదే హైదరాబాద్ నుండి అమెరికాకి నేరుగావెళ్లాలంటే సుమారు పదమూడు గంటల సమయం పడుతుంది. ఛార్జీకూడా తగ్గే అవకాశం ఉంది. కావున కేంద్రప్రభుత్వం హైదరాబాద్ నుండినేరుగా విమానసౌకర్యాన్ని అమెరికాకు కల్పించాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### గెలిచేదెవరో, ఓడేదెవరో!

జనసేనపార్టీని పెట్టినపదేళ్లలో పవన్‌కళ్యాణ్ ఏమీ సాధించలేకపోయారు. తన పార్టీకి చిన్నపాటి విజయాన్ని అందించలేకపోయారు. 2024ఎన్నికలలో ఓడిపోయినా పవన్ కళ్యాణ్‌కు అంత బాధఉండదు. ఇప్పుడు ఎలాఉన్నారో అప్పుడూ అలానే ఉంటారు. జనసేనతోపాటు కాంగ్రెస్, బిజెపిలు కూడా ఎపి శాసనసభలో సభ్యులు లేరు. ఎప్పటి నుంచో ఆ రెండుపార్టీలు మూలనపడి మూలుగుతున్నాయి. కాబట్టి పవన్‌లానే ఆ పార్టీ నాయకులకి కూడా ఓడిపోయామన్న బాధ అంతగా ఉండకపోవచ్చు. వారు కూడా ఇప్పుడు ఉన్నట్టే అప్పుడూ ఉంటారు. ఇక జగన్ ఈ ఎన్నికల్లో ఓడినా తరువాతి ఎన్నికల వరకు ఆయన ఉంటారు. చంద్రబాబు నాయుడికి మాత్రం 2024 ఎన్నికలు చావో రేవో లాంటివి.

-ఎమ్.ఎస్.శర్మ,హైదరాబాద్

### ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనం వృథా

మేడిగడ్డ ప్రాజెక్ట్ స్తంభాలు కృంగిన వైనంపై విచారిస్తుండగానే మానేరు వాగుపై నిర్మాణంలో ఉన్న వంతెన తాజాగా కూలిపోయింది. బిఆర్ఎస్ పాలనా కాలంలో యాభై ఒక్కకోట్ల అంచనాతో ప్రారంభించబడినాయని వార్తలు. ప్రజాప్రతినిధులూ, అధికారులూ మమేకమైపోవడం వలన ప్రజాధనం లూటీ అవుతుందా? అర్థంకాదు.

-వి.ఆర్.ఆర్.ఎ.రాజు, హైదరాబాద్

### ప్రజలను మోసం చేస్తున్నారు

ఎన్నికల ప్రచారంలో రాజకీయపార్టీలు అలవిగాని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి ఆ తరువాత ఎన్నికల జుమ్లాగా మార్చివేస్తున్నాయి. అది ఎంతమాత్రం సమంజసం కాదు. ఏదిఅయినా ఒక రాజకీయ పార్టీ అధికారంలోకి రావడానికి వాస్తవ పరిస్థితిని అంచనా వేయకుండా ప్రజల అరచేతిలో వైకుంఠాలు చూపుతూ ప్రజలను మోసం చేస్తున్నాయి. ఇకపైన అలా కాకుండా పార్లమెంట్ రాజకీయ పార్టీలు వచ్చే మేనిఫెస్టోలకు చట్టబద్ధత కల్పించాలి. అమెరికా, బ్రిటన్ తదితర దేశాలలో ఈ విధానం అమలులో ఉందని మరువకూడదు. భారత రాజ్యాంగం ఎక్కువ భాగం అమెరికా, బ్రిటన్ నుండి అరువు తెచ్చుకున్నదే అని మరువకూడదు. రాజకీయ పార్టీలు అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో చూడడం లేదు.

-భారత అవినాష్, జనగామ

### ఓటుకు నోటు సమాజం ఎటు?

ఓటర్లు డబ్బులు తీసుకొని ఓటు వేయడం ఎంత తప్పో, డబ్బులు ఇస్తే తీసుకోమ్మని చెప్తున్న రాజకీయ నేతలది అంతే తప్పు. ఏదిఏమైనప్పటికి చివరికి నష్టపోయేది కూడా బీద, మధ్యతరగతి ప్రజలే.ఎన్నికల్లో అనేకప్రలోభాల్లో ప్రధానమైన డబ్బు, మద్యం లాంటి వాటిని కట్టడిచేసి నిష్పాక్షికంగా బాధ్యతతో ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్, వారి యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తుంది.మన ఎన్నికల్లో అంతర్భాగమైన చీకట్లో పంచే ధనప్రవాహానికి అడ్డుకట్ట వేయకపోయినా, కనీసం ఇలా బహిరంగంగా ఓటుకు డబ్బులు ఇస్తారు. డబ్బులు ఇస్తే తీసుకోండి అనే రాజకీయ నాయకుల ప్రసంగాల మీద అయిన ఈసి కఠినంగా వ్యవహరిస్తే కొన ఊపిరిలో ఉన్న ప్రజాస్వామ్యంలో సమర్థ నాయకులని ఎన్నుకుని అభివృద్ధి పథంలో ముందు వరసలో నిలవవచ్చు.

-దిడ్డి శ్రీకాంత్, హైదరాబాద్

### పెరిగిన ఉష్ణోగ్రతలు

భానుడి ప్రతాపం రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈ వారంలో 43 డిగ్రీలసెలియస్స్ గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చాలా జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి వడగాల్పులు కూడా వీస్తున్నాయి. దీంతో ఎండలకు తట్టుకోలేక కొంత మంది రోడ్ల పైనే పడిపోతున్నారు. రాత్రి ఏడుగంటల వరకు కూడా వెలుతురు ఉంటుంది. రాబోవు రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తున్నది.

-సి.చంద్రశేఖర్, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రజాస్వామ్య సౌధానికి పునాదులు 'పత్రికలు'

**పత్రికలపై ఆంక్షలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం. పత్రికలు మనగలిగితేనే ప్రభుత్వాలు సక్రమంగా పని చేయగలుగుతాయి. పత్రికా వ్యవస్థ మనుగడ సాగితేనే ప్రజలకు సక్రమ పాలన అందించబడుతుంది. అందుకే పత్రికా స్వాతంత్య్రాన్ని కాపాడుకోవాలి. పత్రికాస్వేచ్ఛ హరించబడితే ప్రపంచమే పతనమైపోయే ప్రమాదముంది. పత్రికా స్వేచ్ఛలేకుంటే నియంతృత్వం ప్రబలి ప్రజలు తమ హక్కులు కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితులకు తావులేకుండా బాధ్యతాయుతమైన పత్రికా స్వేచ్ఛకు ఊపిరి పోయాలి.**



సుంకవల్లి సత్తిరాజు

పత్రికా స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణ ప్రధాన లక్ష్యంగా ప్రతియేటా మే 3వ తేదీన ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం జరుగుతున్నది. భావ స్వేచ్ఛ ప్రభుత్వాలను ప్రశ్నించే అధికారం, విమర్శించే అధికారం ప్రాథమిక మానవ హక్కు. దురదృష్టవశాత్తు నేటి ప్రపంచంలో నిజాయితీతో తమ బాధ్యతలు నిర్వర్తిస్తున్న నిస్వార్థపరులైన పాత్రికేయులు అనేక శిక్షలకు గురవుతున్నారు. కొంతమంది పరిశోధనాత్మక జర్నలిజంలో ప్రాణాలు కోల్పోతున్నారు. అనేకమైన మానసికమైన ఒత్తిళ్లతో, ఆర్థికపరమైన కష్టాలతో పత్రికా ప్రపంచం ఆటుపోట్లను ఎదుర్కొంటున్నది. పత్రికా రంగం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్న నేపథ్యంలో 2024లో జరుగుతున్న ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం పత్రికల మనుగడ కోసం, భావ స్వేచ్ఛ కోసం తగిన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలి. పత్రికలు ఎలాంటి ఒడిదుడుకులు,ఒత్తిళ్ల లేకుండా పనిచేయడానికి,ప్రపంచస్థాయిలో ప్రయత్నాలు జరగాలి. పత్రికలకున్న బాధ్యతను, ప్రాధాన్యతను గుర్తించాలి. ప్రజాస్వామ్య సమాజాన్ని నిర్మించడానికి తగిన చట్టబద్ధమైన యంత్రాంగాన్ని రూపొందించుకోవడానికి అంతర్జాతీయ స్థాయిలో గట్టిప్రయత్నం జరగాలి. వైవిధ్య భరితమైన ప్రజావాణిని వినిపించడానికి, సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి, లింగవివక్షతను సాధించడానికి, పర్యావరణం విషయంలో పత్రికలు నిర్వహించవలసిన బాధ్యతలను గురించి జరిగే ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నది. పత్రిక అంటే నాలుగు మాటలతో, నాలుగు వార్తలతో నింపబడే కాగితం కాదు. పత్రిక అంటే ప్రపంచం నలుదిక్కులా జరిగే వాస్తవ సంఘటనలను ప్రజల కనుల ముందు సాక్ష్యాత్కరింప చేసే ఒక యదార్థ దర్పిని. వాస్తవాలకు అక్షరరూపం కల్పించి, సమాజాన్ని చైతన్యపరిచే ఒక జ్ఞాన దర్శిని. వాస్తవానికి ప్రతిరూపం. ప్రభుత్వాలకు, ప్రజలకు అనుసంధాన కర్త పత్రిక. పత్రికలు లేని ప్రపంచ ప్రస్థానం అజ్ఞానాంధకారమనే ఆగాధాల్లో పడి కొట్టుమిట్టాడుతూ, నడిసంద్రంలో పయనించే చుక్కాని లేని నావ వంటిది. సమాజానికి మార్గ నిర్దేశనం చేసే అతి శక్తివంతమైన అక్షరాయుధం పత్రిక. ఈ రోజు ప్రపంచంలోని అత్యధిక శాతం ప్రజలంతా స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారంటే దానికి పత్రికలే ప్రధాన కారణం. ప్రజాస్వామ్యవ్యవస్థలు అంకురించడానికి, ధరిత్రిపై ఈ మాత్రమైనా స్వేచ్ఛా స్వాతంత్య్రాలు ప్రసరించడానికి పత్రికారంగమే పరోక్ష కారణం. సైనిక పదఘట్టనలతో మానవ హక్కులు అణగద్రొక్కబడుతున్న కాలంలో ఎంతో మంది నియంతల ఏలుబడిని ప్రశ్నించి, సైనిక పాలనను అంతమొందించిన ఉజ్వలమైన చరిత్ర పత్రికలకుంది. పరాయి పాలకుల చెంత దాస్యం చేసే పరాధీనత్వం నుండి విముక్తి కలిగించి, ప్రపంచంలోని పలు దేశాల ప్రజలకు స్వేచ్ఛా వాయువులందించడంలో ప్రధాన భూమిక వహించిన పత్రికా రంగం విశిష్టతను మరువరాదు. భయమంటే అర్థం తెలియని మహామహులకు ముచ్చెమటలు పట్టించిన మహాయుధం పత్రిక. వెయ్యి తుపాకుల కంటే నాలుగు వ్యతిరేక పత్రికలకు భయపడతానన్న నెపోలియన్ మాటలు అక్షర సత్యాలు. పత్రికను పదివేల సైన్యంతో పోల్చిన నార్లవారి మాట నిండైన నిజం. జ్ఞానం లేని జీవితం నిరర్థకం. చైతన్యం లేని సమాజం శూన్యసదృశ్యం.పత్రికలు లేనిసమాజం అభివృద్ధికి శరాఘాతం. సృష్టిలో అపారమైన తెలివితేటలు గల మానవుడు ఇతర జీవరాశుల కంటే విభిన్నం. మానవుడు విచక్షణతో, వివేకంతో ఉన్నతమైన ఆలోచనలను అలవరచుకుని, ఇతరులకు అపకారం చేయకుండా సన్మార్గంలో నడవడానికి మన సమాజంలో నాటి పెద్దలు కొన్ని విధి విధానాలు రూపొందించారు. కాలక్రమేణా ప్రజలు సక్రమంగా జీవించడానికి కొన్ని చట్టబద్ధమైన వ్యవస్థలు రూపొందాయి. ప్రభుత్వాలు, చట్టాలు, న్యాయవ్యవస్థలు ఏర్పడ్డాయి.




ప్రజల స్వేచ్ఛను హరించే రాచరిక,నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా జరిగిన అనేక ఉద్యమాల ఫలితంగా పలుదేశాల్లో ప్రజాస్వామ్యం ఏర్పడింది. ప్రజల కోసం ఏర్పడిన ప్రజాస్వామ్య వ్యవస్థలో కూడా ప్రజలు స్వేచ్ఛను కోల్పోతే మానవ హక్కులు సందిగ్ధంలో పడతాయి. మానవ ఆయుః ప్రమాణం అనంతమైనది కాదు. స్వేచ్ఛ లేని జీవితం జీవచ్ఛవం లాంటిది. ఇప్పటికీ కొన్ని దేశాల్లో ప్రజాస్వామ్యంలేదు. నియంతల కరకు పాదాల కింద ప్రజల హక్కులు హరించబడుతున్నాయి. పత్రికా స్వేచ్ఛ అడుగంటింది. ప్రజలకు సమాచారం తెలుసుకునే హక్కు లేదు. ప్రశ్నించే గొంతులు మూగబోయి కలమెత్తిన పాత్రికేయుల కరాలు అచేతనమైపోతున్నాయి. కొన్ని దేశాల్లో జరిగే సంఘటనలు ఇప్పటికీ బాహ్య ప్రపంచానికి వెల్లడి కావడం లేదు. పత్రికా స్వేచ్ఛ నిర్ద్వంద్వంగా హరించబడుతున్నది. పత్రికా స్వేచ్ఛ వలన పాలకులు, అధికారులు, జవాబుదారీతనం, పారదర్శకతతో పని చేయగలుగుతారు. సమాజ పురోభివృద్ధిలో పత్రికల పాత్ర అత్యధికం. ఎక్కడైతే పత్రికా స్వేచ్ఛ అణగదొక్కబడుతుందో, ఎక్కడైతే పత్రికలపై నియంత్రణ కొనసాగుతుందో అక్కడ ప్రజాస్వామ్యం మనలేదు. భావ స్వేచ్ఛ ఉండదు. నియంతృత్వం ప్రబలుతుంది. అంతిమంగా ప్రజలు పరాజితులుగా మిగులుతారు.అయితే ప్రజాస్వామ్య దేశాల్లో సైతం ప్రజల హక్కులు హరించబడడం ఆందోళనకరం. ప్రజల హక్కులను పరిరక్షించడానికి పలు యంత్రాంగాలు ఏర్పడ్డాయి. ప్రజలకు సమాచారాన్ని అందిస్తూ, ప్రభుత్వాలు చేస్తున్న మంచి చెడులను విశ్లేషించి, ప్రజాప్రయోజనాల పరిరక్షణలో కీలక బాధ్యత వహిస్తున్న అత్యంత ప్రధానమైన వ్యవస్థ పత్రికా రంగం. ప్రభుత్వాల తప్పులను ఎండగట్టి, ప్రభుత్వ యంత్రాంగాల్లోని లొసుగులను ఎత్తిచూపి, ప్రజలకు సమాచారాన్ని అందించి, సమాజ పురోభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తున్న పత్రికా రంగాన్ని ప్రపంచానికి వెన్నెముకలా భావించడంలో అతిశయోక్తి లేదు. భావ ప్రకటనా స్వేచ్ఛలో ఒక భాగం పత్రికా స్వేచ్ఛ. కాబట్టి పత్రికా స్వేచ్ఛ కూడా ఒక రాజ్యాంగ హక్కుగా పరిగణించాలని గతంలో సుప్రీంకోర్టు తనతీర్పును వెలువరించింది. అయితే ప్రపంచంలో నానాటికీ పత్రికా స్వేచ్ఛ అడుగంటుతున్నది. పత్రికా రంగంపై దాడులు పెరుగుతున్నాయి. కొంతమంది పాత్రికేయులు వాస్తవాలను వెలికితీసే క్రమంలోఅనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇన్వెస్టిగేటివ్ జర్నలిజంలో అనేక మంది తమ ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారు. గతంలో ఆఫ్రికాలో జర్నలిస్టులపై జరిగిన దాడులకు నిరసనగా అనేక ఉద్యమాలు జరిగాయి. కొలంబియా రాజధాని 'బోగోటా'లో 1986వ సంవత్సరం డిసెంబరు 17వ తేదీన కొలంబియన్ వార్తా పత్రిక సంపాదకుడు 'గులెర్మో కానో ఇసాజా'ను మాదకద్రవ్యాల ముఠా పైశాచికంగా తన పత్రికా కార్యాలయం ముందే హత్య చేసింది.మాదక ద్రవ్యాల చీకటి సామ్రాజ్యానికి వ్యతిరేకంగా వార్తలు రాసినందుకు గులెర్మోకానో హత్య జరిగింది. ఈ సంఘటన పత్రికా రంగాన్ని ఒక కుదుపు కుదిపింది.పాత్రికేయ ప్రపంచంలో ఇలాంటి అవాంఛనీయ ధోరణులను అరికట్టి, పత్రికా రంగాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో 1991వ సంవత్సరంలో నమీబియా రాజధాని 'విండ్‌హోక్' నగరంలో పత్రికారంగం ఏకోన్ముఖమై పత్రికా స్వేచ్ఛకు సంబంధించి పలు తీర్మానాలు చేయడం జరిగింది. పత్రికా స్వేచ్ఛ కోసం ఐక్యరాజ్యసమితి జనరల్అసెంబ్లీ 1993వ సంవత్సరంలో విండ్‌హోక్ సమావేశాల తీర్మానాలను ఆమోదించి, ప్రతి సంవత్సరంమే 3వ తేదీన ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినోత్సవం జరపాలని నిర్ణయించింది. పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక సూత్రాలు,పత్రికాస్వేచ్ఛ ప్రపంచమంతా నెలకొల్పడం, మీడియా స్వేచ్ఛపై జరిగేదాడులను నిరోధించడం,పాత్రికేయుల భద్రత, కర్తవ్యనిర్వహణలో అసువులుబాసిన జర్నలిస్టులకు బాసటగానిలవడం, పత్రికాదినోత్సవ ప్రధాన చర్చనీయాంశాలు.పత్రికలపై ఎలాంటి ఆంక్షలు ఉండకూడదు.స్వతంత్రంగా స్వేచ్ఛగా పనిచేయగలగాలి. వాస్తవాలను వెలికితీసి, అన్యాయంపై పోరాటం చేయాలని పలువురు విజ్ఞుల సూచన. భారతదేశంలో కూడా ఎమర్జెన్సీ సమయంలో పత్రికలపై అనేక ఆంక్షలు విధించారు.పత్రికలపై ఆంక్షలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం. పత్రికలు మనగలిగితేనే ప్రభుత్వాలు సక్రమంగా పనిచేయగలుగుతాయి. పత్రికా వ్యవస్థ మనుగడ సాగితేనే ప్రజలకు సక్రమపాలన అందించబడుతుంది.అందుకే పత్రికా స్వాతంత్య్రాన్ని కాపాడుకోవాలి. పత్రికాస్వేచ్ఛ హరించబడితే ప్రపంచమే పతనమైపోయే ప్రమాదముంది. పత్రికా స్వేచ్ఛ లేకుంటే నియంతృత్వం ప్రబలి ప్రజలు తమ హక్కులుకోల్పోతున్నారు.ఇలాంటి పరిస్థితులకు తావులేకుండా బాధ్యతాయుతమైన పత్రికాస్వేచ్ఛకు ఊపిరిపోయాలి. ●

# మంచినీరు కరవాయె, మద్యపానం ప్రియమాయె

రావుశ్రీ

భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చి అనేక పార్టీలు సుమారు 78 సంవత్సరాల పాటు పాలించినా దేశంలో అందరికీ మంచినీరు అందించడంలో విఫలం చెందాయి. కానీ దేశంలో అన్ని ప్రాంతాలకు మాత్రం మద్యపానం అందించడంలో సఫలం అయ్యాయి అని చెప్పవచ్చు. దీనికితోడు ధూమపానం, వివిధ రూపాల్లో మత్తుపదార్థాలు, పానీయాలు కూడా అన్ని చోట్ల లభ్యం అవుతున్నాయి. మరి సర్కారు వారు చేసిన చట్టాలుఎంత బలహీనంగా అమలు అవుతున్నాయో అందరికీ తెలిసిందే. దీనికి ప్రధాన కారణం అమలులో చిత్తశుద్ధి లేదు. ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు వ్యాపారవేత్తలే అని గణాంకాలు చెబుతున్నాయి. దేశంలో ఉన్న దాదాపు అన్ని రాష్ట్రాలకు ప్రధాన ఆదాయ వనరు మద్యపానంపై వచ్చే రాబడే. ప్రభుత్వాలే అధికారికంగా మద్యపాన వ్యాపారానికి ప్రోత్సాహం ఇస్తున్నాయి అని చెప్పవచ్చు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు, యువత బతుకులు దుర్భరంగా మారడానికి కారణం మద్యపానమే. దీనికి ప్రధాన కారణం దాదాపు ప్రతీ గ్రామంలో బెల్ట్‌షాపులు ద్వారా అక్రమ మద్యపాన వ్యాపారం జరుగుతోంది. దీనికి రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి. ఇక పట్టణ, నగర ప్రాంతాల్లో కొన్ని మేజర్ గ్రామాల్లో ప్రభుత్వాలే మద్యపాన వ్యాపారానికి లైసెన్స్, టెండర్లు పిలిచి మరీ ప్రోత్సహిస్తూ ఆదాయాన్ని సముపార్జన చేస్తున్నాయి. కొత్త, కొత్త బ్రాండ్‌లతో స్వతహాగా తయారు చేసి మరీ అమ్మటం మరో గమ్మత్తైన విషయం. పైకి మాత్రం మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని తెలుపుతూ, అదే సమయంలో అందరికీ అందుబాటులోకి తేవడం వెనుక మర్మం ఇకనైనా అందరూ గ్రహించాలి. అదే ప్రతీ గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించాలంటే ప్రభుత్వాలు కప్పదాటు ధోరణి అవలంబించడం జరుగుతుంది. నదులకు ఆనకట్టలు కట్టాలన్నా, ఇసుక మేటలు తొలగించాలన్నా, చెరువులు పూడికలు తీయించాలన్నా ఏదో సాకు చెప్తూ ప్రజలకు, పశువులకు, వ్యవసాయానికి నీళ్లు అందించకుండా కాలం గడుపుతున్నారు.అదే మద్యం సరఫరాకు ఆటంకం లేకుండా చేయడం గమనార్హం.ఇక ప్రస్తుతం ఎండాకాలంలో మంచినీళ్లు దొరక్కపోవచ్చు. కానీ మద్యం మాత్రం ఎల్ల వేళలా అందుబాటులో ఉంటుంది. ప్రభుత్వాలకు ఎన్ని వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందో? ఇక ఈ ఎండాకాలం, ఎన్నికల సీజన్ ప్రభుత్వాలకు ఎంత ఆదాయమో, ఎంత ఆనందమో మాటల్లో చెప్పలేం. ఇదంతా సామాన్య ప్రజలను దోపిడీ చేయడమే కదా? అనేక కుటుంబాలు ఛిద్రం కావడానికి ప్రభుత్వాలే కారణం కదా. ముఖ్యంగా ఏ ప్రజలకైతే ఉచితాలు సంక్షేమ పథకాల పేరుతో వివిధ పథకాలు అందిస్తున్నారో,



అదే ప్రజల కష్టార్జితాన్ని ఈ ప్రభుత్వాలు మద్యపానం ధూమపానం రూపంలో తిరిగి దోచుకొనుట ఏ రకమైన సంక్షేమ రాజ్యమో ఈ పాలకులే తెలపాలి. ప్రభుత్వాలు తమ బలహీనతను ఆసరాగా తీసుకుని కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు అని గ్రహించాలి. కనీసం ఈ ఎన్నికల సమయంలోనైనా వాస్తవాలు గ్రహించి, తమ భవిష్యత్తును ఓటును సద్వినియోగం చేసుకోవడం ద్వారా సరిదిద్దుకోవడానికి ప్రయత్నాలు చేయాలి. తాము ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చితికిపోవడానికి ప్రధాన కారణం ప్రభుత్వాలు ప్రోత్సాహంతో అందరికీ అందుబాటులోకి తెస్తున్న మద్యపానమే అని గ్రహించాలి. ప్రభుత్వాలు ప్రజలకు అవసరమైన కూడు, గూడు, గుడ్డ, మంచినీరు, విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి తప్ప అందరికీ అందుబాటులో మద్యపానం,ధూమపానం మత్తుపదార్థాలు కాదని ప్రస్తుత ప్రభుత్వాలకు తమఓటు ద్వారా ప్రజలు తెలియపరచాలి. ఏ రాజకీయ పార్టీలు, నాయకులు ప్రజల కష్టసుఖాల్లో, మంచిచెడ్డల్లో తమ వెంటఉంటున్నారో అటువంటి ప్రజాసంఘాల నాయకులకు అండగా నిలవాలి. ఓటును సద్వినియోగం చేసుకోవాలి. ప్రజావ్యతిరేక విధానాలకు పోరాటం చేస్తున్న ప్రజాపార్టీలకు అధికారం అందించాలి. ప్రభుత్వరంగ సంస్థలను కాపాడే వారికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడే ప్రజాస్వామ్య నాయకులకు వత్తాసు పలకాలి.కనీసం ప్రజలకు మంచినీరు అందించే వారికి, ఉపాధి అవకాశాలు కల్పించే వారికి అండదండలు అందించుట సమంజసం అని అందరూ ఆలోచన చేయాలి. ముఖ్యంగా చదువుకున్నవారు ఆలోచన చేయాలి. పదిమందికి అవగాహన కల్పించాలి. ఎన్నికలవేళ మంచి ప్రజాతీర్పు ఓటు ద్వారా అందించాలి. ●

# బయోఫ్యూయెల్‌కు కరవైన ప్రోత్సాహం

రామకిష్టయ్య సంగనభట్ల

మండించినప్పుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధనం వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నోరకాలుగా ఉపయోగపడుతున్నది. మనం ప్రతిక్షణం ఎన్నో రకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. నీరు, పెట్రోలు, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నోరకాల ఘన,ద్రవ,వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్యజీవితంలో పెనవేసుకునిపోయాయి. నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగపడుతున్నాయి. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. అవసరాలకు మించి వినియోగం చేస్తూపోతే, భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. పెట్రోల్, డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయో డీజిల్, బయోగ్యాస్ వంటి ఇంధనవనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారమవుతాం. 19వ శతాబ్ది నుండి శిలాజ ఇంధన వాడకం ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయింది. పరిశ్రమల్లో బాయిలర్లలో, థెర్మోపవరు ప్లాంటు బాయిలరులో బొగ్గు వాడకం ఎక్కువ. పెట్రోలు, డీజిల్‌ను ఇంధనంగా వాడే వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయి. అందువలన శిలాజ ఇంధనాల నిల్వలు త్వరగా కరిగి, తరిగిపోతున్నాయి. ఇలాగే శిలాజ ఇంధవాడకం కొనసాగితే కొన్ని వందల సంవత్సరాల తరువాత శిలాజ నిల్వలు తరిగిపోతూ బైకులు, కార్లు, బస్సులు, ట్రక్కులు, విమానాలు, ఓడలు ఏవి కదలవు. మళ్లీ మానవుడు ఎద్దుల బండ్లను,గుర్రపు బళ్లను, సైకిళ్లను వాడవలసి ఉంటుంది. కనుక కొంత మేరకు పెట్రోలియం ఇంధనాల వాడకం తగ్గించే నేపథ్యంలో ఈజీవ ఇంధనాలవైపు ప్రపంచ దృష్టి మళ్లింది. చెట్ల గింజల నుండి తీసిన కొన్ని నూనెలు ఆహారయోగ్యంకాదు. ఉదాహరణకు వేప, కానుక, జట్రోఫా వంటి అనేక నూనెలు ఆహారయోగ్యం కాదు. ఈ నూనెలను ఆల్కహాలిసిస్ అనబడు ఎస్టరిఫికేషన్ రసాయన చర్యద్వారా బయోడీజిల్‌గా పరివర్తించి,పదిశాతం వరకు డీజిల్‌లో కలిపి డిజిల్‌ను ఇంధనంగా వాహనాల్లో వాడటం వలన డీజిల్ వాడకాన్ని చాలావరకు తగ్గించవచ్చు. డీజిల్‌తో నడిచే వాహనాల్లోని అంతర్గత దహన యంత్రం కార్బొరేటరులో తగు మార్పులు చేసిన నేరుగా బయోడిజిల్‌ను వాడవచ్చును. అలాగే డీజిల్‌తో నడిచే రైలు ఇంజనులలో బయోడీజిల్‌ను వాడటం వలన కూడా డీజిల్ వాడకాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. పశువుల పేడ, మూత్రాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తిని కొన్ని దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్న విషయం తెలిసిందే. అలాగే ఏదైన జీవద్రవ్య ఘన ఇంధనాన్ని తక్కువ ఆక్సిజన్ అందేలా, లేదా ఆక్సిజనరహిత వాతావరణంలో 450 డిగ్రీల సెల్సియస్ వద్ద మండించడం వలన జీవ వాయు ఇంధనం ఏర్పడుతుంది. భారత గత యూపిఏ ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి వ్యయం తగ్గించడం, వాతావరణ కాలుష్య నివారణకు విలువైన విదేశీ మారకద్రవ్యం మదింపుకోసం జీవ ఇంధనాల ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టినిలిపింది. ఇంధన భద్రతే విదేశాంగ విధానాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్న ప్రస్తుత కాలంలో శిలాజ ఇంధనాల నిల్వలు రోజురోజుకూ అడుగంటిపోతున్న కారణంగా కాక,భూ ఉష్ణోగ్రత వ్యాకోచనానికి దారి తీస్తున్న బొగ్గుపులుసు వాయువుల విడుదలను అరికట్టడానికి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అభివృద్ధి చేయడం అనివార్యంగా భావించింది. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాలు అన్నివిధాలా లాభసాటిగా గుర్తించారు. శిలాజ ఇంధనం పెట్రోలుస్థానంలో కర్బనం తక్కువగా ఉండే బయోడీజిల్ ప్రత్యామ్నాయ రవాణా ఇంధనంగా అభివృద్ధిచేసే దిశలో ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో బయోఇంధన ఉత్పత్తులపై దృష్టి నిలిపింది. బయోడీజిల్ విపణి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావించి, నిర్ధారించి చమురు ధరలు పెరిగిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని భారతదేశంలో బయోడీజిల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా కృషి చేసింది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఇటీవలి కాలంలో పునరుత్పాదక ఇంధన పథకాలకు విశేష కృషిచేసింది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, ప్రాధాన్యం ఇచ్చింది. దేశం లో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతోచేయూత అంది స్తున్నది.ఇంధన పేదరికాన్ని అంతంచేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గ నిర్దేశం చేసింది. అన్ని ఇంధనవ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతం చేసింది. ●

## మహిళను బెదిరించి.. ఫోన్‌తో పాటు నగదుతో పరారీ

కంచికచర్ల ,మే 2, ప్రభాతవార్త: మహిళను బెదిరించి సెల్ ఫోన్‌తో పాటు కొంత నగదు దోచుకున్న ఘటన కంచికచర్ల పట్టణ పరిధిలో గల ఒక కోల్డ్ స్టోరేజ్ దగ్గర జరిగినది. పోలీసులు అందించిన సమాచారం మేరకు మండల పరిధిలోని మొగులూరు గ్రామానికి చెందిన రోజా అనే మహిళను వెలది కొత్తపాలెం గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరగగా వారి ఇరువురి మధ్య మనస్పర్ధలు రావడంతో కంచికచర్ల లో నివాసం ఉంటున్న ఆమె తనతండ్రి వద్ద నివాసం ఉంటుంది. శీలం రోజా తన తండ్రి పరిటాన కోల్డ్ స్టోరేజ్ దగ్గరలో ఉన్న వేస్ట్ వాటర్ బాటిల్ స్క్రాప్ కొట్టు వద్ద వాచ్మెన్ గా పనిచేస్తున్నట్లు, ఆమె కూడా తన తండ్రి వద్ద కలిసి నివాసం ఉంటున్నట్లు, ఆమె గత నెల 30వ తేదీన రాత్రి 11 గంటల సమయంలో తెలిసిన వారైనా తాళ్లపల్లి నరేష్ అను అతనితో కంపెనీ ఎదురుగా అటో వద్ద మాట్లాడుతుండగా ఆరుగురు వ్యక్తులు మూడు మోటర్ సైకిల్స్ పై వచ్చి వారితో వారించి అతని వద్ద ఉన్న సెల్ఫోన్ లాక్కొని మరియు వారి చేతిలో ఉన్న 2 వేలరూపాయలు నగదును లాక్కుని పారపోయినట్లు ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కంచికచర్ల ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

## జనసేన కార్యకర్తలు వైకాపాలో చేరిక

వీరులపాడు, మే 2 ప్రభాతవార్త: అధికార పార్టీలోకి భారీగా వలసలు.సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో గ్రామాలలో వివిధ పార్టీలలో ఉన్న అసంతృప్త నేతలు భారీగా వేరే పార్టీలలోకి మారుతున్నారు. ముఖ్యంగా నందిగామ నియోజకవర్గంలో ఈ వలసలు అధికార పార్టీలోకి ఎక్కువగా జరుగుతున్నాయి. దీనంతటికిఈ కారణం నందిగామ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి గా పోటీలో ఉన్న తంగిరాల సౌమ్య అన్ని వర్గాలను కలుపుకుపోవటం లేదనే వాదన చాలా గట్టిగా వినిపిస్తోంది. దీంతో కూటమిపై సానుకూలంగా ఉన్న బిజెపి



జనసేన పార్టీ కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. దీనిలో భాగంగానే నిన్నటికి నిన్న తెలుగుదేశ పార్టీకి కంచుకోటగా ఉన్న కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామానికి చెందిన సుమారు వందమంది పైగా తెలుగుదేశం పార్టీని వీడి వైసిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైసిపి పార్లమెంటు అభ్యర్థి కేసినేని నాని ఆఫీసుకు విజయవాడ వెళ్లి మరి పార్టీలో జాయిన్ అయినట్లు వారు తెలిపారు. అంతేకాక బలమైన సామాజిక వర్గానికి చెందిన కాపు సంక్షేమ సేన నియోజకవర్గ స్థాయి నాయకులు కూడా వేరే పార్టీల వైపు చూస్తున్నారు. ఇప్పటివరకు పొత్తుల్లో భాగంగా సమిష్టిగా కలసి కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య వైఖరితో సర్దుకు పోలేక అధికార పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో నియోజకవర్గంలో జనసేన పార్టీ నుండి కూడా అధికార పార్టీ వైపు భారీగా చేరికలు మొదలయ్యాయి. దీనిలో భాగంగానే వీరులపాడు మండలం పొన్నవరం గ్రామం నుండి 10 కుటుంబాలకు పైగా జనసేన పార్టీని వీడి వైసీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇది ఇలాగే కొనసాగితే గెలుపుపై ధీమాతో గాలి మేడలు కట్టుకుంటున్న కూటమి అభ్యర్థికి బంగపాటు తప్పదని నియోజకవర్గ ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అంతేకాక తన వైఖరి మార్చుకోకుండా ఇదే విధమైన పోకడలను కొనసాగిస్తే ఇప్పటివరకు గెలుపు చాలా సునాయాసంగా వస్తుందని భ్రమలో ఉన్న ప్రతిపక్ష పార్టీ, కూటమి అభ్యర్థి గెలుపు చాలా కష్టమని, అధికార పార్టీకి గతంలో కన్నా మెజార్టీ కూడా అధికంగా వచ్చే అవకాశాలు లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించిన నరేంద్ర సింగ్ బాలి

నందిగామ, మే 2, ప్రభాతవార్త: మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి గురువారం మైలవరం నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎం, వివి ప్యాట్ కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిబంధన ప్రకారం ఈవీఎంల రెండో దశ ర్యాండమేషన్ ప్రకారం క్రమ పద్ధతిలో మ్యాచింగ్ చేసిన బ్యాచింగులను స్ట్రాంగు రూమ్‌లో భద్రపరిచిన కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్‌లను వీడియోగ్రఫీ ద్వారా తెరిచి ఈవీఎంలను బెల్ ఇంజనీర్లతో కమిషనింగ్ చేశారు. నందిగామ నియోజకర్గానికి సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రమైన కెవిఆర్ కళాశాల వద్ద నిర్వహించిన ఈ ప్రక్రియను ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ముందు రిటర్నింగ్ అధికారి ఏ రవీందర్ రావు



ఆధ్వర్యంలో నిర్వహించిన కమిషనింగ్ విధానాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకులు నరేంద్ర సింగ్ బాలి పరిశీలించారు. నందిగామ పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 13వ తేదీన పోలింగ్ జరగనున్న దృష్ట్యా ఓటర్లకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. నందిగామ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 222 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వికలాంగులు, వృద్ధులు ఓటు వేయడానికి పోలింగ్ బూత్ లోకి వెళ్లేదుకు ర్యాంపులు, తగినంత వెలుతురు, త్రాగునీరు, విద్యుత్‌చ మరుగుదొడ్లు, ఎండ తీవ్రత దృష్ట్యా, అవసరమైన చోట షామియానా వంటి సౌకర్యాలు కల్పించాలని పరిశీలకులు నరేంద్ర సింగ్ బాలి అన్నారు.

## పోలింగ్ కేంద్రంలో పరిశీలన

నందిగామ, మే 2, ప్రభాతవార్త: మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలంలోని పరిటాల, కంచికచర్ల, కీసర గ్రామలలోని మరియు నందిగామ మండల పరిధిలోని ఐతవరం, అంబారుపేట, నందిగామ, చందాపురం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. విద్యుత్తు, ఫ్యాన్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు, షామియానా వసతులను సక్రమంగా ఉండేటట్లు చర్యలు తీసుకోమని గా బి ఎల్ ఓలను ఆదేశించారు. అధిక శాతం పోలింగ్ జరిగేటట్లు తగిన చర్యలు తీసుకోమని ఆదేశించారు. నందిగామ పట్టణంలోని కె.వి.ఆర్. కళాశాల ప్రాంగణంలోని



ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ లో నియోజకవర్గ ఈవీఎం కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. వీరి వెంట డి పి ఆర్ ఓ రవీంద్రరావు ఎమ్మార్వోలు ఉన్నారు.

## హిమాలయ వెల్‌నెస్ తాజా శ్రేణి

విజయవాడ, మే 2, ప్రభాతవార్త : ఆరోగ్యం పట్ల ఎక్కువ జాగృతి కలిగిన తమ సంస్థ రీహైడ్రేట్ యాపిల్, ఆరెంజ్ రుచుల్లో కొత్త ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చామని హిమాలయ వెల్‌నెస్ సంస్థ ప్రతినిధులు గురువారం తెలిపారు. సైంటిఫిక్‌గా 40శాతం తక్కువ మొత్తంలో చక్కెర, 50శాతం కన్నా ఎక్కువ విటమిన్లతో అలసటనుండి త్వరగా కోలుకునేలా విటమిన్ సి ని కూడా కలిపినట్లు తెలిపారు. యాంటి ఆక్సిడెంట్‌లు అధికంగా కల ఉసిరి దానిమ్మ వంటి సూపర్ మిశ్రమ ఫ్రూట్స్ మిశ్రమం శరీర సహజ పునరుద్దరణకు తోడ్పతుందన్నారు.

## 'ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు'

గుంటూరు విద్య,మే 2,ప్రభాతవార్త : 2023-24లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నగరపాలక సంస్థ పాఠశాలలు,ఇతర ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నిలిచి వారి ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపించారు.ఈ నేపథ్యంలో గుంటూరు నగరం,ఆర్టీసీ కాలనీలోని బొర్రా నాగేశ్వరరావు మున్సిపల్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థి షేక్ ఫాతిమా తబుస్సుమ్ 582/600సాధించి విశేష ప్రతిభ,ప్రజ్ఞ నిరూపించిరు.అదే కాలనీకి చెందిన పేద విద్యార్థులు చదివే ప్రైవేటు పాఠశాల సెయింట్ లారెల్స్ హైస్కూల్ విద్యార్థి మహ్మద్ గౌస్,నయీముద్దీన్ లు 588/600మార్కులు సాధించి తన ప్రజ్ఞ,ప్రతిభకు పేదరికం అంతరాయం కాదని నిరూపించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం "అవగాహన యోగా కేంద్రం","శ్రీవినాయక స్వామి దేవస్థానం",సెయింట్ లారెల్స్ హైస్కూల్" సంయుక్తంగా నిర్వహించిన ప్రతిభకు పురస్కారం కార్యక్రమంలో ఆయా విద్యార్థులను సత్కరించారు.కార్యక్రమానికి సెయింట్ లారెల్స్ హైస్కూల్ డైరెక్టర్ మేకల రవీంద్రబాబు,అవగాహన యోగా కేంద్రం ప్రధాన యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్,పాఠశాల బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

## కార్మిక,కర్షక,ప్రజా ఉద్యమాలపై నిర్భందాన్ని ప్రశ్నిద్దాం

గుంటూరు కల్చరల్,మే 2,ప్రభాతవార్త : 130సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలోని లక్షలాదిమంది కార్మికులపై జరిపిన క్రూరమైన హత్యాకాండ వ్యతిరేకంగా కార్మిక విముక్తి దినోత్సవం ప్రతి ఏడాది జరుపుకుంటున్నామని,అర్ధవలస,అర్ధ భూస్వామ్య ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక నిరంకుశ చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక ప్రజా ఉద్యమాల నిర్భంధానికి వ్యతిరేకంగా మేడే దినోత్సవం స్ఫూర్తితో జరుపుకోవాలని ప్రగతిశీల కార్మిక సమాఖ్య నగర కార్యదర్శి ఎన్.పోతురాజు పేర్కొన్నారు.మేడే దినోత్సవం సందర్భంగా స్థానిక నల్లచెరువు కమ్యూనిస్టు బొమ్మల కూడలి వద్ద ప్రగతిశీల కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో ఎర్రజెండాను సంఘ నాయకులు పి.ఆంథోని ఎగురవేశారు.కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా కార్యదర్శి కె.నాగేశ్వరరావు,సిహెచ్ రాజశేఖర్,భారత్ బచావో బత్తుల కోటేశ్వరరావు,పి.సత్యరాజు,సిహెచ్ రామ్మోహన్,టి.గోవిందు, రామచంద్రయ్య పాల్గొన్నారు.

## పియాజియో ఆపే నూతన ఆవిష్కరణ

విజయవాడ, మే 2, ప్రభాతవార్త :ఆపే ఎలక్ట్రిక్ కోసం అద్భుతమైన బ్యాటరీ సబ్‌స్క్రిప్షన్‌ను ప్రకటిస్తున్నట్లు పియాజియో ఇండియా సంస్థ తెలిపింది. బ్యాటరీ నుండి వాహనం యొక్క ముందస్తు చెల్లింపు ధరను వేరుచేయడం ద్వారా ఎలక్ట్రిక్ వెహికల్ మార్చడానికి ప్రయత్నిస్తుందని వివరించారు.

# అమరావతి వార్త





కొత్త క్రిమినల్ చట్టాలపై న్యాయమూర్తులకు అవగాహన తరగతుల్లో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీ ప్రెసిడెంట్ జస్టిస్ ఉపమాక దుర్గా ప్రసాద్‌రావు . (వివరాలు మెయిన్‌లో)

## 'కూటమి' అభ్యర్థుల విజయం లక్ష్యంగా రజక సంఘీయులు ముందుకు సాగాలి

### -గుంటూరు టిడిపి ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్

తెనాలి, మే 2, ప్రభాతవార్త : తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కూటమిగా ఏర్పడి రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యంతో ఎన్నికల బరిలో నిలిచిందన కూటమి అభ్యర్థుల విజయం దిశగా సానుకూల పవనాలు వీస్తున్నాయని రజక సంఘీయులు అదే క్రమంలో ముందుకు రావడం శుభపరిణామమని గుంటూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. స్థానిక కొత్తపేటలోని రాధాకృష్ణ కళ్యాణమండలపంలో రజక సంఘీయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు



చేయగా గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, తెనాలి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ రామారావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు తమ ప్రసంగాల్లో రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితులను వివరిస్తూ కూటమి విజయం కోసం తోడ్పడాలని కోరారు. రజక సంఘీయ నాయకులు ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ రజక సంఘీయులకు జగన్మోహనరెడ్డి పాలనలో జరిగిన నష్టం, కూలంకషంగా వివరించారు. రజక సంఘీయులందరూ సంఘటితమై కూటమి అభ్యర్థుల విజయం కోసం సంసిద్ధులు కావాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ తెలుగుదేశం పార్టీ బిసి విభాగం అధ్యక్షులు ఫణిదపు దుర్గ, తెలుగుయువత కార్యదర్శి విజయేంద్ర, రజక సాధికార కమిటీ డైరెక్టర్ మునిపల్లె దుర్గాప్రసాద్, పట్టణ కమిటీ మెంబర్ చాట్రగడ్డ ఆంజనేయులు, 3,13,38వార్డుల ఇన్‌చార్జులు అంకమ్మరావు, పెసర్లంక శ్రీను, మునిపల్లె రామకృష్ణ, శ్రీరామూర్తి, తదితర సంఘీయులు పాల్గొన్నారు.

## 'కూటమి' మేనిఫెస్టోతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి: తంగిరాల సౌమ్య

కంచికచర్ల, మే 2చ ప్రభాతవార్త: టీడీపీ - జనసేన-బీజేపీ ఉమ్మడిగా విడుదల చేసిన మేనిఫెస్టోపై కూటమి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఇది ప్రజల గళం నుంచి వచ్చిన ప్రజా మేనిఫెస్టో అని చెప్పుకొచ్చారు. గురువారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కంచికచర్ల మండలంలోని చెవిటికల్లు, ఆత్కూరు, కొత్తపేటగ్రామాల్లో ఆమె పర్యటించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేడమే కూటమి మేనిఫెస్టో లక్ష్యమని స్పష్టం చేశారు. యువగళం, ప్రజాగళం, జనవాణిలు, కూటమి విడుదల చేసిన వాట్సాప్ నెంబర్‌కు వచ్చిన 1 లక్షా 30వేల వినదుల ఆకాంక్షలో నుంచి మేనిఫెస్టోను రూపొందించామన్నారు. బాబు షూరిటీకి మోదీ గ్యారెంటీ తోడుగా ఉందని కూటమి మేనిఫెస్టోకు కేంద్ర సహకారం పూర్తిగా ఉందని తెలిపారు. కూటమి మేనిఫెస్టాలో ప్రాంతీయ సమతుల్యత ఉందని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. జగన్ రెడ్డి




తొత్తులతో కలిసి తయారు చేసిన మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్ అయ్యిందని చిత్తుకాగితంగా జనం దాన్ని చెత్త బుట్టలో వేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. జగన్ వైసీపీ ప్రభుత్వం యువతను నట్టేల ముంచాడని, రైతులను దగా చేశాడు, ఉద్యోగస్తులను హించించాడు..జగన్ రెడ్డిని జనాలు నమ్మడం లేదు అని అన్నారు. కూటమి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని అందుకే అందరూ ఆదరించి పాలాభిషేకాలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీ పై ఉంటుందని రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై ఉంటుందని వెల్లడించారు. గ్రామాల్లోకి మాయ మాటలు మోసపూరిత వాగ్దానాలతో వస్తున్న మొండితోక వసూల్ బ్రదర్స్ కు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా కేశినేని శివనాథ్ (చిన్ని)కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 'ఆఫ్రికా సందర్శకులకు ఇంటర్నేషనల్ రోమింగ్‌ప్యాక్'

విజయవాడ, మే 2, ప్రభాతవార్త : ఆఫ్రికా ఖండంలోని 12 దేశాలను సందర్శించే తమ వినియోగదారులకు ఇంటర్నేషనల్ రోమింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు వి సంస్థ ప్రతినిధులు తెలిపారు. అజర్‌బైజాన్‌కు, కామెరూన్, సూడాన్, రువాండా, ఐవరీ కోస్ట్, లైబీరియా (ఈక్వెటోరియల్) గినియా, స్వాజిల్యాండ్, సౌత్‌సూడాన్, బెనిన్, ఉగాండా, జాంబియా, గినియా బిసావు వంటి ఆఫ్రికా దేశాల్లో 24గంటల ప్యాక్, 10 రోజుల ప్యాక్, 14రోజుల ప్యాక్, 30 రోజుల ప్యాక్ అందుబాటులో వుంటాయన్నారు.

## 'ఉపాధి హామీ' కూలీలకు మజ్జిగ పంపిణీ

ఎ కొండూరు, మే 2, ప్రభాతవార్త : తిరువూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు సతీమణి మాధవీ నాయక్ ఉపాధి కూలీలను కలుసుకుని చంద్రబాబును ముఖ్యమంత్రిగా శ్రీనివాస్‌ను ఎమ్మెల్యేగా కేశినేని శివనాథ్ (చిన్ని)ని విజయవాడ ఎంపిగా గెలిపించాలని కూలీలకు ఓట్లకు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కూలీలకు చీమలపాడు టిడిపి అధ్యక్షుడు బెజవాడ శంకర్ ఆధ్వర్యంలో ఎండ తీవ్రతకు వడదెబ్బకు గురికాకుండా మజ్జిగ ప్యాకెట్లను అందచేశారు. ఈ



సందర్భంగా మండల పార్టీ ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి, బెజవాడ శంకర్, టిడిపి శ్రేణులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 'ఓటర్లను ప్రభావితం చేసే చర్యలపై కఠిన చర్యలు'

చందర్లపాడు. మే 2 ప్రభాతవార్త: జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నందిగామ ఏసీపి డాక్టర్ బి.రవికిరణ్ అన్నారు. గురువారం నాడు మండల కేంద్రమైన చందర్లపాడులో పోలీస్ బలగాలతో కవాతం



నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కోడలి వద్ద ఏర్పాటుచేసిన సభలో గ్రామస్తులను ఉద్దేశించి ఏసీపీ మాట్లాడుతూ ఓటర్లను ప్రభావతం చేసే ఎలాంటి ప్రలాభం కార్యక్రమాలు నిర్వహించిన ఓటర్లుకు మద్యం డబ్బు పంపిణీ చేసిన ఓటర్లను బెదిరింపులకు గురిచేసిన అట్టి వారి పై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ రూరల్ సీఐ చంద్రశేఖర్, ఎస్సై ధర్మరాజు సాయిద దళ కమాండర్స్ పాల్గొన్నారు.

## ఉపాది కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి: మాధవి నాయక్

ఎ కొండూరు, మే 2, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎస్సీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్ సతీమణి మాధవీ నాయక్ తన పతి శ్రీనివాస్ గెలుపుకోసం సీట్లు అభ్యర్థించడానికి గురువారం ఉదయం ఎన్ఎస్‌పి మైలవరం బ్రాంచ్ కాల్వ వద్ద ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలుసుకుని నేను సైతం అంటూ కూలీలతో పాటు మట్టి బొచ్చలు మోసి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాధవినాయక్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకోసం గతంలో



ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని టెంట్లు, మజ్జిగ, మందులు సరఫరా చేసేవారని, కాని ఈ ఏడాది కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించకుండా కనీస సౌకర్యాలు కల్పించకుండా కూలీల పట్ల నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరిం చడం అమానవీయమని మాధవినాయక్ అధికారులు తీరును ఆక్షేపించారు. అలాగే చంద్రబాబు మేనిఫెస్టో సూపర్ 6 పథకాలు అమలుతో పాటు నియోజకవవర్గంలో నిరుద్యోగులకు ఉపాధితో పాటు సాగునీరు, తాగునీరు కిడ్నీ బాధితులకు కృష్ణాజలాల సరఫరా రోడ్లు డ్రైన్‌లు నిరుపేదలకు మౌలిక సదుపాయాల కల్పనకు ఇండస్ట్రియల్ ఏరియా ఏర్పాటు కసం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపి అభ్యర్థి శివనాథ్ (చిన్ని)లు కృషి చేస్తారని వారిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మాధవ్ నాయక్ కూలీలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి దేవిడ్‌రాజు, గోపిరాజు, మాజీ ఎఎంసి చైర్మన్ ఎ.రమేష్‌రెడ్డి, పి.శ్రీనివాసరావు, ప్రసాదరెడ్డి, ఖాదర్‌బాబా, బెజవాడ శంకర్ పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణ మహిళకు ఆర్థికసాయం

ఎ కొండూరు, మే 2, ప్రభాతవార్త: ఎ కొండూరు మండలంలో నాయి బ్రాహ్మణ కమ్యూనిటికి చెందిన తరిగొప్పుల మాణిక్యం (రేపూడి) అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న తిరువూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కె.శ్రీనివాస్ సతీమణి మాధవి నాయక్ ఆ కుటుంబాన్ని గురువారం పార్టీ శ్రేణులతో కలసి పరామర్శించారు. ఈ



సందర్భంగా మాధవి నాయక్ ఆ కుటుంబానికి ఆర్థికంగా సాకారం అందించి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ నాయకుడు తరిగొప్పుల హుస్సేన్‌బాబు, శ్రీనివాసరావు, తిరువూరు మాజీ ఎఎంసి చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఎస్ ప్రసాదరెడ్డి, మాజీ సర్పంచ్ కె.కోటేశ్వరరావు, సీతారాములు, వెంకటకృష్ణ, టిడిపి శ్రేణులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కోడా కుషాక్, స్లేవియాల్లో నూతన భద్రత

విజయవాడ, మే 2, ప్రభాతవార్త: 2022లో వచ్చిన కుషాక్ ఎస్‌యువి, , 2023లో స్లావియా సెడాన్ అన్ని మోడల్స్‌లో ఆధునిక భద్రతా ప్రమాణాలను పెంచేందుకు ఆరు ఎయిర్ బ్యాగ్‌లను ప్రవేశపెట్టినట్లు స్కోడా సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీ యొక్క ఎంవై 24 అప్డేట్ ద్వారా లాండ్‌మార్క్‌విజన్ అయిన మేడిన్ ప్రమాణాలకనుగుణంగా ఇవి తీర్చిదిద్దామన్నారు. అంతేకాక భారత్ 2.0 ఉత్పత్తి ఫోర్ట్‌ఫోలియో సిద్దంగా వున్నామని చెప్పినట్లైయిందన్నారు.

## చురుగ్గా ఈవిఎంల కమీషనింగ్ ఏర్పాట్లు

గుంటూరు నగరపాలక సంస్థ,మే 2,ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంల ర్యాండమనైజేషన్ మేరకు ఈవిఎంలన కమిషనింగ్ ఏర్పాటు చేస్తున్నామని నగర కమిషనర్,తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు.గురువారం స్థానిక ఆంధ్ర క్రైస్తవ కళాశాల్లో జరగనున్న ఈవిఎం ర్యాండమనైజేషన్ పూర్తయిందని ఏసి కళాశాల్లోని తాత్కాలిక స్ట్రాంగ్‌రూమ్‌లోని ఈవిఎం ల కమిషనింగ్ ఈనెల 3వ తేది చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. గురువారం తూర్పు నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు,ఎలక్షన్ ఎజంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ ని ఓపెన్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.అనంతరం ఈవిఎ ంల కమీషనింగ్ చేసే హాల్‌ని పరిశీలించి,



అధికారులకు తగు సూచనలు చేశారు.కమీషనింగ్ కి హాజరయ్యే ప్రతి ఒక్కరికి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.సెక్యూటిరీ సిబ్బందితో మాట్లాడుతూ స్ట్రాంగ్ వద్ద నిరంతరం భద్రత ఉండాలని,రిటర్నింగ్ అధికారి అధీకృత గుర్తింపు కార్డు ఉన్న వారిని మాత్రమే స్ట్రాంగ్‌రూమ్ పరిసరాల్లోకి రానివ్వాలని స్పష్టంచేశారు.పర్యటనలో ఏఆర్‌ఓ,సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్,ఏసిపి మురళీ,డిఈఈ రమేష్‌బాబు,ఏఈ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## ఫ్యాబ్ గ్రాబ్ సమ్మర్ ఫెస్ట్

విజయవాడ, మే 2, ప్రభాతవార్త : తమ ఉత్పత్తులపై గొప్ప డీల్‌లు, అద్భుతమైన క్యాష్‌బ్యాక్‌లను అందిస్తున్నట్లు శాంసంగ్ సంస్థ తెలిపింది.ఒక . తమ అతిపెద్ద సమ్మర్‌సేల్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ ద్వారా టాబ్లెట్లు, డిజిటల్ ఉపకరణాలు, ఎంపికచేసిన ఉత్పత్తులపై తగ్గింపు వర్తిస్తుందన్నారు.

## కొనసాగుతున్న ఆమరణ నిరాహారదీక్ష

గుంటూరు విద్య,మే 2,ప్రభాతవార్త : అధికార రాజకీయ పార్టీ గుండాల అరాచకాలకు వ్యతిరేకంగా కృష్ణతులసీనగర్ (స్వర్ణభారతినగర్) గుంటూరు రూరల్‌కు చెందిన కొపూరి లక్ష్మీ గత 5రోజుల నుంచి ఆమరణ నిరాహారదీక్షను తన గృహ సముదాయంలో కొనసాగిస్తుంది.కోపూరి లక్ష్మీ ఆదర్శ మహిళా మండలికి అధ్యక్షురాలిగా ఉన్నారు.అధికార పార్టీ గుండాల అరాచకాలకు తిలోదకాలు పలకాలని,వారి ఆరాచకాలకు బలైన బాధితులకు తగిన న్యాయం జరగాలని కోరుతూ ఆమె ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నప్పటికి జిల్లా అధికారుల్లో ఏ మాత్రం స్పందన రాలేదు.స్థానికులు సైతం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బుధవారం రాత్రి 11.30గంటల సమయంలో లక్ష్మీ ఆరోగ్యం క్షీణించడం,పల్స్ రేట్ పడిపోవడం,ఒంటికి విపరీతమైన చమటలు పట్టడంతో స్థానికులు ,కుటుంబ సభ్యులు ఆందోళన చెంది వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేశారు.తక్షణం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు .వెంటనే వైద్యులు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి సెలైన్‌లను పెట్టి ప్రాణాలు కాపాడారు.గురువారం మధ్యాహ్నం లక్ష్మీని ఆస్పత్రి వైద్యులు డిశ్చార్జ్ చేశారు.

## నూతన ఐకాన్‌ల ఆవిష్కరణ

విజయవాడ, మే 2, ప్రభాతవార్త : ఎయిర్ బిఎన్బీ నూతన ఐకాన్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు పేర్కొంది. సంగీతం, చలనచిత్రం, టెలివిజన్, కళలు, క్రీడలు వంటివాటిలో ప్రపంచంలోని ప్రముఖులచే హోస్ట్ చేయబడిన అసాధారణ అనుభవాలను నింపుతుందన్నారు. ఈ చిహ్నాలు ఫెరారీ మ్యూజియంలో, ప్రిన్స్ పర్పుల్ రెయిన్ హౌస్‌లో కూడ ఇందులో భాగం చేశారు.. బాలీవుడ్ ఐకాన్ జాన్వీకపూర్‌ను బ్రాండ్‌అంబాసిడర్‌గా ఎయిర్‌బిఎన్బీ ఎంపిక చేసినట్టు పేర్కొన్నారు. ఇందులో మొదటి 11 చిహ్నాలను ఆవిష్కరిస్తున్నామని, సంస్థ జిఎం , ఆగ్నేయాసియా, హాంకాంగ్, తైవాన్, అమన్ ప్రీత్ బజాజ్ తెలిపారు. ఐకాన్‌ల మాయాజాలం ఊహకందని అనుభూతులను తీసుకొస్తాయన్నారు. ఎయిర్ బిఎన్బీ ఐకాన్స్ లాంచ్‌లో భాగంగా జాన్వీకపూర్‌తో భాగస్వామ్యం అయినందుకు సంతోషిస్తున్నాయని ఆయన అన్నారు.

3-5P7exHMNWJQE.qxd:3-5P7exHMNWJQE.qxd 01/01/01 7:48 AM Page 1



# అప్రమత్తంగా పనిచేయండి.. విజయం మనదే

## బూత్ కమిటీ ప్రతినిధులతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** తెలంగాణలో మైనారిటీ స్థానాలు బిజెపి కైవసం చేసుకోబోతోందని, కార్యకర్తలు, బూత్ కమిటీ ప్రతినిధులు చివరిదశలో అప్ర మత్తంగా ఉండాలని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, బిజెపి సికిందరాబాద్ అభ్యర్థి జి.కిషన్ రెడ్డి అన్నారు. గురువారం ముషీరాబాద్, అంబర్‌పేట నియోజక వర్గాలకు సంబంధించిన ముఖ్య నాయకులు, బూత్ కమిటీ ప్రతి నిధులతో సమావేశమయ్యారు. పార్టీ ప్రారం భించిన రెండోదశ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారంపై సమీక్ష నిర్వహించి తగిన సూచనలు చేశారు. ఎన్నికల ప్రచారం తుదిదశకుచేరుకుతుందని, ఈ సమయంలోనే అప్ర మత్తంగా ఉండాలని, ఎక్కడైనా ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలు చేస్తే, పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువచ్చి, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాలన్నారు. పౌరులందరు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకునేందుకు కృషిచేయాలని, సికిందరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని మరోసారి కమలం గెలిపించుకోవాలని, అందులో ఎలాంటి అనుమానాలు లేవన్నారు. 12 గంటలపాటు కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని, 10న ఎల్‌బి స్టేడియంలో ప్రధానమంత్రి మోడీ సభను విజయవంతం చేయాలని, 13న జరిగే పోలింగ్‌రోజు ప్రతి కార్యకర్త తన నివాసం సమీపంలో ఒక 10 కుటుంబాలను ఓటు వేయించేదిశగా సన్నద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో మాజీమంత్రి సి.కృష్ణయాదవ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాయకులు సూర్యనారాయణ శర్మ, బిజెపి నేతలు వనం రమేశ్, కన్నె రమేశ్‌యాదవ్, ఆర్.శేషసాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపిసిలో సౌర విద్యుత్ విస్తరణ

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** తెలంగాణలోని ఎన్టీపీసీలో కొత్తగా సౌర విద్యుత్ ప్లాంట్ విస్తరణకు అధికారులు శ్రీకారం చుట్టారు. 176 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ కొత్త సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి ఎన్టీపీసీ ఈడీ కేదార్ రంజన్‌పాండు భూమి పూజ చేశారు. ఇప్పటికే 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు, 10 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును ఎన్టీపీసీ నిర్వహిస్తోంది.

వీటికి అదనంగా తాజాగా మరో 176 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ విస్తరణ చేపట్టింది. దీనిలో భాగంగా 120 మెగావాట్ల సర్ఫేస్ సోలార్ ప్రాజెక్టుతో పాటు, ఎన్టీపీసీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లోనే 56 మెగావాట్ల ఫ్లోటింగ్ సౌర విద్యుత్ ప్రాజెక్టును నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే మొత్తం 286 మెగావాట్ల సోలార్ స్థాపిత సామర్థ్యానికి ఎన్టీపీసీ చేరుకుంటుంది.

# రేపటితో ముగియనున్న లాసెట్ దరఖాస్తుల స్వీకరణ

## అపరాధ రుసుంతో 25వ తేదీ వరకు అవకాశం

## జూన్ 3న లాసెట్, పిజి లాసెట్ పరీక్షలు

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయశాస్త్ర కోర్సుల్లోని 3 సంవత్సరాలు, 5 సంవత్సరాలు లా కోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్-2024కి సంబంధించిన దరఖాస్తు గడువు రేపటి (శనివారం)తో ముగియనుంది. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా గత ఏప్రిల్ నెల 25 వరకు ఉన్న గడువును మే 4 వరకు పొడిగించిన విషయం తెలిసిందే. ఆ గడువు రేపటి(శనివారం)తో ముగియనుంది. ఇప్పటివరకు 33 వేల దరఖాస్తులు వచ్చినట్టు తెలిసింది. లాసెట్ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 28న జారీచేయగా.. మార్చి 1 నుంచి ఏప్రిల్ 15 వరకు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను మొదటి విడతలో ఆన్‌లైన్‌లో స్వీకరించారు. ఆ తరువాత గడువును ఏప్రిల్ 25 వరకు.. మరోసారి అపరాధరుసుం లేకుండా దరఖాస్తులను మే 4 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించడానికి గడువును పెంచారు. అపరాధ రుసుంతో ఈ నెల 25 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. 3 సంవత్సరాల లాసెట్ పరీక్షను జూన్ 3న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. పిజి లాసెట్, 5 సంవత్సరాల లాకోర్సులో ప్రవేశాల కోసం జూన్ 3న మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నారు.

# గ్రామాల్లో మద్యం నిల్వలపై ఎక్సైజ్ శాఖ దృష్టి

## కలెక్టర్లతో ప్రతీరోజు సమీక్షా సమావేశాలు

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాలలో మద్యం నిల్వలపై ఎక్సైజ్ శాఖ దృష్టి సారించింది. ఈమేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతీ రోజూ బార్లు, మద్యం దుకాణాలను తనిఖీ చేయాలనీ, రోజువారీ మద్యం అమ్మకాలకు సంబంధించిన రికార్డులు పరిశీలించాలని సూచిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలోని సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసిన ఎక్సైజ్ శాఖ నిఘాను మరింత పటిష్టం చేసింది. ప్రతీ రోజు జరిగే మద్యం అమ్మకాలతో పాటు షాపులకు వెళ్లే సరుకు రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని పేర్కొంది. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని మద్యం డిపోల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన ఎక్సైజ్ శాఖ ఆ మేరకు డిపోలలో ప్రతీ రోజు ఎంత మేర మద్యం ఉత్పత్తి అవుతోంది ? ఆ మద్యం ఎక్కడెక్కడికి సరఫరా అవుతుంది ? వంటి వివరాలు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచనలు జారీ చేసింది. దీంతో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మద్యం అక్రమ రవాణాను నియంత్రించడం సాధ్యమవుతుందని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

# అదనపు కలెక్టర్ల విధులపై అయోమయం

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** భూ సమస్యలపై రెవెన్యూ కోర్టుల్లో దాఖలైన పిటిషన్ల పరిష్కారంపై ఆ శాఖ వర్గాల్లో కొంత ఆయోమయం నెలకొంది. వారం వారం జిల్లా సంయుక్త కలెక్టర్ (జెసి) రెవెన్యూ కోర్టులను నిర్వహించాల్సి ఉంటుంది. ఇటవల జేసీ పోస్టును ప్రభుత్వం అదనపు కలెక్టర్‌గా మార్చింది. దీంతో జేసీకి ఉండే అధికారాలు తమకు వర్తిస్తాయా లేదా అనే సందిగ్ధంలో కొంద రు అదనపు కలెక్టర్లు కోర్టుల నిర్వహణ, జేసీ అధికారాల వినియోగంపై తటపటాయిస్తున్నట్లు సమాచారం. దీనిపై స్పష్టత కోసం ఉన్నతాధికారుల నుంచి తరచూ సలహాలు తీసుకోవాల్సి వస్తోందని చెబుతున్నారు.

# 'ఆర్‌ఆర్‌ఆర్' ట్యాక్స్ పేరుతో బిల్డర్ల నుంచి వసూళ్లు

## రాష్ట్రాన్ని దోచుకునేందుకు యత్నిస్తోన్న రేవంత్

## వసూలుచేసిన దాంట్లో చారాణా ఢిల్లీకి, బారాణా సిఎంకు..

## బిజెపిఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన ఆరోపణలు

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బిజెపి ఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ఆర్‌ఆర్‌ఆర్ టాక్స్ పేరుతో భవన నిర్మాణ రంగంలో బిల్డర్ల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ఆర్ అంటే రాహుల్ గాంధీ, ఆర్ అంటే రేవంత్‌రెడ్డి, ఆర్ అంటే రియల్ ఎస్టేట్ టాక్స్ అన్నారు. రాష్ట్రాన్ని దోచుకునేందుకు రేవంత్ శాయశక్తుల ప్రయత్నిస్తున్నారన్నారు. అబద్ధాల పునాదుల మీద రేవంత్ సిఎం అయ్యాడన్నారు. కడుపు కట్టుకుంటే రూ.40వేల కోట్లు వస్తాయని రేవంత్ అంటున్నారు. ఏ కడుపు కట్టుకుంటే వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో మిగులుకి రూ.40వేల కోట్లకు ఏమైనా సంబంధం ఉందా? అంటూ ప్రశ్నించారు. ఇది ఏ రకంగా ప్రభుత్వ ఆదాయం అవుతుందన్నారు. రేవంత్ సర్కార్ మరో కుంభకోణం ఆర్‌ఆర్‌ఆర్ టాక్సు అన్నారు. మూడున్నర నెలల తరువాత నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం వెనుక ఉన్న మతలబు ఏమిటన్నారు. రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌ను సెటిల్‌మెంట్ బ్రాండ్‌గామార్చారన్నారు. దీంతో అనేక నిర్మాణ కంపెనీలు భయపడి రాష్ట్రానికి రావడం లేదన్నారు. దీనికి కారణం సిఎం రేవంత్ అసమర్థతతో పాటు టాక్స్ వసూళ్లు అన్నారు. గతంలో కెటిఆర్ ఫ్లోర్ లెక్కన డబ్బులు తీసుకుంటే, రేవంత్‌రెడ్డి నగదు కావాలని అడుగుతున్నారన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ టాక్సుకు రశీదులు ఉండవు, చెక్కులు ఉండవు, అన్ని క్యాష్ అండ్ క్యారీ అన్నారు. రాష్ట్రంలో బిల్లులు లేకుండా కొత్త తరహా పన్నులతో వేల కోట్ల అవినీతి జరుగుతుందన్నారు. బిల్డప్ ఫ్లోర్‌లు ఇస్తామనంటే క్యాష్ కావాలని అడుతున్నారన్నారు. వసూలు చేసిన దాంట్లో చారణ ఢిల్లీకి పంపి, బారాన్న రేవంత్‌రెడ్డి పెట్టుకుంటున్నారన్నారు. ఎన్నికల కోసమే డబ్బులు వసులు చేస్తున్నాన్నారు. స్క్వేర్ ఫీట్‌కి రూ.68 రూపాయలు టాక్స్ వసూలు చేస్తున్నారని, ఇప్పటి వరకు రూ.6000కోట్లు వసూలు చేస్తున్నారన్నారు. వరుసగా ఒక్కొ టాక్స్ బయటపెడతానన్నారు. మూడురోజుల్లో మరో అవినీతి భయటపెట్టనున్నట్లు తెలిపారు. కాళేశ్వరం అవినీతిలో మీరు తీసుకున్న లెక్కలు కూడా బయట పెడతానన్నారు.

# 5న బిసిల రాజకీయ మేధోమథన సదస్సు

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో ప్రసంగిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 2, ప్రభాతవార్త:** బీసీల ఓట్లు కావాలంటే బీసీల డిమాండ్లు పరిష్కారిస్తామని ప్రధాని మోడీ హామీ ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం దోమలగూడలోని బీసీ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు బిజెపి కుట్ర చేస్తోందని, అందులో భాగంగానే అగ్ర వర్ణాలకు రిజర్వేషన్లు కల్పించి, బీసీలకు కల్పించలేదని ఆరోపించారు. బీసీల పట్ల బిజెపి వివక్ష చూపుతోం దన్నారు. బీసీలకు మేలు చేసేవారే బీసీల ఓట్లు అడగాలని, బీసీల ఓట్లు కావా లంటే ఈ పర్యటనలో మోదీ బీసీ కులగణను చేసి, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్‌కోటా కల్పిస్తామని, మండల్ కమీషన్ సిఫార్సులను పూర్తిగా అమలుచేస్తామని హామీ ఇవ్వాలని కోరారు. ఈనెల 5న హైదరాబాద్‌లో బీసీల రాజకీయ మేధోమదన సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకూర్మ, బీసీ నాయకులు వరికుప్పల మధు, మహేష్, మేరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 'రైతుబంధు' అందని వారికి త్వరలో జమ

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** సాంకేతిక సమస్యలతో రైతు బంధు సాయం అందని రైతులకు తిరిగి వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది. రైతుల బ్యాంకు ఖాతాల్లో నుండి రైతుబంధు సొమ్ము తిరిగి సర్కార్ ఖజానాకు చేరుతున్నాయని, ఈ విధంగా రాష్ట్రంలో దాదాపు 30 వేల మంది రైతుల సొమ్ము వెనక్కి వెళ్లినట్లు పత్రికల్లో వచ్చిన వార్తలకు వ్యవసాయ శాఖ స్పందించింది. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం ఒక ప్రకటనలో నిర్వహణలో లేని బ్యాంకు ఖాతాల నెంబరు, బ్యాంకు ఖాతా క్లోజ్ కావడం, ఫ్రిజ్ అవ్వడం లాంటి సాంకేతిక కారణాలతో పలువురు రైతులకు రైతు బంధు సహాయం అందకుండా తిరిగి సర్కార్ ఖాతాల్లోకి జమ అయినట్లు వెల్లడించింది. ఇటువంటి వారందరి బ్యాంకు ఖాతాల గూర్చి సంబంధిత అధికారులతో సంప్రదించి ఖాతాల వివరాలను సరి చేయిస్తామని తెలిపింది. తదుపరి రైతుల బ్యాంకు ఖాతాలకు తిరిగి రైతు బందు సొమ్ములను జమ చేస్తామని పేర్కొంది.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు గడువు పెంపు

## రేపటి వరకు అవకాశం.. మే 24 నుంచి జూన్ 1 వరకు పరీక్షలు.. ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతిఓజా

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించడానికి గడువును పెంచారు. గురువారం(మే 2) వరకు ఉన్న గడువును కాస్త రేపటి(శనివారం మే4) వరకు పొడిగించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 24 నుంచి జూన్ 1 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఇంటర్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలను జూన్ 3 నుంచి 7 వరకు నిర్వహిస్తారు. జూన్ 10న ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షను మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తారు. జూన్ 11న ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను.. జూన్ 12న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్షను నిర్వహించ నున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను గత నెల ఏప్రిల్ 24న ఇంటర్ ఫలితాలు జారీ చేసిన రోజున ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా విడుదల చేశారు. అప్పుడు విద్యార్థులు పరీక్ష ఫీజును చెల్లించడానికి ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు అవకాశమిచ్చారు. మే 2 వరకు ఉన్న గడువును కాస్త.. 4 వరకు పొడిగించారు.

# ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో 2వ ఎడిషన్‌కు సిద్ధం

## సుస్థిర నివాస ప్రాజెక్టులు, ఉత్పత్తులు, సాంకేతికతలను ప్రదర్శించే ఎక్స్‌పో

## 17, 18, 19 తేదీల్లో హైటెక్స్ ఎగ్జిబిషన్‌లో నిర్వహణ

## నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి




గురువారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న నేషనల్ వైస్‌ప్రెసిడెంట్ సి శేఖర్‌రెడ్డి

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** ఐజిబిసి తన రెండో ఎడిషన్ ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీషోను మూడు రోజులపాటు నిర్వహించేందుకు సిద్ధంగా ఉంది. అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సిఐఐ ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీషో రెండో ఎడిషన్ హైదరాబాద్‌లో ప్రారం భమైంది. తెలంగాణ ప్రభుత్వతో కలిసి హైదరాబాద్‌లోని పచ్చని గృహాలు ఒకేచోట ప్రదర్శిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం మద్దతుతో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్, దేశంలో గ్రీన్ బిల్డింగ్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు తన ప్రయత్నంతో ముందుకు వెళ్తుందని ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీకి సంబంధించి నేషనల్ వైస్‌ప్రెసిడెంట్ సి శేఖర్‌రెడ్డి, హైదరాబాద్ చాప్టర్ కో చైర్మన్ శ్రీనివాసమూర్తి వెల్లడించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో పలు అంశాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఆనందర్, సీనియర్ కౌన్సిలర్ సందీప్ పుల్లికంటిలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈనెల 17,18, 19తేదీలలో ఉదయం 10గంటల నుంచి రాత్రి 8గంటల వరకు నిర్వహించేందుకు సిద్దంగా ఉందన్నారు. శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ అసాధారణమైన అవకాశాన్ని ఉపయోగించుకోండి, మీ ఐజిబిసి గ్రీన్ రేటెడ్ ప్రాజెక్టులను గర్వంగా ప్రదర్శించండి అన్నారు. గ్రీన్ బిల్డింగ్ ఉద్యమానికి బిల్డర్ కమ్యునిటీ అమూల్యమైన సహకారం అందించిందన్నారు. వారి సుస్థిరమైన మద్దతు వారిని సుస్థిరమైన అభివృద్ధికి చాంపియన్‌లుగా నిలిచిందన్నారు. ప్రకృతి సామరస్య పూర్వకమైన సహజీవనాన్ని పెంపొందించేటప్పుడు మెరుగైన జీవన నాణ్యత కోసం ప్రజల ఆకాంక్షలతో ప్రతిధ్వనిస్తుంద న్నారు. హైదరాబాద్ చాప్టర్ కో చైర్మన్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మొదటి ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో విజయం సాధించిందన్నారు. బిల్డర్ కమ్యునిటీ, ప్రాపర్టీ కొనుగోలు దారుల నుంచి అద్భుతమైన స్పందనను పొందిందన్నారు. ప్రస్తుత గ్రీన్ బిలినండ్ ఆశయాన్ని అనుసరిస్తున్న దేశాలలో భారతదేశం ప్రపంచంలో రెండవ స్థానంలో ఉంది అన్నారు. 825 కంటే ఎక్కువ ప్రాజెక్టులకు గర్వంగా ఉందన్నారు.

# 27న నిర్వహించనున్న టెట్ పరీక్ష వాయిదా వేయండి

## ఎమ్మెల్సీ ఉపఎన్నికల పోలింగ్ దృష్ట్యా వాయిదాకు సూచన

## వివరణ ఇవ్వాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి సిఇఒ లేఖ

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 27న నల్గొండ-ఖమ్మం-వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ఉన్నందున ఆ రోజు నిర్వహించనున్న టెట్-2024 పరీక్షను వాయిదా వేయాలని విద్యా శాఖ ముఖ్యకార్యదర్శికి సీఈవో లేఖ రాశారు. ఈ అంశంపై వెంటనే వివరణ ఇవ్వాలని కోరుతూ సీఈవో లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరణను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే పోలింగ్ రోజు, అంతకంటే ముందు రోజు కూడా నిర్వహించాల్సిన టెట్ పరీక్షలను వాయిదా వేయాలని ఇప్పటికే విద్యాశాఖ భావించింది. ఈ నేపథ్యంలో పోలింగ్ ఉన్న మే 27న, అంతకంటే ముందు రోజున పరీక్షలను నిర్వహించకుండా వాయిదా వేసే అవకాశం ఉంది. ఇదే అంశాన్ని ఎన్నికల సంఘానికి తెలపనున్నట్టు తెలుస్తోంది.

# టెట్ నుంచి ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

## ఎన్‌సిటిఇ మెంబర్ సెక్రటరీకి పిఆర్‌టియు టిఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని పీఆర్‌టీయూ టీఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎన్‌సీటీఈ మెంబర్ సెక్రటరీ కేసంగ్ షెర్పకి పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమాలాకర్ రావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి గురువారం ఢిల్లీలో వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఎన్‌సీటీఈ మెంబర్ సెక్రటరీ.. సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) నుంచి పీఎస్ హెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్ నుంచి జీహెచ్‌ఎంగా పదోన్నతి పొందుటకు టెట్ ఉత్తీర్ణత అవసరం లేదని.. అలాగే ఎస్‌జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందుటకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి కాబట్టి తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించనందున ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పిస్తూ టెట్ అర్హత పొందుటకు 5 సంవత్సరాల కాలపరిమితిని అనుమతించే విషయంలో తగు సూచనలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్టు పీఆర్‌టీయూ టీఎస్ నేతలు తెలిపారు. ఎన్‌సీటీఈ నిర్ణయంతో రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు ఉపయోగం జరగనుందని ఉపాధ్యాయ సంఘం నేతలు తెలిపారు.



# యువకుడి తొడభాగంలోకి దూసుకెళ్లిన చెట్టుకొమ్మ



**అలంపూర్ మే 2, ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం మద్దూరుకు చెందిన మాలిక్ (28) రోజు మాదిరిగానే ట్రాక్టర్‌లో ఇసుక లోడుతో మానపాడువైపు వెళ్తుండగా అమరవాయి గ్రామ శివారులో బోల్తా పడింది. ఈ ఘటనలో మాలిక్ తొడభాగంలోకి చొచ్చుకెళ్లింది. దాంతో తీవ్రంగా గాయపడి 15 నిమిషాలపాటు నొప్పిని అలాగే భరిస్తూ కేకలు వేశాడు. ఘటనాస్థలానికి ఎస్ఐ చంద్రకాంత్, మానవపాడు గ్రామస్తులు చేరుకుని రంపంతో తొడలో ఇరుక్కున్న చెట్టుకొమ్మను అలాగే ఉంచి అటుఇటు కోశారు. తొడలో ఇరుక్కున్న చెట్టుకొమ్మ బయటకు రాక పోవడంతో హుటాహుటిన మానవపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత బాధితుడిని మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# టిఎస్‌ఆర్టీసీ ఎండి సజ్జనార్‌తో బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ భేటీ

## పర్యావరణహిత ప్రజారవాణాపై చర్చ

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్‌తో భేటీ అయ్యారు. గురువారం హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీఎస్‌ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం, టెక్నికల్ సపోర్ట్, అప్ గ్రేడింగ్ స్కిల్స్, ట్రైనింగ్‌పై ప్రధానంగా చర్చించారు.

ముందుగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎలక్ట్రిక్ బస్సులు, భవిష్యత్‌లో వాదకం లోకి వచ్చే ఎలక్ట్రిక్ బస్సుల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించారు. రాష్ట్రంలో పర్యావరణహిత ఎలక్ట్రిక్ బస్సులను వినియోగిస్తు న్నందున ఆర్టీసీకి గారెన్ విన్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ గత ఏడాది గోవాలో జరిగిన జీ 20 సమావేశాల్లో యూకే, యుఎస్, భారత దేశంతో కుదిరిన ఒప్పందం మేరకు జెడ్‌ఈవీల ఫైనాన్సింగ్ మెకానిజం బలోపేతం చేస్తున్నామని వివరించారు. ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై ఆర్టీసీ సిబ్బందికి వర్క్ షాప్‌లు నిర్వహించి సాధికారిత కల్పిస్తామనీ, వివరిం చారు. కాలుష్య రహిత ప్రయాణ అనుభూతిని కలిగించేందుకు టీఎస్‌ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నామని తెలిపారు. సంస్థలో ఎలక్ట్రిక్ బస్సుల వ్యవస్థను మరింత విస్తృత పరిచేందుకు సమావేశం ఉపయోగపడు తుందని వివరించారు. ఈ సమావేశంలో బ్రిటిష్ హై కమిషనర్ సీనియర్ అడ్వైజర్ జావైద్ మల్లా, ఈవీ సెక్టార్ డైరెక్టర్ గోపాల కృష్ణ, సీవోవో రవీం దర్, జేడీ అపూర్వరావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఫాసిస్టు పాలన, అవినీతిపై జనం ప్రశ్నించాలి

## ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 2, ప్రభాతవార్త:** గత 10 సంవత్సరాలుగా కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం కొనసాగించిన ఫాసిస్టు పాలన, ఆర్థిక విధానాలు, అవినీతిని లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రజలు ప్రశ్నించాలని, 13న జరిగే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటి (టిపి జెఎసి) రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ పిలుపునిచ్చారు. కమిటీ ఆధ్వర్యంలో నేటి నుంచి 11వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న 10 రోజుల ప్రచార కార్యక్రమ వాల్‌పోస్టర్, కరపత్రాన్ని గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజల నిజమైన ఆకాంక్షలను ఎన్నికల ప్రచారంలోకి తీసుకురాకుండా బిజెపి నాయకులు, ముఖ్య ంగా నరేంద్రమోడీ ముస్లింలు, మంగళసూత్రాలు వంటి అంశాలను ప్రస్తావిస్తూ అసలైన చర్చను పక్కదారి మళ్లిస్తున్నారని ఆరోపించారు. పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దివాళ తీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మైనారిటీ ప్రజలపై విద్వేషమే పునాదిగా మోడీ ప్రచారం సాగిస్తున్నారని, దీన్ని తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ మాట్లాడుతూ మోడీ ఆర్థిక విధానాల వల్ల కొంతమంది బిలియనీర్లుగా మారారని వీరు దేశ సంపదను దోచుకుంటున్నారని, మిగిలిన ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపిని తిరిగి అధికారంలోకి రానీయకుండా ప్రజలు చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ రమామెల్కోటె మాట్లాడుతూ బెంగళూరులో బిజెపి భాగస్వామ్య పార్టీ నాయకుడు ఎంపి స్త్రీలపై జరిపిన అత్యాచారాలు గుజుప్సాకరంగా ఉన్నాయని, అలాంటి వ్యక్తికి మోడీ ప్రచారం చేశారని ఆరోపించారు. సమావేశంలో భారత్ జోడో అభియాన్ జాతీయ నాయకుడు కవిత కురుగంటి, కమిటి కో-కన్వీనర్ కన్నెగంటి రవి, రవిచందర్, మైసా శ్రీనివాస్, డా.వనమాల, ప్రొఫెసర్ సుకుమార్, అనిశెట్టి శంకర్, డా.రుక్మిణిరావు, రాము, జ్యోతి, విస్సా కిరణ్‌కుమార్, కరుణాకర్ దేశాయి తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఎం.కోదండరామ్. చిత్రంలో ప్రొఫెసర్ జి.హరగోపాల్ తదితరులు

# పింఛన్ల కోసం వృద్ధుల అవస్థలు

కారంపూడి, మే 2 ప్రభాతవార్త: పింఛన్ల కోసం వృద్ధుల అవస్థలు తప్పలేదు. పింఛను నగదు బ్యాంకు ఖాతాలో జమ చేశామని అధికారులు తెలపడంతో గురువారం మండల కేంద్రమైన కారంపూడిలోని ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులు పింఛనుదారులతో కిక్కిరిసిపోయాయి. ప్రతి నెలా వలంటీర్లు ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేసేవారు. ఎన్నికల కోడ్ కారణంగా వృద్ధులు, వితంతువులకు అందించే పింఛన్లు బ్యాంకుల ద్వారా అందించనున్నట్లు



తెలపడంతో మండలంలోని గ్రామాలలో ఉన్న పింఛనుదారులు ఒక్కసారిగా కారంపూడికి చేరుకున్నారు. మండుటెండలు, వడగాడ్పులు, ఉక్కపోతలతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మండల కేంద్రానికి దూర గ్రామాలైన చినగార్లపాడు, మిరియాల, కాచవరం, ఇనుపరాజుపల్లె, గాదెవారిపల్లె గ్రామాలకు చెందిన వృద్ధులకు అవస్థలు తప్పలేదు. కొందరు పింఛనుదారుల బ్యాంకు అకౌంట్‌ను బ్యాంకు అధికారులు హోల్డ్‌లో పెట్టడం, మరికొన్ని బ్యాంకులు చిన్నచిన్న అమౌంట్ బ్యాంకులలో డ్రా చేసుకొనే పరిస్థితి లేదని బ్యాంకు సిబ్బంది తెలపడం, సర్వీసు సెంటర్లకు వెళ్లాలని తెలపడంతో పింఛనుదారులు బారులు తీరారు. ప్రతినెలా పింఛను సజావుగా అందేదని ఈ నెల అవస్థలు తప్పలేదని వృద్ధులు వాపోతున్నారు.

## ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తూ ప్రచారం

విజయపురిసౌత్, మే 2 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైసీపీ నాయకులు ఓటుహక్కుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. గురువారం విజయపురిసౌత్‌లో ఇంటింటికి తిరిగి ఓటుహక్కు ద్వారా సరైన నాయకుడిని ఎన్నుకోవాలంటూ వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేసి, ఆదరించాలని వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి



పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గెలిపించాలని అభ్యర్థిం చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హనరెడ్డి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అందించిన సంక్షేమాన్ని వివరించారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 'చంద్రబాబుతోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి'

మాచర్ల, మే 2 ప్రభాతవార్తః ముస్లిం మైనార్టీల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు అన్నారు. పట్టణంలోని 64, 64 బూత్‌ల పరిధిలో గురువారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రాగానే 50 యేళ్లు నిండిన ముస్లిం, మైనార్టీలకు రూ. 4 వేల పింఛన్



అందిస్తామన్నారు. ముస్లిం మైనార్టీల కొరకు ఇస్లామిక్ బ్యాంకును ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలను అందిస్తామన్నారు. దుల్హాన్ పథకం కింద పెళ్లి చేసుకునే పేద ముస్లింలకు ఎటువంటి షరతులు లేకుండా లక్ష రూపాయలు కానుకగా అందిస్తామన్నారు. ముస్లింలను అభివృద్ధిలోకి తీసుకురావడమే చంద్రబాబు ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో యెనుముల కేశవరెడ్డి, పఠాన్ బాబుఖాన్, జబ్బార్, పఠాన్ భద్రు, సైఫుల్లా, మైనా, గొట్టిపాళ్ల సైదా, మదార్‌సాహెబ్, ముటుకూరి సుభాని, మందాది వలి, సలీం, మోసిన్, ముజుఫర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

పిడుగురాళ్ల, మే 2 ప్రభాతవార్తః ఎన్నికలు సమీపిస్తుండడంతో రాష్ట్రంలో అక్రమ మద్యం, డబ్బు ఏరులై పారుతున్నాయి. దీనిపై అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. రోజూ రాష్ట్రంలో మద్యం, నగదు పట్టుబడుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం జిల్లా నోడల్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి



కల్యశ్రీ తనిఖీలు జరిపారు. కొండమూడు జంక్షన్లోని పల్నాడు బార్ అండ్ రెస్టారెంట్ నుంచి అక్రమంగా 22 కేసుల మద్యం అధికారులు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు రెస్టారెంట్ వద్దకు రాగానే ఏపీ35ఏఎన్ 2028స్కార్పియో వాహనంలో తరలిస్తుండటాన్ని గమనించి మద్యం కేసులను స్వాధీనం చేసుకొని బార్ అండ్ రెస్టారెంట్ సీజ్ చేశారు. కల్యశ్రీ మాట్లాడుతూ బార్ అండ్ రెస్టారెంట్ నుంచి ఒక మద్యం సీసా కూడా బయట వారికి అమ్మే రిటైల్‌గా అమ్మే అధికారం లేదన్నారు. మద్యం విలువ సుమారు రూ. 2 లక్షలు ఉంటుందని, ఎక్కడి తరలిస్తున్నారో విచారణ జరిపి వెల్లడిస్తామన్నారు. ఈ తనిఖీలో సెబ్ ఎస్ఐ మాధవి, ఎస్ఐ దాసు, స్మిత్‌కర్, పట్టణ ఎస్ఐ ఎస్‌కె రబ్బాని, హెడ్ కానిస్టేబుల్ అప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి హామీని నెరవేర్చాం: వైకాపా

గురజాల, మే 2 ప్రభాతవార్తః గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి మీ ముందుకు వచ్చాం.. 2019 మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి వదలకుండా అర్హత కొలమానంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని, మరలా 2024 ఎన్నికల సందర్భంగా నెరవేర్చ గలిగే హామీలే ఇచ్చామని వైసీపీ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి అన్నారు. పట్టణంలోని



8, 9 వార్డుల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల్లో గెలిచేందుకు అబద్ధపు హామీలు ఇవ్వకుండా చేయగలిగే గినవి మాత్రమే చెప్పి ధైర్యంగా ఓటడుగుతున్న జగన్ మోహన్ రెడ్డికి ప్రజలంతా అండగా ఉండాలన్నారు. ఏడేళ్లలో గురజాల నియోజకవర్గాన్ని రూ. 3500 కోట్లతో అభివృద్ధి చేసిన కాసు మహేష్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. మోసపూరిత హామీలతో మభ్యపెట్టే చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. వైస్ చైర్మన్ షేక్ బీజాని, వీరారెడ్డి అబూరారెడ్డి, కౌన్సిలర్ షేక్ సుభాని, నాగులు మీరా, వలి, సుందరగిరి సుభాని, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## 'కూటమి' గెలుపుతోనే మహిళలకు మేలు

గురజాల, మే 2 ప్రభాతవార్తః కూటమి అభ్యర్థులను గెలిపించండి అంటూ మండలంలోని చర్లగుడిపాడులో గురువారం సాయంత్రం కూటమి అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరాయలు సతీమణి మేఘన, యరపతినేని శ్రీనివాసరావు సతీమణి నాగమణిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కూటమి గెలిస్తే మహిళలకు పూర్తి రక్షణ దొరుకుతుందన్నారు. సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు



కూటమి ప్రభుత్వం అందిస్తే యరపతినేని ఒక గ్యాస్ సిలిండర్ అందిస్తారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 యేళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ఆర్థికసాయం అందిస్తారన్నారు. చర్లగుడిపాడు కూటమి నేతలు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయం రైతులకు మేలు

బాపట్ల, మే2, ప్రభాతవార్త: సేంద్రియ వ్యవసాయం పట్ల రైతులుఅవగాహన కల్గి ఉండాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, లాం ప్రధాన శాస్త్రవేత్త జిఎంవి ప్రసాదరావు తెలిపారు. మండల పరిదిలోని నందిరాజుతోట గ్రామంలో ఏరువాక కేంద్రంలో శిక్షణ పొందుతున్న కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల సిఎస్ పురం నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్ధినీ, విద్యార్ధులు బుధవారం రైతు సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిఎంపి ప్రసాదరావు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను, మిరప తామర పురుగు నివారణ చర్యలు ల గురించి వివరించారు. విద్యార్థులు నాటక ప్రదర్శన ద్వారా రైతులకు వ్యవసాయ వలన ఉపయోగాల గురించి తెలియజేసారు. రైతు సదస్సులో భాగంగా



విద్యార్థులు రకరకా వ్యవసాయానికి సంబందించి మోడల్ ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ఏర్పాటు చేసి వాటి ప్రాముఖ్యతను రైతులకు, అధికారులకు వివరించారు. అనంతరం రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబూరావు కళాశాల అసోసియేట్ డీన్ ఎన్ త్రిమూర్తులు, వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి కృష్ణవేణి, డిఆర్‌సి సెంటర్ డిపిఎ విజయనిర్మల, ఏరువాక కేంద్రం అధిపతి ఆర్ బాలమురళీధర్ నాయక్, ఎం. ఉషా, జె. రాధాకృష్ణ, యానిమృదుల, నందిరాజుతోట, అప్పికట్ల, చింతాయపాలెం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విశ్వసనీయత కలిగిన జగన్ వైపే ప్రజానీకం: మంత్రి రజనీ

గుంటూరు క్రైమ్, మే 2, ప్రభాతవార్త : నిలకడలేని, మాయమాటలు చెప్పే నాయకులను ప్రజలు ఎప్పటికీ నమ్మరని, విశ్వసనీయతకు మారుపేరుగా ఉన్న జగనన్న వైపే రాష్ట్ర ప్రజలు ఉన్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైసీపి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజని స్పష్టంచేశారు. నగరంలోని ఆయా ప్రాంతాలనుంచి వందలాదిగా టిడిపి, జనసేన కార్యకర్తలు పలు సమూహాలుగా తరలివచ్చి స్థానిక శ్యామలానగర్‌లోని మంత్రి విడదల రజిని నివాసంలో గురువారం



వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి రజిని మాట్లాడుతూ చంద్రబాబు ఓటమి భయంతో అలవికాని హామీలన్నీ ఎడాపెడా ఇస్తున్నాడని తెలిపారు. నిన్న మొన్నటి దాకా జగన్ డబ్బులు వంచిపెడుతున్నాడని, జనాల్ని సోమరిపోతుల్ని చేస్తున్నాడంటూ చంద్రబాబు విమర్శించాడు. ఇప్పుడు ఆయన అంతకు ఎన్నోరెట్ల హామీలు ఇస్తూ చెస్తానని చెబితే నమ్మడానికి రాష్ట్ర ప్రజలేమీ అమాయకులు కారని వెల్లడించారు. చంద్రబాబు, పవన్‌ల నాయకత్వంపై విశ్వాసం లేకే గుంటూరులో ఆపార్టీలకు చెందిన వందలాది మంది వైసీపీలో చేరుతున్నారన్నారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో తాము ఎవర్ని గెలిపించుకోవాలో ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారన్నారు. చంద్రబాబు ఆయన మిత్రపక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నినా విఫలమవ్వక తప్పదన్నారు. వైసీపీ గెలుపుఖాయమని స్పష్టంచేశారు. జూన్ రెండోవారంలో జగనన్న మళ్ళీ రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారన్నారు.

**--వైసీపీలో చేరిన టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి**

20వ డివిజన్ నల్లచెరువుకు చెందిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ కరిముల్లా వైసీపీలో చేరారు. ఆయనకు మంత్రి రజిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు. వైసీపీ సీనియర్ నాయకుడు గ్యాలం రవి ఆధ్వర్యంలో 18వ డివిజన్ నుంచి 30మంది వైసీపీలో చేరారు. పార్టీలో చేరినవారిలో షేక్ అల్లాభక్షు, షేక్ ఫిరోజ్, షేక్ ఆలీ, షేక్ ఖాశీం, వెంకటేశ్వర్లు, షేక్ బాబు, షేక్ మస్తాన్, షేక్ ఖాజా, షేక్ రషీద్, షేక్ సుభాని, షేక్ జార ండ్, షేక్ సాదిక్ తదితరులు ఉన్నారు. జానీభాషా ఆధ్వర్యంలో జనసేన, టిడిపిలకు చెందిన 30మంది వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి మంత్రి రజిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషిచేయాలని కోరారు. బిసి బహుజన ఫ్రంట్ అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు, ఫ్రంట్ గుంటూరు అర్బన్ మహిళా అధ్యక్షురాలు పి. ప్రశాంతి ఆధ్వర్యంలో వందమంది మహిళలు వైసీపీలో చేరారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద బ్రీత్ ఎనలైజర్లు ఏర్పాటుచేయాలి

గుంటూరు కల్చరల్, మే 2, ప్రభాతవార్త : అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మద్యం తాగివచ్చే వారిని గుర్తించేందుకు బ్రీత్ ఎనలైజర్స్‌ని ఏర్పాటు చేయాలని, విపరీతమైన ఎండల కారణంగా పోలింగ్ సమయాన్ని రాత్రి 8గంటల వరకు పొడిగించాలని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఆర్టిసి అధికారి వి. ఎస్. ఎన్. మల్లేశ్వరరావు మాట్లాడుతూ మద్యంతాగి పోలింగ్‌కు రాకూడదన్న ఎన్నికల కమీషన్ ఆదేశాలు ఎక్కడా అమలు కావడం లేదన్నారు. విద్యావేత్త చంద్రయ్య మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనంతగా ఎండలు



ముదిరి పోతున్నాయని, బయటకు రావాలంటే భయపడుతున్న ఈ పరిస్థితుల్లో పోలింగ్‌ను రాత్రి 8గంటల వరకు పొడిగిస్తే అందరూ ఓటింగ్‌కి వస్తారన్నారు. సమావేశంలో విశ్లేషకులు ఆర్. వి. సింగరయ్య, అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తదితరులు ప్రసంగించారు.

## కూచిపూడి నాట్య పతాక స్వర్ణోత్సవ వేడుకలు ప్రారంభం

తెనాలి, మే 2, ప్రభాతవార్త : కూచిపూడి నాట్య పతాక స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ప్రముఖ నర్తకి భాస్కర్ల రంగనాయికి నాట్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేదాంతం వెంకటాచలపతి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం డిసెంబర్‌లో కూచిపూడి గ్రామంలో జరిగే కూచిపూడి నాట్య పతాక స్వర్ణోత్సవ వేడుకలను నేడు తెనాలి నుండి ప్రారంభిస్తున్నట్లు వెంకటాచలపతి ప్రకటించారు. పతాకం యొక్క విశిష్టతను వివరించారు. 1974లో వేదాంతం పార్వతీశం పతాకాన్ని రూపొందించారని, విభిన్న సాంప్రదాయాలు కలిగిన కూచిపూడి నాట్య రీతిలో



అన్ని కలసి మెలసి ఒకటిగా ఈ పతాక నీడలో వసుధైక కుటుంబంగా ఏర్పడాలన్నదే పార్వతీయం ఆశయమని వారి ఆశయాన్ని సిద్దించేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఇందు కోసం కూచిపూడి నృత్య విభాగాలు తమ ఐకమత్యాన్ని చాటుకోవాలన్నారు. ఈ సందర్భంగా వెంకటాచలపతిని తెనాలి నృత్య కళాకారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెనాలి కూచిపూడి నృత్య గురువులు నిర్మలా రమేష్, భాస్కర్ల రంగనాయికి, జంధ్యాల శ్రీరామ, చంద్రమూర్తి, ఎస్. వెంకటలక్ష్మి, చల్లాబాలత్రిపుర సుందరి, వసంతదుర్గ, జ్యోతి, ఆరాధ్యాల కన్నా తదితరులు పాల్గొన్నారు.

# 'పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తుదారులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి'



ఎన్నికల విధులు నిర్వహిస్తూ పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ నిర్ణయించిన ఫెసిలిటేషన్ కేంద్రాల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. రంజిత్‌బాష తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ 85 సంవత్సరాలు దాటిన వృద్దులు, దివ్యాంగులు ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తూ ఓటు హక్కు కల్గిన వారందరికి వారి స్వంత నియోజకవర్గంలోనే ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం కల్పించామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి అర్హులేనన్నారు. ఇందుకొసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో కేటాయించిన తేదీలలో ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు వేయవచ్చునన్నారు. వేమూరు నియోజకవర్గం వారు వేమూరు మండలం వేమూరు గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, రేపల్లె నియోజకవర్గం రేపల్లెలోని రేపల్లె క్రిస్టియన్ కళాశాలలో, బాపట్ల నియోజకవర్గం వారు యాదవపాలెం, సత్యనారాయణ పురం మున్సిపల్ హైస్కూల్‌లో, పర్చూరు నియోజకవర్గం సెంయింట్‌ఫ్రానిసస్ డి స్కేల్స్ హైస్కూల్ నాగులపాలెం, గ్రామం పర్చూరులో, అద్దంకి నియోజవర్గానికి చెందిన వారు శ్రీ ప్రకాశం గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్ పక్కన అద్దంకిలో, చీరాల నియోజకవర్గానికి చెందిన వారు యార్లగడ్డ అక్కమాంబ, మహిళా కళాశాల మున్సిపల్ కార్యాలయం దగ్గర చీరాలలో ఓటు హక్కును వినియోగించుకోవచ్చున్నారు. బాపట్ల జిల్లాలో ఎన్నికల విదులు నిర్వహిస్తూ ఇతర జిల్లాలో ఓటు హక్కు కల్గిన ఉన్న వారందరూ మే 7,8 తేదిన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఉదయం 9 నుంచి సాయిత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చున్నారు. 85 సంవత్సరాలు దాటిన వృద్దులు, దివ్యాంగులు ఈ నెల 4వతేది నుంచి 10 తేది వరకు ఇంటి వద్దనే ఓటు వేసే విధానం చేపట్టామన్నారు. పారదర్శకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని బరిలో ఉన్న అబ్యర్థులు లేదా వారి నియమించుకున్న ఏజెంట్లు హాజరై పరిశీలించవచ్చునని ఆయన తెలిపారు.

## 'యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి'

బాపట్ల, మే2, ప్రభాతవార్త: బాపట్ల నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనలో దృష్టి సారిస్తానని బిజేపి, జనసేన, టిడిపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్ధి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. కర్లపాలెం మండల పరిదిలోని కప్పలవారిపాలెం, శీలంవారిపాలెం, సమ్మెటవారిపాలెం, పెరలి గ్రామాలలో బుధవారం ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని మాజి శాసన సభ్యులు చీరాల గోవర్ధనరెడ్డితో కలిసి నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వేగేశనకు మహిళలు, యువత, గ్రామస్దులు హారతులతో విజయతిలకం దిద్దితూ వెల్లిన ప్రతి చోటా ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ



సూపర్ సిక్స్ పధకాల ద్వారా మహిళా సాధికారతే ధ్యేయంగా మహాశక్తి పేరిట టిడిపి ప్రభుత్వం మహిళాభివృద్ధికి చెపట్టబోయే కార్యచరణ గురించి వివరించారు. స్థానిక సమస్యలైన తాగునీరు, సాగునీరు, వీదిలైట్లు, పంట కాలువల నిర్వహాణ, మురుగు కాలువల ప్రక్షాళన వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తమ దగ్గర అన్ని ప్రణాళికలు సిద్దంగా ఉన్నాయన్నారు. ప్రతి పేదింటి పిల్లలు ఉన్నత చదువులు చదివి సమాజంలో ఉన్నత స్థానాలల్లో ఉండాలనే సంకల్పంతో ఇంటో ఎంతమంది చదువుకున్నా ప్రతి ఒక్కరికి సంవత్సరానికి పదహేను వేలరూపాయలు అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేలా చంద్రన్న అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. అదే విధంగా వృద్దులకు ప్రతి నెలా నాలుగువేల రూపాయలు ఫింక్షన్ రైతులకు ఆర్దిక సాయంగా సంవత్సరానికి రూ. 20వేల రూపాయలు, దివ్యాంగులకు రూ. 6వేల రూపాయలు ఇచ్చివారిలో ఆత్మస్తైర్యం నింపి ఆర్దికంగా అదుకోనున్నారన్నారు. ఈ నెల 13వ తేదిని జరుగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్ధిగా తనను, ఎంపి అభ్యర్ధిగా కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని ఆయన కోరారు. మాజి శాసన సభ్యులు, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల జీవితాలు బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు ఆద్వర్యంలో ఎర్పడిన సంకీర్ణప్రభుత్వంతోనే సాద్యమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమస్వయ కర్త నామన వెంకట శివన్నారాయణ, ఎంపి అభ్యర్ధి తెన్నేటి కృష్ణప్రసాద్ సతీమణి శీరీష, టిడిపి. జనసేన, బిజేపి పార్టీ ల నాయకులు, కార్యకర్తలు, తదితరలు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో పేదలందరికీ ఇళ్లు చారిత్రక ఘట్టం

గుంటూరు క్రైమ్, మే 2, ప్రభాతవార్త : పేదలందరికీ ఉచితంగా ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ నిర్మాణాలు అనేది గొప్ప చరిత్ర అని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి, వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజినీ తెలిపారు. 39వ డివిజన్ మారుతీనగర్ నుంచి గురువారం మనతో మన రజినమ్మ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఎన్నికల



సమయంలో జగనన్న పేదలందరికి ఉచితంగా ఇళ్ళు నిర్మించి ఇస్తామని చెప్పారని తెలిపారు. ఆ మేరకు అధికారంలోనికి రాగానే ప్రతిమాట పల్లు పోకుండా నెరవేర్చారని తెలిపారు. ఏకంగా 32.5లక్షల మందికి ఉచితంగా ఇళ్ళ స్థలాలు ఇచ్చి, వారందరికీ ఇళ్ళు నిర్మించి ఇస్తున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాలపై సర్వహక్కులు కల్పిస్తూ కన్వేయన్స్ డీడ్స్, రిజిస్ట్రేషన్ చేసి మరీ ఇచ్చిన ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, కన్వీనర్లు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'ఎస్సీలకు ద్రోహం చేసిన జగన్'

తెనాలి, మే 2, ప్రభాతవార్త : అధికారమే పరమావధిగా రాష్ట్రంలోని ప్రతి సమస్య మీద అబద్దపు హామీలు ఇచ్చి 2019లో అధికారంలోకి వచ్చాక ఎస్సీలకు ఏ ముఖ్యమంత్రి చేయనంత నష్టాన్ని, ద్రోహాన్ని జగన్‌రెడ్డి చేశారని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ పాలేటి మహేశ్వరరావు ఆరోపించారు. గురువారం స్వర్ణయిన్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మహేశ్వరరావు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు నేను ఉన్నాను, నేను విన్నాను అంటూ మడమ తిప్పను, మాటతప్పను అంటూ ప్రగ్భాలు పలికిన ముఖ్యమంత్రి జగన్ ఓటేసిన ప్రజల నమ్మకాన్ని ఓమ్ము చేసి ఐదేళ్ళ తన పాలనలో విశ్వాస ఘాతుకానికి పాల్పడ్డారని ఆరోపించారు. విలువలు, విశ్వసనీయతతో కూడిన రాజకీయాలు చేస్తానని చెప్పిన జగన్ విధ్వంస పూరిత, కక్ష పూరిత



రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారని ఆరోపించారు. ప్రతి పల్లెకు వెళ్ళి దళితవాడల్లో తనదైన విధానంతో ప్రజలను ఆకట్టుకుని అధికారంలోకి వచ్చి జగన్ ఎస్సీలు ఏం పాపం చేశారని, వారిని ఇబ్బందులకు గురి చేశాడని ప్రశ్నించారు. గుద్దుల మీద గుద్దులు, పిడుగుద్దులు గుద్దటం మొదలు పెట్టాడని జగన్ గెలుపుకు అత్యంత కీలక పాత్ర పోషించిన ఎస్సీలకు గతంలో ఏ ముఖ్యమంత్రి చేయనంత నష్టాన్ని జగన్మోహనరెడ్డి చేశారని ఆరోపించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కన్న కలలకు తూట్లు పొడుస్తూ దళితవాడలను గంజాయి కేంద్రాలుగా మార్చిన దళిత ద్రోహి జగన్ అని ఆరోపించారు. దళితులకు ఉన్న 27 పథకాలను నిర్వీర్యం చేసి వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధిని 50సంవత్సరాలు వెనక్కి నెట్టేసిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని, గతంలో ఉన్న దళితుల పథకాల పేర్లను అవిరద్దు చేసిన విధానాన్ని వివరించారు. నా ఎస్సీలు, ఎస్టీలు, నా మైనార్టీలు, నా బిసిలు అంటూ వారిపైన ధమనఖాండ కొనసాగించిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలప జరిగిన దాడుల్లో జగన్ ప్రభుత్వం ఆల్‌టైమ్ రికార్డుతో ఎవరికి అందనంత వేగంతో దూసుకుపోతుందని ఆరోపించారు. గత ఐదేళ్ళ పాలనలో రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలపైన జరిగిన అరాచకాలను, అఘాయ్యితాలను విశ్లేషించారు. జగన్‌రెడి అబద్దపు హామీలను అర్ధం చేసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే వారెవరో తెలుసుకుని వెనుకబడిన వర్గాలందరూ వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సమతాసైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ జియాజి ఫణీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'హరిహర వీరమల్లు' ఫస్ట్‌పార్ట్ టీజర్



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ తొలి సారిగా 'హరిహర వీరమల్లు' అనే పీరియాడికల్ యాక్షన్ అడ్వెంచర్ సినిమాలో నటిస్తున్నారు. మెగా సూర్యప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఎఎం రత్నం అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు. 17వ శతాబ్దంలో పేదల పక్షాన పోరాడిన ఒక యోధుడి కథగా రూపొందుతున్న ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం కోసం నిర్మాతలు ప్రత్యేకంగా చార్మినార్, ఎర్రకోట , మచిలీ పట్నం ఓడరేవు వంటి భారీ సెట్‌లను అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో ఎక్కడా రాజీపడ కుండా నిర్మించారు.. వీరమల్లుగా వెండితెరపై పవన్ సాహసాలను చూడటం కోసం అభిమానులు, సినీప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈచిత్రం రెండు భాగాలుగా రానుందని ప్రకటిస్తూ మొదటి భాగం నుంచి టీజర్‌ను విడుదల చేశారు. హరిహర వీరమల్లు పార్ట్-1 ,స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది.. పేదలు

దోపిడీకి గురవుతూ, ధనవంతులు మరింత అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో..న్యాయంకోసం యుద్ధం చేసే ఒంటరి యోధుడుగా పవన్ కళ్యాణ్ పోషిస్తున్న హరిహర వీరమల్లు పాత్రను టీజర్‌లో చూపించారు. నిధి అగర్వాల్, బాబీడియోల్, సునీల్, నోరాఫతేహి తదితరులు నటిస్తున్నారు. ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



## అదిరిపోయే సంగీతం విజువల్స్.

అదిరిపోయే సంగీతం.. మెస్మరైజ్ చేసే విజువల్స్.. హైక్లాస్ మేకింగ్, ఊరమాస్ స్టెప్పులు.. క్లాప్ కొట్టించే ఐకాన్ స్టార్.. ఇలా ఒకటేమిటి.. పుష్ప.పుష్ప.. పుష్పరాజ్.. నవ్వు గడ్డం అట్టా సవరిస్తుంటే.. దేశం దద్దరిల్లే.. ఈ పాట వింటుంటే అందరికీ గూజ్‌బంప్స్, ఇక ఐకాన్ స్టార్ అభిమానుల సంబంరం గురించి ప్రత్యేకంగా చెప్పా ల్సిన పనిలేదు.. ఎస్.. ఎంతో ఎదురుస్తున్న పుష్ప2 ది రూల్‌లోని తొలి లిరికల్ సాంగ్ వీడియోకు వస్తున్న అప్లాజ్ అది.. చంద్రబోస్ లిరిక్స్ అందించిన ఈ పాట హైమాసివ్‌గా పూర్తి కమర్షి యల్ సాంగ్‌గా నిలిచింది.. తెలుగుతోపాటు హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషల్లో కూడా విడుదల చేశారు.. తాజాగా ఈ పాటతో ఐకాన్‌స్టార్ అభిమానులు, పుష్ప ప్రేమికులు సంబరాల్లో ఉన్నారు. ఈఏడాది ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈచిత్రాన్ని వరల్డ్‌వైడ్‌గా మేకర్స్ విడుదల చేస్తున్నారు.

# సరికొత్త అనుభూతి.. 'పడమటి కొండల్లో'



శ్రీదేవి క్రియేషన్స్ బ్యానర్‌పై విన్విత ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణ ద్వారా జయకృష్ణ దురుగడ్డ నిర్మాతగా 'పడమటి కొండల్లో' చిత్ర నిర్మాణం జరిగింది. ఈసినిమాకు దర్శకత్వం వహించిన నరేష్ పెంట, సంగీతం కూడ అందించారు. హీరో ఫస్ట్‌లుక్ పోస్టర్ ఇటీవల సాయి ధరమ్‌తేజ్ విడుదల చేశారు.. ఇపుడు హీరోయిన్ యశస్వి శ్రీనివాస్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఆమె ఈచిత్రంలో విభిన్నమైన పాత్రలో కన్పించబోతున్నారు. కాగా శ్రావ్యరెడ్డి ఎర్రరంగు చీరలో జుట్టు విరబోసుకుని చేతిలో కత్తిపట్టుకున్న కాళీమాతగా ఉన్న లుక్ అంచనాలను పెంచేసింది.. ఈచిత్రంతో సరికొత్త ఎక్స్‌పీరియన్స్‌ను ప్రేక్షకులు పొందు తారని మేకర్స్ తెలిపారు.



న్యూ ఫొటో లుక్: జరీన్ ఖాన్

# థియేటర్స్‌లో చూద్దాం.. హాయిగా నవ్వుకుందాం: హీరో అడివి శేష్



అల్లరి నరేష్ తాజాచిత్రం ఆఒక్కటీ అడక్కు.. ఈచిత్రం ఈనెల 3న విడుదల కానుంది .మల్లి అంకం దర్శకుడు.. చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌లో రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది.. ప్రముఖ హీరో అడివి శేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అల్లరి నరేష్ మాట్లాడుతూ, తాను ఈ స్టేజ్‌లో ఇన్ని సంవత్సరాలు పరిశ్రమలో ఉన్నానంటే కారణం మా నాన్నగారు ఆయన ఉన్నన్ని రోజులు నాతో సినిమాలు చేసి హిట్లు ఇచ్చి , నన్ను సక్సెస్ ఫుల్‌యాక్టర్‌ను చేశారన్నారు. అడివి శేష్ మాట్లాడుతూ ఈచిత్రం మంచి విజయం సాధించాలని అందరూ థియేటర్లలో సినిమా చూద్దామని హాయిగా నవ్వుకుందామని అన్నారు .హీరోయిన్ ఫారియా అబ్దుల్లా, సహనిర్మాత భరత్, దర్శకుడు మల్లి అంకం, రచయిత, దర్శకుడు బివిఎస్ రవి, చిత్ర నిర్మాత రాజీవ్, జామి లివర్, దర్శకుడు విజయ్ కనకమేడల, విజయ్ బిన్నీ, దేవా కట్టా, అబ్బూరి రవి మాట్లాడారు.

# 'నవీన్ చంద్రకు దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ అవార్డు



ఇంపాక్ట్ స్టార్ నవీన్ చంద్ర మరో అద్భుతమైన ఘనత సాధించారు. ఈ ఏడాది దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఉత్తమ నటుడిగాఅవార్డు అందుకున్నారు. మంత్ ఆఫ్‌మధు సినిమా లోని ఆయన అద్భుతమైన నటనకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. భారతీయ సినిమాచరిత్రలో దిగ్గజాలైన దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ పేరిట అందజేసే ఈ అవార్డు అందుకోవటం నవీన్ అందుకోవటం అభినందనీయమని పలువురు ఏర్కొన్నారు.. 2001 లో అందాల రాక్షసి సినిమాతో హీరోగాఎంట్రీ ఇచ్చిన నవీన్ ఆ తర్వాత కంటెంట్ లో బలం ఉన్నకథలనే ఎంచుకుంటూ వస్తున్నారు... ప్రస్తుతం గేమ్ ఛేంజర్ సినిమాతోపాటు పలు చిత్రాల్లో నటిస్తున్నారు.

**కామెడీ కింగ్ 'అల్లరి' నరేష్ తాజా చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసినిమాను చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఇందులో ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది.. అల్లరి నరేష్ చాలా గ్యాప్ తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్‌టైనర్ కావటంతో ఈసినిమాపై ఆసక్తి పెరిగింది. మే 3న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో హీరో 'అల్లరి' నరేష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**



## ప్రేక్షకుల అభిరుచి కూడా మారింది

**మీ ఫాదర్ క్లాసిక్ 'ఆ ఒక్కటీ అడక్కు' టైటిల్ పెట్టటం ఎలా అన్పించింది?**

కచ్చితంగా బరువుగా ఉంటుంది.. ఆ సినిమాకూ, ఈసినిమాకు పోలిక పెడతారేమో అని కాస్త ఒత్తిడిగా అన్పించింది.అయితే ఆసినిమాకు ఈసినిమాకు ఎలాంటి సంబంధం లేదు. రకరకాల పేర్లు అనుకున్నపుడు ఒక సందర్భంలో సడన్‌గా ఆ ఒక్కటీ అడక్కు.. వచ్చిం ది. నిజానికి ఈ టైటిల్ యాప్ట్... హీరోకి ఏజ్ బార్ అయి నప్పటికీ పెళ్లి కాదు.. అందరూ తనను పెళ్లిఎపుడు.. పప్పన్నం ఎపుడు పెడుతున్నావ్.అంటేచిరాకుతో చెప్పే డైలాగ్ 'ఆ ఒక్కటీ అడక్కు'.

**మళ్లీ కామెడీ సబ్జెక్టు చేయటానికి కారణం?**

అన్నీ సమాంతరంగా చేయాలనే ఆలోచనతోనే ఉన్నాను. నాంది., మారేడుమిల్లి ,ఉగ్రం.. నా సామిరంగా.. దేనికవే భిన్నమైన చిత్రాలు.. కామెడీకథలు బాగా నచ్చితేనే చేయాలని భావించాను.. ప్రేక్షకుల అభిరుచి కూడా మారింది. కథలో కామెడీ ఉంటేనే ప్రేక్షకులు ఆస్వాదిస్తారు ఇలాంటి సమయంలోమల్లిగారు ఈ కథతో వచ్చారు. నాకు నచ్చింది. పెళ్లి చుట్టూ జరుగుతున్న కోట్ల వ్యాపారాన్ని వినోదాత్మకంగా చూపిస్తూనే మంచి సందేశంఉంటుంది.

**కామెడీ, మెసేజ్‌ను ఎలా బ్యాలెన్స్ చేశారు?**

సినిమా ఆద్యంతం నవ్వులు పంచినప్పటికీ చివర్లో ఏదో మంచి సందేశం ఉండాలి. కితకితలు కామెడీ సినిమానే.కానీ అందులో చూపించిన ఇన్నర్ బ్యూటీ సందేశం ప్రేక్షకులకు అద్భుతంగా కనెక్ట్ అయ్యింది.. నాన్నగారి సినిమాల్లో కూడ అంతర్లీనంగా మంచి సందేశం ఉంటుంది. ఈసినిమాలో చూపించేసందేశం కూడా ప్రేక్షకులను కదిలించేలా ఉంటుంది.

**చాలా రోజుల తర్వాత కామెడీ చేయటం ఎలా అన్పించింది?**

కామెడీ చేసి నవ్వించటం చాలాకష్టం.. ఈ మధ్య కొంచెం ఫైట్లు చేసి బెండు తీరిపోయింది (నవ్వుతూ), మళ్లీ కామెడీ చేయటం చాలా హ్యాపీగా ఉంది.. మళ్లీ కామెడీ సినిమా చేయటం హోమ్‌గ్రౌండ్లఓ ఆడినట్టుగా ఉంది. కామెడీకి గతంలో కంటే ఆదరణ పెరిగింది.

**దర్శకత్వం ఎపుడు చేస్తారు?**

ప్రస్తుతం నా దృష్టి నటనపైనే ఉంది. దర్శకత్వం చేసే ఆలోచనలు ప్రస్తుతానికి లేవు. అందరూ 'సుడిగాడు-2' కోసం అడుగుతున్నారు. ఓ ఐడియా వచ్చింది. అది రాస్తున్నా.

**ఏ హీరోలతో కలిసి పనిచేయాలని ఉంది?**

వెంకటేష్‌గారితో కలిసి పనిచేయాలని ఉంది.. ఆయనకామెడీ టైమింగ్ అద్భుతం.. ఆయన నేను కలిసి ఫుల్‌లెంగ్త్ కామెడీ సినిమా చేస్తే బావుంటుందని భావిస్తున్నాను..అందరి హీరోలతో చేయాలని అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్‌గారితో ఒక్క సీన్ అయిన షేర్ చేసుకోవాలని ఉంటుంది.

**కొత్తగా చేస్తున్న సినిమాలు?**

బచ్చల మల్లి షూటింగ్ జరుగుతోంది.రెండు ప్రాజెక్టులు కమిట్ అయ్యాను. త్వరలోనే చెబుతా.

# 'ఆరంభం' మూవీ ట్రైలర్ లాంచ్


మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలకపాత్రల్లో నటించిన చిత్రం ఆరంభం.. ఈసినిమాను ఏవీటి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అభిషేక్ వీటి నిర్మించారు. అజయ్ నాగ్.వి దర్శకత్వం వహించారు.ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'ఆరంభం' సినిమా మే 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. తాజాగా ఈసినిమా ట్రైలర్ విడుదల



కార్యక్రమాన్ని హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు.. నిర్మాత అభిషేక్ మాట్లాడుతూ, ఈచిత్రం అందరికీ తప్పకుండా నచ్చేలా ఉంటుందన్నారు.. టీజర్‌ను విడుదల చేసిన నాగచైతన్య గారికి థాంక్స్ అని అన్నారు. మంచి కంటెంట్ ఉన్న సినిమాలకు ఆదరణ దక్కుతున్న రోజులివి అని, ఆరంభం కూడా సక్సెస్‌అవుతుందనే నమ్ముతున్నామనిచెప్పారు. కార్యక్రమంలో నటి సురభి ప్రభావతి, అభిషేక్ బోడెపల్లి, రవీంద్ర విజయ్, దర్శకుడు అజయ్ నాగ్, హీరో మోహన్ భగత్, లిరిసిస్ట్ శ్రీకాంత్, ఆదిత్య తివారీ, ప్రీతమ్ గాయత్రి, సంగీత దర్శకుడు సింజిత్ యెర్రమిల్లి తదితరులు మాట్లాడారు.

# కురులకు ఉల్లి నూనె !

పని ఒత్తిడి, వాతావరణ కాలుష్యం కారణంగా చాలామందికి చిన్న వయసులోనే వివిధ రకాల జుట్టు సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని దూరం చేసుకునేందుకు మార్కెట్లో దొరికే వివిధ రకాల హెయిర్ కేర్ ఉత్పత్తులు, నూనెలను ఆశ్రయిస్తున్నారు. కానీ, ఇలాంటి ఉత్పత్తులను ఇంట్లోనే సహజసిద్ధంగా చేసుకోవచ్చు. ఈ ఉల్లి నూనె అలాంటిదే!



**కావాల్సినవి :...** 1. కొబ్బరినూనె-అరకప్పు, కరివేపాకు-15 నుంచి 20 రెబ్బలు, మెంతులు-టేబుల్ స్పూన్, ఉల్లిపాయ- (సన్నగా తరుక్కోవాలి),

**తయారీ :** పైన చెప్పిన పదార్థాలన్నీ ఓ మందపాటి పాత్రలో తీసుకుని మీడియం మంటపై అరగంట పాటు మరగనివ్వాలి.

ఆ తర్వాత మిశ్రమాన్ని చల్లారనిచ్చి వడకట్టాలి. ఈ నూనెను బాటిల్‌లో నింపి మీకు కావాల్సినప్పుడు ఉపయోగించచ్చు.

**ప్రయోజనాలివే !....**

- ★ కరివేపాకులో పుష్కలంగా ఉంటే యాంటీ ఆక్సిడెంట్లు జుట్టుకు కావాల్సిన తేమను అందించి సహజమైన మాయిశ్చరైజర్‌లా పనిచేస్తాయి. ఇందులోని ప్రొటీన్లు జుట్టుకు పట్టుత్వాన్ని అందిస్తాయి.
- ★. వాతావరణ కాలుష్య ప్రభావం కురులపై పడకుండా కొబ్బరి నూనె రక్షణ కలిగిస్తుంది. కుదుళ్లకు బలాన్ని అందించి జుట్టు చివర్లు చిట్లిపోకుండా కాపాడుతుంది.
- ★ మెంతుల్లో ఉండే ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్.. చుండ్రు సమస్యను తగ్గిస్తుంది.
- ★ ఇక ఉల్లిపాయ జుట్టు రాలడాన్ని అరికట్టి ఒత్తుగా పెరిగేలా చేస్తుంది. □

# బిగుతు దుస్తులతో సమస్యా?



బిగుతుగా ఉండే దుస్తులు చక్కని ఆకృతి నిస్తాయని మనం ఇష్టపడతాం కానీ.. వాటితో అనారోగ్యాలూ ఎక్కువే అంటున్నాయి తాజా అధ్యయనాలు.. బిగుతైన జీన్స్, ఒంటికి అంటిపెట్టుకున్నట్టుండే లెగ్గింగ్స్, ఊపిరాడనివ్వని బ్రా, మచ్చలు పడేలా కట్టే పెట్టీకోట్ నాడాల విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దని చెబుతున్నారు నిపుణులు. ఉదాహరణకి కొంతమంది చీర కట్టేటప్పుడు పెట్టీకోట్ బిగుతుగా ఉండాలని నాడా లేదా బొందుని గట్టిలాగి ముడి వేస్తారు. అలా ఏళ్ల తరబడి చేసేనత నడుము చుట్టూ నాడా తాఉకూ మచ్చలు నల్లగా కనిపిస్తాయి. పైగా చర్మం బాగా రాపిడికి గురవుతుంది. ఈ పరిస్థితి దీర్ఘకాలం కొనసాగితే తీవ్రమైన చర్మ సమస్యలు వస్తాయని అరుదుగా క్యాన్సర్ కణాలు కూడా ఉత్పన్నం కావొచ్చని ఢిల్లీకి చెందిన వైద్య నిపుణులు చెబుతున్నారు. కేవలం ఆడవాళ్లలోనే కాదు. బిగుతుడా ఉండే జీన్స్‌ని కొన్నేళ్లపాటు వేసుకొనే మగవాళ్లలోనూ ఈ సమస్య ఉన్నట్టు గుర్తించాయి.□

# సీల్ వేసేయండి..

కవర్‌లో మిగిలిన ఆకుకూరలనో, బ్రెడ్‌లాంటివాటినో ఉంచాలంటే పైన ముడివేస్తాం. అది తిరిగి తీసేటప్పుడు ఇబ్బంది అలా కాదని వదిలేస్తే గాలి చొరబడి పదార్థాలు పాడవుతాయి. మరెలా? ఇదిగో ఈ పరికరంతో సీల్ వేసేయండి. దీనిని అమర్చుకోవడం తేలిక. టేప్‌తో సీల్ వేయడం ఇంకా తేలిక. గాలి తగిలి పదార్థాలు పాడవకుండా ఉంటాయి. పోర్టబుల్ హ్యాండీటేప్ సీలింగ్ అంటే నెట్‌లో దొరుకుంది.□

# సత్య స్వరూపం



కాలం కలిసిరాని సమయంలో నలుడు తనవల్ల అర్ధాంగి దమయంతికి కష్టాలు కలగకూడదనుకున్నాడు. ఆమెని విడిచి దూరంగా వెళ్లాడు. అడవిలో దుఃఖిస్తూ చెట్టు కింద కూర్చోగా అతని శరీరంలోంచి ఒక ఆకారం వచ్చి తాను ఆదిలక్ష్మినంది. నలుడు మౌనం వహించడంతో ఆ రూపం మాయమైంది. అతన్నుంచి మరో రూపం వచ్చి ధైర్యలక్ష్మినంది. నలుడు మాట్లాడలేదు. అదీ గాల్లో కలిసి పోయింది. ఈసారి మరో రూపం బయటికొచ్చి విజయలక్ష్మినంది. నలుడు ఏమీ బదుల్వీలేదు. అది కూడా మాయమైంది. ఈ సారి విద్యాలక్ష్మి వచ్చింది. నలుడు కిమ్మనలేదు. తర్వాత గజలక్ష్మి, సంతానలక్ష్మి, ధనలక్ష్మి ఇలా అష్టలక్ష్ములు తననుంచే వచ్చి అదృశ్యమైనా నలుడు బాధపడలేదు. ఈసారి అతని నుంచి గాలి పొరలాంటి రూపం వెలువడి నీలో ఉండే సత్యరూపాన్ని మాయ మవుతున్నాను అంది. ఈ సారి నలుడు కన్నీరు పెడుతూ అష్టలక్ష్ములు లేకున్నా బాధపడను. కానీ నాలోని సత్య స్వరూపం వెళ్లిపోతే ఇక నేను బతికీ ప్రయోజనం లేదు. జీవచనచవంతో సమానం. ఓ సత్యమా! నాలోనే జీవిస్తూ నాతోనే అంతమవ్వు. అంతకుమించి మరేం కోరను అని వేడుకున్నాడు. అప్పుడు సత్యస్వరూపం అతనిలో చేరింది. వెంటనే అష్టలక్ష్ములు ప్రత్యక్షమై సత్యం ఉన్నచోటే తాము ఉంటామన్నాయి. సత్య స్వరూపం అంత గొప్పది. □



# సవాళ్లు దాటి చదువుల్లో మెరిసి

పేదరికం వెనక్కి లాగాలనుకుంది.. సామాజిక రుగ్మతలు శాసించాలనుకున్నాయి. అయినా ఈ యువతుల పట్టుదల చెదరలేదు. సంకల్పం సడలిపోలేదు. తమ జీవితాలు బాగుండాలంటే చదువే మార్గం అనుకున్నారు. అడుగడుగునా ఎదురైన సవాళ్లను దాటి మేటిగా నిలిచారు. తెలుగు రాష్ట్రాల ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన పేదింటి అమ్మాయిలు.

**అడవి బిడ్డ ఫస్టు ర్యాంకుతో...**

సాధించాలన్న పట్టుదల ఉంటే చాలు .. శ్రమే ఆయుధమవుతుంది. లక్ష్యం చేరువవుతుంది.



అంజలి

ఇందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూరారం గ్రామానికి చెందిన బానోతు అంజలి చక్కటి ఉదాహరణ కష్టపడి చదివిన ఈ గిరిజన యువతి ఎంపిసి విభాగంలో తెలంగాణలో మొదటి స్థానం అందుకుంది. మారుమూల అటవీ ప్రాంతం మాది. పేదరికంలో పుట్టి పెరిగాను. మా ప్రాంతంలో నా వయసు పిల్లల్లో చాలామంది కుటుంబానికి ఆసరాగా ఉండేదుకు కూలి పనులకు వెళ్తుంటారు. నిరుపేదల జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటే' అని నాన్న నరసింహారావు భావన. నేనూ అన్నయ్య బాగా చదువుకోవాలని భావించేవారాయన. అమ్మానాన్నలు కుటుంబాన్ని పోషించడానికి రెక్కలు ముక్కలు చేసుకునేవారు. ఆ కష్టాన్ని మాకు తెలియనివ్వకూడదని తాపత్రయ పడేవారు. కానీ, ఎంతైనా కూతుర్ని కదా.. చిన్నప్పుడే ఆ విషయాన్ని అర్థం చేసుకున్నా. బాగా చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడి మా కుటుంబానికి ఆసరాగా నిలవాలనే లక్ష్యం పెట్టుకున్నా. ఐదు వరకూ మా ఊళ్లోని ప్రభుత్వ పాఠశాలలోనే చదివా.. అప్పుడే నా ఆకాంక్షను గుర్తించిన ఇంగ్లిష్ టీచర్ యుగంధర్.. మహాత్మా జ్యోతిబా ఫులే బ్యాక్‌వర్డ క్లాసెస్ వెల్ఫేర్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష రాయించారు. భద్రాచలంలో సీటు రావటంతో పదోతరగతి వరకూ అక్కడ చదువుకున్నా. టెన్త్‌లో 9.8 జిపిఎ సాధించా. ప్రతిభ కలిగిన విద్యార్థులకు డిఆర్‌డిఎ కార్పొరేట్ కళాశాలలో ఉచిత ప్రవేశం కల్పిస్తుందని తెలిసి దరఖాస్తు చేసుకున్నా. అలా ఖమ్మంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఎంపిసిలో మొదటి ఏడాది పరీక్షల్లో 470కి 466 మార్కులు సాధించా. ఒక్క మార్కుతో స్టేట్ ర్యాంకుని కోల్పోవడంతో నాన్న బాధపడ్డారు. ఆయన సంతోషం కోసమే ఈ ఏడాది రెట్టింపు శ్రమించి చదివా. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించగలిగా. ఎంపిసి విభాగంలో 1000కి 993 మార్కులు సాధించా. ఈ గెలుపు అమ్మానాన్నలకు నేనిచ్చే బహుమతి ఇప్పుడు వారి కళ్లలో సంతోషం చూస్తే ఎంత బాగుందో.

**చిన్నారి పెళ్లికూతురు నాలుగో ర్యాంకుతో....**

బాలికల విద్యకు చిన్నపాటి తోడ్పాటును అందిస్తే చాలు.. ఉన్నతస్థాయిలో రాణిస్తారనేందుకు నిదర్శనమే ఈ చిన్నారి పెళ్లికూతురు. ఐసిడిఎస్, చైల్డ్‌లైన్ 1098 సహకారంతో బాల్య వివాహం నుంచి తప్పించుకున్న బానోతు కుసుమ కుమారి ఇప్పుడు ఇంటర్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించి శభాష్ అనిపించుకుంటోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమల పల్లెమాది. ఆడపిల్లలంటే చిన్న చూపు ఉన్న సమాజంలో పుట్టిపెరిగా. అది అర్థమయ్యాక బాగా చదువుకుని నా కాళ్లమీద నేను నిబడాలనుకున్నా. కష్టపడి చదివి, మంచి మార్కులూ తెచ్చుకునేదాన్ని. అయితే, కుటుంబ పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు నా ఆశలకు అడ్డు పడ్డాయి. పద్నాలుగేళ్లకే నాకు పెళ్లి చేయడానికి ఇంట్లో వాళ్లు నిర్ణయించేశారు. కానీ, నా మనసు మాత్రం.. అందుకు ఒప్పుకోలేదు. ఎలాగైనా ఈ గండం నుంచి బయటపడాలనుకున్నా. చైల్డ్‌లైన్ 1098కు ఫిర్యాదు చేశా. సమాచారం తెలుసుకున్న ఐసిడిఎస్,



కుసుమ

చైల్డ్‌లైన్ సభ్యులు ఆ పెళ్లిని ఆపేశారు. నేను బాగా చదువుకుని నర్సుని అవ్వాలనుకుంటున్నా అని వారికి చెప్పడంతో మణుగూరులోని చిల్డ్రన్స్ హోమ్‌కు పంపించారు. ఆపై ములకలపల్లి కస్తూర్బా గాంధీ బలికా విద్యాసంస్థ (కెజిబివి)ల్లో చేర్పించారు. వేసవి సెలవుల్లో సిడబ్ల్యుసి ఆధ్వర్యంలోని చిల్డ్రన్స్‌హోమ్‌లో, పని దినాల్లో కళాశాల హాస్టల్‌లో ఉంటూ ఇంటర్ పూర్తిచేశా. ఇంటర్ మొదటి ఏడాది ఎంపిహెచ్‌డబ్ల్యూ (మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్) చదివా. కెజిబివి కళాశాలల పరిధిలో రాష్ట్రస్థాయిలో నిలిచా. ఈ గెలుపు బాల్యవివాహాలు చేయాలనుకునే తల్లిదండ్రుల ఆలోచనల్లో మార్పునీ, ఆడపిల్లల్లో చైతన్యాన్నీ తీసుకురావాలని కోరుకుంటున్నా. □


# వేసవిలో అందానికి..

ఎండవేడి ఆరోగ్యం పైనే కాదు. చర్మ సౌందర్యంపైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. అందుకే ఈ కాలంలో అందాన్ని సంరక్షించుకోవడానికి ఈ మూడు చిట్కాల్ని ప్రయత్నించండి.



- ✦ గుప్పెడు వేపాకుల్ని స్నానం చేసే నీటిలో వేయండి. ఓ గంట తర్వాత ఆ నీటితో తలస్నానం చేస్తే చుండ్రు సమస్య తగ్గడంతో పాటు ఆ నీళ్ల ముఖంపై ఏర్పడిన బ్లాక్‌హెడ్స్ సమస్యను దూరం చేస్తాయి.
- ✦ వేసవిలో మధ్యాహ్నం పూట నిద్ర రావడం, అలసిపోయినట్లుగా అనిపించడం, వేడి చెమట వల్ల చిరాగ్గా అనిపించడం సహజం. మరి వీటి నుంచి బయటపడాలంటే భోజనంలో పెరుగు లేదా మజ్జిగను తప్పకుండా తీసుకోవాలి. అలాగే ఈ పదార్థాల్ని తీసుకోవడం వల్ల చర్మం తేమగా మారడంతో పాటు ఈ కాలంలో వేధించే పిగ్మెంటేషన్, ట్యాన్.. సమస్యలకూ పరిష్కారం దొరుకుతుంది.





- ✦ ఈ కాలంలో ఎండ వేడి వల్ల ఒళ్లంతా చెమటలు పట్టి చెమట వాసన వస్తుంటుంది. మరి, ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే. శుభ్రపరిచిన వట్టివేర్లను తాగే నీటిలో వేసి అరగంట పాటు నానబెట్టుకోవాలి. ఆపై ఆ వేర్లను తొలగించి ఆ నీటిని తాగితే సరిపోతుంది. ఇక ఈ చిట్కా వల్ల చర్మం నవయవ్వనంగా మారుతుంది. □




## మానుకోటలో 'త్రిముఖ' పోటీ

- -కాంగ్రెస్ నుంచి బలరాంనాయక్
- -బీఆర్ఎస్ బరిలో సిట్టింగ్ ఎంపీ కవిత
- -బీజేపీలో చేరి టిక్కెట్ పొందిన సీతారాం
- -ఎవరు గెలిచినా రెండవ సారి ఎంపీనే
- -ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు కూడా కాంగ్రెస్ ఖాతాలోనే
- -ఈ సారి ఎన్నికల్లో ఎదురీదుతున్న కవిత

భద్రాచలం/మహబూబాబాద్, ప్రభాతవార్త : మహబూబాబాద్ ఎస్టీ రిజర్వ్ పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ నుంచి పోరిక బలరాంనాయక్, బీఆర్ఎస్ నుంచి మాలోత్ కవిత, బీజేపీ నుంచి అజ్మీరా సీతారాం నాయక్ బరిలో నిలిచారు. ఈ ముగ్గురు కూడా ఇదే నియోజకవర్గంలో ఒక సారి ఎంపీగా పనిచేసిన వారే. దీంతో ఇక్కడ ఎవరు గెలిచినా రెండవ సారి ఎంపీగా పనిచేసిన వారు అవుతారు. వీరి మధ్యనే ఈ పార్లమెంట్ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఇది ఎస్టీ పార్లమెంట్ నియోజకవర్గంగా ఉంది. ఖమ్మం జిల్లాలో కొంతభాగం, వరంగల్ జిల్లాలో కొంత భాగం. ఈపార్లమెంట్ నియోజకవర్గం ఉంది. విభజనకు ముందు ఇల్లందు ఖమ్మం లోక్‌సభలో, భద్రాచలం, పినపాక, భద్రాచలం పార్లమెంట్ నియోజకవర్గంలో ఉంది. కానీ అనంతరం ఈ 3 అసెంబ్లీ నియోజకవర్గాల తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా 4 అసెంబ్లీ నియోజకవర్గాలతో మహ బూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంగా ఉంది. ఈ 7అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఒక్కటి తప్పా (నర్సంపేట) అన్ని ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గాలే కావడం గమనార్హం. నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గం మాత్రమే జనరల్‌గా ఉంది. మహబూబాబాద్ పార్లమెంట్ 2024 ఎన్నికల బరిలో కాంగ్రెస్ తరుపున బలరాంనాయక్ ఉన్నారు. 15వ లోక్ సభ ఎంపీగా బలరాంనాయక్ గెలిచారు. 2009 నుంచి 14 వరకు ఎంపీగా పనిచేశారు. ఈ ఎన్నికల్లో బలరాంనాయక్ 3,94,447 ఓట్లు సాధించగా, మహాకూటమి తరుపున సీపీఐ అభ్యర్థి కుంజా శ్రీను 3,25,490 ఓట్లు పొందారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి డీ.టీ.నాయక్ 1,45,299 ఓట్లు సాధించారు. 2009 పార్లమెంట్ ఎన్నికల్లో బలరాంనాయక్ 68,957 ఓట్ల మెజార్టీ సాధించారు. బలరాం నాయక్‌ది ములుగు జిల్లా మదనపల్లి గ్రామం. ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి బీఏ చదివారు. 2009లో రాజకీయాల్లోకి రాకముందు పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేశారు. 2009 మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీగా పోటీ చేసి గెలుపొంది అనంతరం కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. గత 2 ఎన్నికల్లో బలరాంనాయక్ పోటీ చేసినప్పటికి ఓటమి పాలయ్యారు. ఈ సారి బలరాంనాయక్ ఆత్మవిశ్వాసంతో బరిలో నిలుస్తు న్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండగా, ఈ అన్ని నియోజక వర్గాల్లో కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే గెలుపొందారు. దీంతో ఈ సారి బలరాంనాయక్ గెలుపు నల్లేరుపై నడకలాగా సాగుతుందన్న ప్రచారం జరుగుతోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ పార్లమెంట్ ఎన్నికల బాధ్యతలు చూస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా మంత్రి సమావేశాలు జరిపారు. బలరాంనాయక్ కూడా ముందు నుంచి ప్రచారం సాగిస్తున్నారు. ప్రస్తుత సిట్టింగ్ ఎంపీగా మాలోత్ కవిత పనిచేస్తున్నారు. ఈ సారి బీఆర్ఎస్ అధిష్టానం మరోమారు కవితకే అవకాశం ఇచ్చింది. దీంతో ఆమె ఎన్నికల బరిలో నిలిచారు. కవిత మాజీ మంత్రి రెడ్యానాయక్ కూతురు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ గ్రామం స్వస్థలం. కాంగ్రెస్ తరుపున ఎన్నికల బరిలో నిలిచి 2009 -2014 మహబూబాబాద్ ఎమ్మెల్యేగా కవిత పనిచేశారు. అజ్మీరా చందులాల్‌పై ఆ ఎన్నికల్లో కవిత విజయం సాధించారు. కవితకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. 2014లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన కవిత అనంతరం తండ్రి రెడ్యానాయక్‌తో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌పై కవిత 1,46,664 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2022 నుంచి మహబూబాబాద్ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఈ సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని ప్రచారం జరిగినప్పటికి బీఆర్ఎస్ అధిష్టానం కవితకు టిక్కెట్ ఇవ్వలేదు. దీంతో ఆమె ఎంపీగానే పోటీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.





అయితే మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని అసెంబ్లీ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పరం కావడంతో కవిత గెలుపు ఈ సారి ప్రశ్నార్థకరంగా మారిందన్న టాక్ నడుస్తోంది. ప్రచారంలో కూడా కవిత వెనుకంజలో ఉన్నట్లు తెలు స్తోంది. అయితే ఓట్ల రూపంలో తనకు అనుకూలంగా ఉంటుందని ఆమె గెలుపుపై ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్‌ది వరంగల్ జిల్లా. మల్లెపల్లి గ్రామం. ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాకతీయ యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో అకాడమిక్ సెక్షన్‌లో విధులు నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆయన ప్రత్యేక పాత్ర పోషించారు. 2014లో బీఆర్ఎస్ తరుపున బరిలో నిలిచిన సీతారాంనాయక్ మహబూబా బాద్ ఎంపీగా గెలుపొందారు. 16వ పార్ల మెంట్ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌పై 34,992 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇటీవల వరకు ఆయన బీఆర్ఎస్ లోనే కొనసాగినప్పటికి పార్టీలో సముచిత స్థానం లభించలేదని, తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆ పార్టీ తరుపున ఎంపీ టిక్కెట్‌ను రెండవ సారి కూడా ఆశించినపప్పటికి అది సాధ్యం కాలేదు. దీంతో ఆయన బీజేపీ తీర్థం పుచ్చుకుని ఆ పార్టీ తరుపున ఎంపీ బరిలో నిలిచారు. బీజేపీ పథకాలే తనను గెలిస్తాయని, మోడీ ఆశీస్సులు మెండుగా ఉన్నాయని ఆయన ఆత్మవిశ్వా సంతో ఉన్నారు.



## ధర్మవరంలో కమలనాథులు నెగ్గేనా?

- చేనేతలు ఎటువైపు
- వైసీపీ అభ్యర్థితో బిజెపి అభ్యర్థి పోటీ

(ప్రభాతవార్త బ్యూరో / అనంతపురం)

దక్షిణ భారతదేశంలోనే పట్టుచీరలకు ప్రసిద్ధిగాంచిన ధర్మవరం నియోజకవర్గంలో ప్రస్తుతం రాజకీయాలు హీట్ పుట్టిస్తున్నాయి. ధర్మవరం పట్టణంలోని చేనేత ఓటర్ల, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు కీలక ఓటర్లుగా ఉన్నారు. వీరు ఎటువైపు మొగ్గు చూపుతారు అన్నది చర్చనీయాంశంగా ఉంది. ధర్మవరం స్థానానికి వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బిజెపి తరుపున బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ పోటీ చేస్తున్నారు. పొత్తులో భాగంగా కమలం గుర్తుతో బిజెపి అభ్యర్థి బరిలో దిగడంతో టిడిపి, జనసేన సానుభూతిపరుల ఓట్లు ఏ మేరకు బదలాయింపు జరుగుతాయన్నది చర్చనీయాంశంగా మారింది. ధర్మవరం స్థానం నుంచి టిడిపి తరుపున బరిలో దిగాలని ఆ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, బిజెపి తరపున బరిలో దిగాలని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తీవ్రంగా ప్రయత్నించారు. టిడిపి, జనసేన, బిజెపి పొత్తులో భాగంగా ధర్మవరం స్థానాన్ని బిజెపికి కేటాయించడంతో మాజీ ఎమ్మెల్యే గోనుగుట్ల సూర్యనారాయణకు టికెట్ దక్కినట్లేనని అందరూ భావించారు. ఆర్థికంగా సంపన్నుడు కావడం, బిజెపి, టిడిపి పెద్దలతో సత్సంబంధాలు ఉండటంతో గోనుగుంట్ల సూర్యనారాయణకు టికెట్ పెట్టడం ఖాయమని గోనుగుంట్ల మద్దతు దారులు ఆశించారు. అయితే ఊహించని విధంగా బిజెపి జాతీయ కార్యదర్శిగా ఉంటూ అనంతపురం లేదా హిందూపురం లోక్ సభ స్థానానికి పోటీ చేయాలని గట్టిగా ప్రయత్నం చేసిన సత్యకుమార్‌కు ధర్మవరం అసెంబ్లీ బిజెపి టికెట్ దక్కడంతో గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు షాక్‌కు గురయ్యారు. ఎమ్మెల్యే బాలకృష్ణ, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ద్వారా తన ప్రత్యర్థులు వ్యూహాత్మకంగా చక్రం తిప్పడం వల్లనే తనకు టికెట్ దక్కలేదని గోనుగుంట్ల సూర్యనారాయణ ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం తీవ్ర అసంతృప్తితో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, ఆయన ప్రధాన వర్గీయులు అసంతృప్తితో ఉన్నారు.

ఇకపోతే ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రత్యేకంగా బిజెపి అభ్యర్థి సత్యకుమార్‌గెలుపుకోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాలలో ఒకరోజు అక్కడ, ఒకరోజు ఇక్కడ పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కేంద్రంలో ప్రధానిమోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తమకు అనుకూల అంశాలని సత్యకుమార్ భావిస్తున్నారు. బిసి కార్డు తమకు అనుకూలంగా పని చేస్తుందని బిజెపి వర్గీయులు ఆశలు పెట్టుకున్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, సిట్టింగ్ ఎమ్మెల్యేపై ఉన్న ఆరోపణలు కూడా తమకు కలిసి వస్తాయని బిజెపి అభ్యర్థి సత్యకుమార్ అంచనా వేస్తున్నారు. వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తమను గెలిపిస్తాయని భావిస్తున్నారు. నియోజకవర్గం లో చేనేతలు, రైతులు తమకు అనుకూలంగా ఉన్నారని వైసీపీ వారు చెబు తున్నారు. వైఎస్.కుటుంబం అంటే పడిచచ్చే అభిమానులు నియోజకవర్గంలో ఎందరో ఉన్నారని, వైఎస్.జగన్‌ను సీఎంగా చూడాలని, అందుకే పరిస్థితులు తమకు అనుకూలంగా ఉన్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి అంచనా వేస్తున్నట్లు సమాచారం. టిడిపి, బిజెపి కూటమిలో అంతర్గత విభేదాలు, నేతల మధ్య అసంతృప్తి సెగలు తమకు అనుకూలమని కేతిరెడ్డి వర్గీయులు ధీమాతో ఉన్నారు. ఈ పరిస్థితిలో ఓటర్ దేవుళ్ల వైసీపీ వైపు మొగ్గు చూపుతారా లేక బిజెపి వైపు మొగ్గు చూపుతారా అన్నది వేచి చూడాల్సిందే.





ధర్మవరం నియోజకవర్గంలో ధర్మవరం మున్సిపాలిటీతోపాటు ధర్మవరం రూరల్, ముదిగుబ్బ, బత్తలపల్లి, తాడిమర్రి మ ండలాలు ఉన్నాయి. 2014 ఎ న్నికల్లో ధర్మవరం స్థానం నుంచి టిడిపి అభ్యర్థి గోనుగుంట్ల సూర్యనారాయణ వైసిపి అబ్భయర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై 14,211 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో ఇదే స్థానం నుంచి వైసీపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, టిడిపి అభ్యర్థి గోనుగుట్ల సూర్యనారాయణపై 15,666 ఓట్ల మెజార్టీతో గెలు పొందారు. ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్కయర్తి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బిజెపి తరపున సత్యకుమార్ పోటీ చేస్తూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ధర్మవరం నియోజకవర్గంలో 290 పోలింగ్ స్టేషన్‌లు ఉంటే 86 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. నియోజక వర్గంలో 2,45,758 మంది ఓటర్లు ఉన్నారు. పురుష ఓటర్లు 1,21,764 మంది మహిళా ఓటర్లు 1,23,974 మంది ఇతరులు 20 మంది ఉన్నారు.

## రాజంపేటలో గెలుపెవరిదో..

(ప్రభాతవార్త / రాజంపేట అర్బన్)

రాజంపేటలో ఏ పార్టీ గెలిస్తే రాష్ట్రంలో ఆ పార్టీనే అధికారం లోకి రావడం ఏమిటనుకుంటున్నారా? ఇది అక్షరాల నిజం. దశాబ్దాలుగా రాజం పేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో గెలుపు ప్రతి పార్టీ సెంటిమెంట్‌గాతీసుకొంటోంది. విలక్షణ ఓటర్లకు రాజంపేట సెగ్మెంట్ కేరాఫ్‌గా మారింది. రాయల సీమలో వైసీపీ సత్తా చాటినా 2014 ఎన్నికల్లో ఇక్కడ తెలుగుదేశం పార్టీ గెలిచింది. అందుకే విలక్షణ ఓటర్లకు వర్గ రాజకీయాలకు ఈ నియోజకవర్గం పెట్టింది పేరు. సామాజిక సమీకరణల నేపథ్యంలోనే ప్రధాన రాజకీయ పక్షాలు ఇక్కడ అభ్యర్థులను ఎంపిక చేయడం పరిపాటిగా జరుగుతోంది. సామాజిక సమీకరణలను కాదని ఇక్కడ అభ్య ర్థులను ఎంపిక చేసేందుకు అధినేతలు సాహసించడం లేదంటే రాజంపేట సెగ్మెంట్‌లో సామాజిక ప్రభావం ఎంత బలంగా ఉంటుం దో అర్థం చేసుకోవచ్చు. ఫ్యాక్షన్ రాజకీయాలు రాయలసీమలో క్రియా శీలకంగా ఉన్నప్పుడు కూడ రాజంపేటలో పాగా వేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వంటి ఉద్దండులకు కూడ అర్థం కానీ అసెంబ్లీ సెగ్మెంట్ ఇది. అందుకే రాజంపేట రూటే వేరు. ఉమ్మడి కడపజిల్లాలో రాజంపేట సెగ్మెంట్‌కు ప్రత్యేకత ఉంది. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో ఉన్న ఈ నియోజకవర్గం రెడ్డి, బలిజ సామాజిక వర్గాల అభ్యర్థులు ఇక్కడ ఢీ అంటే ఢీ అంటారు. ఇప్పటి వరకు 16సార్లు ఎన్నికలు జరిగితే 10సార్లు రెడ్డి సామాజికవర్గం అభ్యర్థులు విజయం సాధించగా 6సార్లు బలిజ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు గెలుపొందారు. ఎక్కువ సార్లు ప్రధాన రాజకీయ పక్షాల నుంచి రెడ్డి, బలిజ అభ్యర్థులు ఢీ కొన్నారు. 1952లో మొదటి సారి జరిగిన ద్విశాసన సభ ఎన్నికల లో పంజెం నరసింహారెడ్డి సీపీఐ అభ్యర్థిగా గెలుపొంది రికార్డు సృష్టించారు. 1955లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోతురాజు పార్థసారధి గెలుపొందారు. 1962లో స్వతంత్ర్య పార్టీ అభ్యర్థిగా కొండూరు మారారెడ్డి విజయభేరి మోగించి ప్రధాన రాజకీయ పక్షాల రాజకీయ ఆధిపత్యానికి చెక్ పెట్టి వర్గ రాజకీయాలను క్రియాశీలకం చేశారు. ఆ తర్వాత 1967లో స్వతంత్ర్య అభ్యర్థిగా, 1972లో స్వతంత్ర్య పార్టీ అభ్యర్థిగా వరసుగా రెండుసార్లు బండారు రత్నసభాపతి విజయ దుంధుభీ మోగిం చారు. 1978, 1983లో కొండూరు ప్రభావతమ్మ రెండుసార్లు వరుసగా గెలుపొందారు. 1985లో మరల రత్న సభాపతి తెలుగుదేశం అభ్యర్థిగా విజయం సాధించారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా మదన్‌మోహన్ రెడ్డి పోటీ చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొండూరు ప్రభావతమ్మపై విజయం సాధించారు. 1994, 1999లో ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా సేవా కార్యక్రమా లతో, కాంగ్రెస్ వర్గ రాజకీయాల నేపథ్యంలో ఊహించని రీతిలో టీడీపీ అభ్యర్థిగా పసుపులేటి బ్రహ్మయ్య విజయదుందుభీ మోగించి మొదటి ప్రయత్నంలోనే మంత్రి పదవి చేజిక్కించుకున్నారు. 2004లో మరళ వైఎస్ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సునామీలో కొండూరు ప్రభావతమ్మ భారీ ఆధిక్యత తో గెలుపొందారు. 2009 ఎన్నికల్లోనూ 2012 ఉప ఎన్నికల్లోనూ యువ నాయకుడుగా ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి శాసనసభ్యులు అయ్యారు. 2014, 2019 ఎన్నికల్లో రాజంపేట రాజకీయా ల్లో మేడా మల్లికార్జున రెడ్డి కొత్త ఒరవడి సృష్టించి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తాజాగా ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి స్థానంలో అధిష్టానం ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డికి టికెట్ ఇచ్చిది. టీడీపీ పార్టీ రాజంపేట ఎంపీ అభ్యర్థిగా మొదట ప్రకటించిన మాజీ ఎంపీ పాలకొండ్రాయుడు కుమారుడు సుగవాసి బాలసుబ్రమణ్యంను ఊహించనీ రీతిలో పొత్తులో భాగంగా ఎంపీ స్థానం బీజేపికి కేటా యించడంతో టీడీపీ అధినాయకత్వం రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా బరిలోకి దించడం జరిగింది. దీంతో వైసీపీ అభ్యర్థి అమర్‌నాథ్ రెడ్డి, టిడిపి అభ్యర్థి బాలసుబ్రమణ్యం మధ్య సంకుల సమరం జరుగుతోంది. సీపీఐ అభ్యర్థిగా విశ్వనాథ నాయక్ బరిలో ఉన్నారు. అయితే వైసీపీ టీడీపీ మధ్యే నువ్వా నేనా అన్నట్లు పోటీ కన్పిస్తోంది. కాగా వైసీపీలో ఎమ్మెల్యే మేడా వర్గం టీడీపీకి మద్దతు పలుకు తుండడంతో పోటీ రసవత్తరంగా మారింది. వైసీపీ ఓటు బ్యాంకుకు ఆ పార్టీ నుంచి టీడీపీలో చేరి మద్దతు ఇవ్వడం ఈ ఎన్ని కల్లో ప్రాధాన్యత సంతరించు కుంది. మరోవైపు వైసీపీ కోసం ఎమ్మెల్యే మేడా సోదరుడు, రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ రెడ్డి మాత్రం వైసీపీ అభ్యర్థి అమర్‌నాథ్ రెడ్డి గెలుపుకోసం సర్వశక్తులు ఒడ్డి పోరాడుతున్నారు. వైసీపీకి ప్రధానంగా రాజంపేట నందలూరు మండలాల్లో లభించే మెజార్టీ బట్టే విజయావ కశాలు ఆధారపడి ఉంటాయి. టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న బాలసుబ్రమణ్యంకు సుండుపల్లె, వీరబల్లె మండలాల్లో ఆధిక్యతపై టీడీపీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఏదిఏమైనా ప్రధాన రాజకీయ పక్షాల అంచనాలు వారికి ఎలా ఉన్నా రాజంపేటలో పోటీమాత్రం హోరాహోరీగా కనిపిస్తోంది.







## పోరాటాల పురిటిగడ్డ 'రేపల్లె'

(ప్రభాతవార్త / రేపల్లె)

పోరాటాల పోతుగడ్డ రేపల్లె నియోజకవర్గం.. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టులు పోరాటం వలన శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. అనేక భూ పోరాటాలు జరిగాయి. ఒకప్పటి రేవుపల్లి కాలక్రమేణా రేపల్లెగా మారింది. కృష్ణానది పరివాహక ప్రాంతం కావటంతో ఈ ప్రాంతంలో పంటలు సస్యశ్యామలంగా పండుతాయి. సముద్రం తీరం అధికంగా ఉండటంతో మత్స్యకారులు ఈ ప్రాంతంలో మత్స్య సంపదను సాధించేందుకు సముద్రంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఆక్వా కల్చర్ అధికంగా విస్తరించి ఉంది. ఇతర దేశాలకు ఆక్వా ఉత్పత్తులు ఎగుమతులు అవుతుంటాయి. నిజాంపట్నం మండలం ఆక్వాపార్కును వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం ఏర్పాటు చేయటం జరిగింది. ఫిషింగ్‌యార్డు నిర్మాణం కొనసాగుతుంది. రేపల్లె నియోజకవర్గంలో 1972లో ఎడం చెన్నయ్య కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి ఘన విజయం సాధించారు. 1978లో సిపియం పార్టీ తరపున కొరటాల సత్యనారాయణ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో 1983లో ఎడ్ల వెంకట్రావు విజయం సాధించి 1985లో టిడిపి పార్టీ తరపున ఎడ్ల వెంకట్రావు పోటీ చేసి గెలుపొందారు 1989లో కాంగ్రెస్‌పార్టీ తరపున అంబటి రాంబాబు పోటీచేసి గెలుపొందారు. 1994లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఉమ్మనేని వెంకట సుబ్బయ్య పోటీచేసి గెలుపొందారు. 2004లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో దేవినేని మల్లిఖార్జునరావు విజయం సాధించారు. 2009లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మోపిదేవి వెంకటరమణారావు విజయం సాధించారు. 2014-19లో టిడిపి అభ్యర్థిగా అనగాని సత్యప్రసాద్ రెండు పర్యాయాలు విజయం సాధించారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటికే 14 నామినేషన్లు దాఖలై పోటీలో ఉన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అనగాని సత్య ప్రసాద్, వైసిపి అభ్యర్థిగా డాక్టర్ఈవూరి గణేష్, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా మోపిదేవి శ్రీనివాసరావులు పోటీలో ఉండి గెలుపు నాదే అంటూ ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో 2,25,706మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1,10,740, స్త్రీలు 1,14,940 మంది, ట్రాన్స్‌జెండర్ 20మంది ఓటర్లు ఉన్నారు. రేపల్లె నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉన్నాయి. రేపల్లె, చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం మండలాలు ఉన్నాయి. రేపల్లె మండలంలో 28 పంచాయితీలు, నగరం మండలంలో26 పంచాయితీలు, చెరుకుపల్లిమండలంలో 16 పంచాయితీలు, నిజాంపట్నం మండలంలో 15 పంచాయితీలు ఉన్నాయి. నియోజకవర్గం మొత్తం 85పంచాయితీలుండగా హామ్లెట్ విలేజ్‌లతో కలిపి 127 గ్రామాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో కుల రాజకీయం అధికంగా కొనసాగుతుంది. 2024 మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ గౌడ సామాజిక వర్గం, వైయస్ఆర్‌సిపి అభ్యర్థి ఈవూరి గణేష్ గౌడ సామాజిక వర్గం కాగా, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మోపిదేవి శ్రీనివాసరావు కాపు వర్గానికి చెందినవారు. ఈ ప్రాంతంలో గౌడ సామాజికవర్గం 42వేలు ఉండగా, కాపు సామాజిక వర్గం 40వేల ఓటర్లు ఉన్నారు. ఆయా సామాజిక వర్గాల వారు వారిని తమ వైపు తిప్పుకొని గెలుపు కోసం నానా తంటాలు పడు తున్నారు. అవసరమైతే ఆర్థికంగా బలోపేతం చేయటానికి కూడా వెనకాడని పరిస్థితి. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న మోపిదేవి శ్రీనివాసరావు 1989 నుండి కాంగ్రెస్‌పార్టీ అభిమానిగా పనిచేస్తూ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశారు. 2014లో పీసిసి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీచేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చేతిలో ఓటమి చెందారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసినవారిలో అత్యధిక ఓట్లు సాధించిన వారిలో రెండువారిగా ఉన్నారు. రెండవసారి తన అదృష్టాన్ని పరీక్షించేందుకు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల టిక్కెట్ కేటాయించటంతో పోటీలో నిలిచారు. రేపల్లె నియోజకవర్గంలో ఈ ముగ్గురు మధ్య త్రిముఖ పోటీ కొనసాగనుంది.







## సీమాంధ్రకు సింహద్వారం జగ్గయ్యపేట

(ప్రభాతవార్త / జగ్గయ్యపేట)

తెలంగాణ నుండి ఆంధ్రాలోనికి హైవే 65 ద్వారా ప్రవేశించే రోడ్డు మార్గంలో సీమాంధ్రకు సింహద్వారంగా వున్న 'జగ్గయ్యపేట' ఉమ్మడి కృష్ణాజిల్లా రాజకీయాలను సైతం ప్రభావితంచేసే ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలోని ప్రతిష్టాత్మక నియోజక వర్గంగా గుర్తింపు పొందింది. ఎన్‌టిఆర్, గుంటూరు,సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు సరిహద్దుగావున్న ఈ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలు (నేటి 2024ఎన్నికలసమరంలో) ప్రధానంగా తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల మధ్యే రసవత్తరంగా జరగనున్నాయి. 1946 వరకు ఏలూరు కార్మిక నియోజకర్గంలో అంతర్భాగంగా ఉన్న జగ్గయ్యపేట స్వాతంత్ర్యానంతరం 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో నియోజకవర్గంగా రూపు దిద్దుకుంది. సిపిఐ నుండి పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఒకసారి, టిడిపి నుండి నెట్టెం రఘురామ్ హ్యాట్రిక్ విజయాలతో మూడ్లుసార్లు, కాంగ్రెస్ నుండి రెండు సార్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ నుండి ఒకసారి సామినేని ఉదయ భాను గెలిచారు. తెలుగుదేశంపార్టీ నుండి శ్రీరాంరాజగోపాల్ (తాతయ్య) రెండు సార్లు విజయం సాధించారు. మొదట్లో నందిగామ కేంద్రంగావున్న ఈ నియోజక వర్గానికి జగ్గయ్య పేటకు చెందిన సిపిఐ నాయకుడు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు తొలి ఎమ్మెల్యేగా గెలిచారు. 1955లో జరిగిన నియోజకవర్గాల పునర్వవస్థీకరణలో కంచికచర్ల నియోజకవర్గ అంతర్భాగం అయ్యింది. అక్కడి నుండి కూడా పిల్లలమర్రి గెలిచారు. 1962 వరకు పిల్లలమర్రి 60శాతం ఓట్లతో గెలిచి శాసనసభ్యునిగా పనిచేశారు. అసెంబ్లీలో ప్రతిభావంతమైన ప్రసంగాలతో ప్రతిపక్షనేతగా కీర్తిగడించారు. 1962లోనే కంచికచర్ల నియోజకవర్గాన్ని రద్దుపర్చి జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని ఏర్పాటుచేశారు. అప్పుడు ఎస్‌టి కేటగిరిలో గాలేటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి సిపిఐ అభ్యర్థి పొన్నం కోటేశ్వరరావుపై 46 శాతం ఓట్లతో 1,090 స్వల్ప ఓట్ల తేడాతో గెలిచారు. 1967లో రేపాల బుచ్చిరామయ్యశ్రేష్టి కాంగ్రెస్ నుండి పోటీచేసి 13,074 ఓట్ల మెజార్టీతో గెలిచారు. 1972లో ఇందిరాగాంధీ జమిందారి వ్యవస్థపై కొరఢా ఝుళిపించి బూర్జువాలకు పార్టీ టిక్కెట్లు ఇవ్వమని నిరాకరించారు. అప్పటి వరకు పార్టీ టిక్కెట్లు వస్తుందని ఆశించిన ముక్త్యాల జమిందారు రాజా వాసిరెడ్డి ప్రసాద్ ఇండిపెండెంట్‌గా సైకిల్ గుర్తుతో పోటీచేసి రికార్డు సృష్టిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి శ్రేష్టిపై 56 శాతం ఓట్లతో 13,261 మెజార్టీతో గెలిచారు. తదనంతరం ప్రసాద్ హఠాన్మరణం పొందటంతో ఆయన సతీమణి రాజ్యలక్ష్మీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి పోటీచేసి జనసంఘ్ అభ్యర్థి కొమరగిరి కృష్ణమోహనరావుపై గెలిచారు. ఎమర్జెన్సీ అనంతరం జరిగిన ఎన్నికల్లో 1978లో కాంగ్రెస్ అభ్యర్థి బొద్దులూరి రామారావు 42 శాతం ఓట్లతో కృష్ణమోహనరావుపై గెలుపొందారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భవించాక 1983లో అక్కినేని లోకేశ్వరరావు కాంగ్రెస్ అభ్యర్థి బొద్దులూరి రామారావుపై విజయం సాధించారు. 1985లో వచ్చిన మధ్యంతర ఎన్నికల నుండి 1989, 1994 ఎన్నికల్లో వరుస విజయాలతో టిడిపి అభ్యర్థి నెట్టెం రఘురామ హ్యాట్రిక్ సాధించారు. 1999,తిరిగి 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌అభ్యర్థి సామినేని ఉదయ భాను నెట్టెం రఘురామ్‌ను పరాజితుల్ని చేస్తూ వరుస విజయాలు నమోదుచేశారు. 1999లో 7,491 ఓట్లు, 2004లో 11,694 ఓట్లు ఆధిక్యంతో ఉదయభాను గెలుపొందారు. హ్యాట్రిక్ విజయంతో గతంలో హవా కొనసాగించిన తెలుగుదేశం పార్టీ దశాబ్దంపాటు ఇక్కడ శాసనసభ్యుని స్థానంకోల్పోయి కేడర్‌ను కాపాడుకోడాన్కి తంటాలుపడింది. చివరికి పార్టీఅభ్యర్థిని మార్చుతూ నెట్టెం రఘురామ్ కొత్త పంథాలో చేసిన వ్యూహం ఫలించింది. 2009 ఎన్నికల్లో దాదాపు 9,678 వేల ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి ఉదయభానుపై దేశం అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ విజయం సాధించారు. డాక్టర్ వైఎస్ఆర్ మరణాంతరం జరిగిన అనూహ్య మార్పులతో కాంగ్రెస్‌పార్టీ నుండి విడిపోయి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో ఆవిర్భవించిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకత్వ బాధ్యతలు స్వీకరించిన సామినేని ఉదయభాను టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ పై 2014లో కూడా తలపడి కేవలం 1,846 ఓట్ల తేడాతో పరాజయం పొందారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి సామినేని ఉదయభానుకు 87,965 ఓట్లు రాగా శ్రీరాం రాజగోపాల్‌కు 83,187 ఓట్లు వచ్చాయి. ఉదయభాను 4,778 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2024లో జరుగుతున్న ఈనాటి ఎన్నికల్లో కూడా తిరిగి వీరే ప్రధాన ప్రత్యర్థులుగా రెండు ప్రధాన పార్టీలు వీరిని అభ్యర్థులుగా ప్రకటించాయి. కాపు సామాజికవర్గానికి చెందిన సామినేని ఉదయభాను ఇంత వరకు ఐదుసార్లు అసెంబ్లీకి పోటీచేసి మూడు సార్లు విజయం సాధించారు.



# ‘నిప్పులు’ కురిపించిన ‘సూర్యుడు’

## - పేటలో 47 డిగ్రీలకు చేరుకున్న ఉష్ణోగ్రత -వడగాలి, ఉక్కపోతలతో తల్లడిల్లిన ప్రజలు

**జగ్గయ్యపేట, మే 2, ప్రభాతవార్త :** తీక్షణమైన సూర్యభానుడి నిప్పు కిరణాల ధాటికి ప్రజా జీవనం కకావికలం అయ్యింది. వేసవి ఎండలు, నమోదవుతున్న ఉష్ణోగ్రతలు భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ పరిసర ప్రాంతాలు గురువారం నిప్పులు చెరిగిన భానుడి ప్రతాపానికి జనం ఉక్కిరిబిక్కిరయ్యారు. పశుపక్షాదులు కూడా తల్లడిల్లిపోయాయి. నిన్నమొన్నటి వరకు 42 నుండి 44 డిగ్రీలుగావున్న ఉష్ణోగ్రత ఒక్కసారిగా గురువారం పెరిగి 47 డిగ్రీలను దాటి నమోదైంది. ఎండవేడిక పట్టణంలోని వీధులన్నీ మధ్యాహ్నం వేళకు నిర్మానుష్యంగా మారాయి. ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. కూలర్లు, ఏసిలు కూడా సరిగా పనిచేయటంలేదని, ఎండవేడిమికి భరించనలవి కాకుండా ఉందని మహిళలు అంటున్నారు. ఉదయం గం.9లు దాటిన తర్వాత బజార్‌లోకి వెళ్ళాలంటేనే భయంగా వుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య సూర్యోదయం తోనే నేరుగా మధ్యాహ్న కాలం వచ్చినట్లు అని పిస్తుందనే చమత్కారాలు వాస్తవంగా జగ్గయ్యపేట ప్రాంతంలో అనుభవంలోకి తెస్తున్నాయి. జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల్లో సిమెంటు రాతి గనులు ఎక్కువగా ఉండటం వలన, ఓపెన్ బ్లాస్టింగ్ మైనింగ్ జరుగుతున్నందున ఉష్ణోగ్రత మరింత హెచ్చుగా ఉంటుందని స్థానికులు అంటున్నారు. పర్యావరణ పరిరక్షణ ఇక్కడి పరిశ్రమలు సక్రమంగా పాటించకపోవటం, మొక్కల పెంపకం, వనసంరక్షణ చర్యలు చేపట్టకపోవటం వైపరిత్యాలకు మూలకారకం అవుతున్నాయి. అడవులు సున్నపురాతి గనులు మైనింగ్ కేంద్రాలుగా మారిపోగా సగటు వర్షపాతం కూడా ఇక్కడ నమోదుకావటంలేదు. దీంతో వాతావరణ కాలుష్యం పగటి ఉష్ణోగ్రతలను మరింతగా పెంచుతున్నాయి. కాగా ఎండవేడిమి పెరిగిపోవటంతో శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది. కొబ్బరిబోండా రూ.60 నుండి రూ.70ల వంతున అమ్మకాలవుతున్నాయి. గ్రీష్మ ప్రతాపాన్ని తట్టుకోలేక మహిళలు తప్పని సరిపరిస్థితుల్లో బయటకు రావటాన్కి గొడుగు ఉపయోగిస్తున్నారు. విద్యుత్ సరఫరాలో కూడా ఇటీవల అవాంతరాలు పెరిగిపోయాయి. జగ్గయ్యపేట ప్రాంతంలో అటవీభూములు దాదాపు పది వేల ఎకరాలు ఉన్నప్పటికీ వన సంరక్షణ, అడవుల సంరక్షణ లేకపోవటం వలన పచ్చదనం లోపించింది. ఎకరం కూడా అటవీభూమిలేని పక్క నియోజకవర్గమైన నందిగామలో కంటే కూడా జగ్గయ్యపేటలో ప్రతి ఏడాదీ వర్షపాతం తక్కువగా నమోదవ్వటం గమనార్హం. కాలుష్యంపై ప్రభుత్వ యంత్రాంగాలు ఏనాడు సరైన రీతిలో చర్యలు తీసుకోకపోవటం, పత్రికల్లో వార్తలు వచ్చిన సందర్భాల్లో మాత్రమే వచ్చి అరకొర కేసులు నమోదు చేయటం తప్ప ఇతర చట్టపరమైన చర్యలు తీసుకునే వ్యవస్థ లోపించటం కూడా ఈప్రాంతవాసులకు శాపంగా పరిణమిస్తోంది.



# జగన్ అరాచక పాలనను అంతమొందించాలి: బాలకృష్ణ

**చీపురుపల్లి, మే 2 ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి అచారక పాలన అంతమొందించాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం విజయనగరం జిల్లా చీపురుపల్లిలో జరిగిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దౌర్జన్యాలు, దోపిడీ, స్కాములు అక్రమ కల్తీ మద్యం అమ్మకాలు మైనింగ్ వ్యాపారాలతో కోట్లు గడించుకుంటున్న జగన్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం , అభివృద్ధి పథకాలను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల్లోనికి నెట్టి నాయకులు కోట్లు కొల్లగొట్టుతున్నారని అన్నారు. జగన్మోహనరెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఈ సారి ఎన్నికల్లో బుద్ధి చెప్పకపోతే రాష్ట్రాన్ని విడిచి వెళ్లి పోవాల్సిన పరిస్థితి ప్రతి ఒక్కరికి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన జగన్‌కు ఎన్‌డిఎ కూటమి గెలుపుతోనే సరైన సమాధానం చెప్పాలని అన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యాపథకాన్ని జగన్ విదేశీ విద్యా పథకం పేరుతో మార్చుకున్న ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు రాష్ట్రంలో దళితులకు తీరని అన్యాయం చేసిన జగన్‌కు బుద్ధి చెప్పాలని అన్నారు. మూడు రాజధానులు నవరత్నాలుపేరుతో చేసిన మోసాలను ప్రజలు గమనించారని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో మరో సారి ప్రజలను మోసం చేయడానికి జగన్ ప్రభుత్వం సిద్ధపడుతుందని అన్నారు. కల్తీ మద్యం గంజాయి అమ్మకాలతో యువతను మత్తుకు బానిసను చేశారని బాలకృష్ణ విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాల భూమితో పాఉ సివిల్ సర్వీసులకు ప్రిపేర్ అయ్యే ఉచితంగా కోచింగ్ అందజేస్తామని అన్నారు.విద్యపై సరైన అవగాహన లేని మంత్రి బొత్సకు విద్యా శాఖ మంత్రి ఇవ్వడం దురదృష్టకరమని అన్నారు. ఈ సందర్భంగా టిడిపి అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాల కోసం ఆయన వివరించారు.చీపురుపల్లి ఎంఎల్ఏ అభ్యర్థిగా కిమిడి కళా వెంకటరావు,ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న కలిశెట్టి అప్పలనాయుడులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కిమిడి నాగార్జున, కె.త్రిమూర్తుల రాజు,రౌతు కామునాయుడు,దన్నాన రామచంద్రుడు,జనసేన నాయకులు విసినిగిరి శ్రీనివాసరావు, సబ్బి సోనియా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా మాజీ విప్ గద్దె బాబూరావు తనయుడు అమోఘ్ బాలకృష్ణకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

# కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

## - అవగాహన తరగతుల ప్రారంభోత్సవంలో జ్యుడీషియల్ అకాడమీ ప్రెసిడెంట్ జస్టిస్ ఉపమాక దుర్గాప్రసాద్‌రావు

**అమరావతి, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:** కొత్త క్రిమినల్ చట్టాలపై న్యాయమూర్తులకు అవగాహన తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో బుధవారం ఇక్కడి ఆంధ్రప్రదేవ్ జ్యుడీషియల్ అకాడమీలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి, ఆంధ్రప్రదేశ్ జ్యూడీషియల్ అకాడమీ ప్రెసిడెంట్ జస్టిస్ ఉపమాక దుర్గాప్రసాద్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని నామినేట్ చేయబడిన న్యాయమూర్తులకు స్ఫూర్తి సందేశం అందించారు.. ఈసందర్భంగా జస్టిస్ దుర్గాప్రసాద్‌రావు మాట్లాడుతూ, ఈ ఏడాది జూలై 1 నుంచి కొత్త చట్టాలు అమలులోకి రానున్న రీత్యా చట్టాలపై పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. భారతీయ న్యాయ సంహిత, 2023, భారతీయన్యాయ సురక్షా సంహిత, 2023, భారతీయ సాక్ష్య అధినియం, 2023 చట్టాలను, అందులోని కొన్ని అంశాలను సూక్ష్మంగా ప్రస్తావిస్తూ, న్యాయాధి కారులు కొత్త చట్టాల అమలులో అన్ని రకాలైనటువంటి సందర్భాలను సమయ స్ఫూర్తితో, పరిపూర్ణ పరిజ్ఞానంతో ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందినటువంటి న్యాయాధికారులు తమ సంబంధిత జిల్లాల్లో మిగిలిన న్యాయ మూర్తులకు ఈ చట్టాలపై అవగాహన కలిగించే కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మొదటి రెండు రోజులు అనగా ఈనెల 2,3 తేదీల్లో ఎంపిక చేయబడిన న్యాయమూర్తులు ప్రత్యక్షంగానూ, ఈనెల 4వ తేదీన రాష్ట్రంలోని న్యాయమూర్తులు అందరికీ ప్రత్యక్షంగా మరియు దృశ్యశ్రవణ మాధ్యమాల ద్వారా అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్టు ఎపి జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ ఎ.హరి హరనాధశర్మ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొగన్న న్యాయ మూర్తులు ఇది శుభపరిణా మన్నారు.



అవగాహన తరగతుల్లో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీ ప్రెసిడెంట్ జస్టిస్ ఉపమాక దుర్గా ప్రసాద్‌రావు

# దుర్గమ్మ ఆలయానికి బంగారు తాపడం పనులకు రు.2లక్షల విరాళం

**ఇంద్రకీలాద్రి, మే 2, ప్రభాత‘వార్త’ :** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో వున్న శ్రీ దక్షిణా మూర్తివరులకు గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఇఒ కెఎస్ రామారావు ఈ పూజల్లో పాల్గొన్నారు. పూజ నిర్వహించిన అనంతరం ధూప, దీప, నైవేద్యాలను సమర్పించారు. దుర్గమ్మ ఆలయానికి బంగారు తాపడం పనులు చేయడానికి రు.2లక్షల విరాళాన్ని ఇఒ కెఎస్ రామారావుకు చెక్కు రూపంలో హైదరబాద్‌కు చెందిన భక్తులు జాస్తికిషోర్ గురువారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అందించారు. వేద పండితులు ఆశీర్వచనాలందించారు. దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న నిత్యాన్న దాన విభాగాన్ని ఇఒ కెఎస్ రామారావు గురువారం తనిఖీ చేశారు. అన్న ప్రసాదం లోని భోజనం, వంటకాలనుపరిశీలించారు. అన్న ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులతో ముచ్చటించి అన్నప్రసాదం రుచి, నాణ్యత వివరాలు బాగున్నాయా అని ప్రశ్నించగా భక్తులు రుచిగా వున్నాయన్నారు.

# చంద్రబాబును విమర్శించే అర్హత లక్ష్మీపార్వతికి లేదు

## - కుప్పం ప్రజలకు బాబు దేవుడు.. వైఎస్సార్సీకి డిపాజిట్లు కూడా దక్కవు !!




మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న తెలుగు మహిళ నేతలు

### తెలుగు మహిళానేతలు

**కుప్పం, మే 2 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడును విమర్శించే అర్హత వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శికి లేదని కుప్పం నియోజకవర్గ తెలుగు మహిళ నాయకులు అనసూయ, చంద్రకళ, భాగ్యలక్ష్మి త్రిలోక్, సుగుణమ్మ, వసంతమ్మ, శారదమ్మ తదితరులు పేర్కొన్నారు. గురువారం కుప్పం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సిఎం జగన్‌కు ఊడిగం చేసే లక్ష్మీపార్వతి ఎంత ప్యాకేజ్ తీసుకుని కుప్పం వచ్చి చంద్రబాబుపై విమర్శించారని ప్రశ్నించారు. కుప్పం గురించి లక్ష్మీపార్వతికి ఏమి తెలుసని ప్రశ్నించారు. కుప్పాన్ని అభివృద్ధి చేసింది చంద్రబాబేనని ఆయన ఈ ప్రాంత ప్రజలకు దేవుడు అని పేర్కొన్నారు. దివంగత ఎన్టీఆర్ పంచన చేరి లక్ష్మీపార్వతి ఎన్టీఆర్ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేసిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. కుప్పం వచ్చి మరోమారు చంద్రబాబు గురించి మాట్లాడితే తరిమికొడతామని పేర్కొన్నారు. కుప్పానికి సిఎం జగన్ చేసింది ఏమీ లేదన్నారు. వైఎస్సార్సీ పాలనలో తొలిసారి కుప్పంలో మహిళలపై కేసులు నమోదు చేశారని ఈ కేసులకు తాము భయపడేది లేదని పేర్కొన్నారు. లక్ష్మీపార్వతి రాకతో కుప్పంలో వైఎస్సార్సీకి డిపాజిట్లు గల్లంతవుతాయని వారు పేర్కొన్నారు.

# రైల్వే యూటిఎస్ టిక్కెట్ విక్రయాలపై దూర పరిమితి సడలింపు

**గుంతకల్లు రైల్వే, మే 02 ప్రభాతవార్త** రైల్వే యూటిఎస్ మొబైల్ యాప్ ద్వారా టికెట్‌ల విక్రయాలపై నిబంధనలు సవరిస్తూ రైల్వే శాఖ చర్యలు చేపట్టింది. రైల్వే స్టేషన్‌ప్రాంతాల నుంచి 05 మీటర్లలోపల ఎలాంటి బాహ్యదూరపరిమితి లేకుండా అన్‌రిజర్వ్‌డ్ (జనరల్) టికెట్లను కొనుగోలు చేయడానికి సదుపాయం కల్పించబడింది. భారతీయ రైల్వేలో అన్‌రిజర్వ్‌డ టికెట్లను కొనుగోలు చేసే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందిలోని యూటిఎస్ మొబైల్ అప్లికేషన్ టికెటింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టబడింది. రోజురోజుకూ ప్రయాణికుల నుంచి విశేషమైన ఆదరణ లభిస్తోందనడంలో ఇది ప్రవేశపెట్టినప్పటి నుంచి రైలు వినియోగదారులనుంచి మంచి స్పందన పొందుతూ యాప్‌ని ఉపయోగించే వారి సంఖ్యక్రమంగా పెరుగుతూ వచ్చింది. భారతీయ రైల్వేలు ప్రయాణికుల స్పందనను పరిగణలోని తీసుకొని ఈ యాప్‌ని ప్రయాణికులు మరింతగా ఉపయోగించడంలో ప్రోత్సహించే దిశలో బాగంగా, ప్రస్తుతం ఉన్న దూర పరిమితిని నడలిస్తూ డిజిటల్ కొనుగోలును ప్రోత్సహించడమైంది. ఈ యాప్ ద్వారా అన్‌రిజర్వ్ పేపర్‌లెస్ టికెట్‌లను కొనుగోలు చేయడానికి గతంలో ఉన్న సబర్బన్, నాన్ సబర్బన్ స్టేషన్లకు 20కిమీటర్లు, 50 కిలోమీటర్ల బాహ్య దూర పరిమితి ఎత్తి వేయబడింది. ఇప్పుడు రైలు వినియోగదారులు దర పరిమితి లేకుండా ఎక్కడ నుండైనా టికెట్ల కొనుగోలు చేయవచ్చు. దీని ప్రకారం ప్రస్తుం సబర్బన్,



నాన్-సబర్బన్ స్టేషన్‌ల కోసం రైల్వే ప్రాంగణం నుంచి 05 మీటర్ల అవాల దూరంలో ఉన్న ఏ ప్రదేశం నుండి అయినా పేపర్‌లెస్ అన్‌రిజర్వ్ ప్రయాణం/ప్లాట్‌ఫారమ్/సీజన్ టికెట్‌లను కొనుగోలు చేసుకొనే సదుపాయం అందుబాటులోకి తెచ్చింది. భారతీయ రైల్వే అధిక సంఖ్యలో ప్రయాణికులు అన్‌రిజర్వ్ టికెట్‌లతో ప్రయాణం చేస్తుంటారు. వారికి యూటిఎస్ మొబైల్ యాప్ సదుపాయం అవాంతరాలు లేని రైలు టికెట్‌లను పొందేందుకు మరింత అనుకూలమైన ఎంపిక ద్వారా ఎంతో సౌకర్యాన్ని అందిస్తుంది. ఈ యూటిఎస్ మొబైల్ యాప్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ విండోస్ ఫోన్ వెర్షన్‌లతో కూడిన అన్ని స్మార్ట్ ఫోన్‌లలో పని చేస్తుంది. ఈ యాప్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును, ఈ యాప్ ముఖ్య ప్రయోజనాలు, ప్రయాణికులు బుకింగ్ కౌంటర్ల వద్దక్యూలో నిలబడకుండా వారి మొబైల్ ద్వారా పేపర్‌లెస్ అన్‌రిజర్వ్ టికెట్, ప్లాట్‌ఫారమ్, సీజన్ టికెట్‌లను కొనుగోలు చెయవచ్చు, ఇది కాగిత రహితం గనుక పర్యవరణ అనుకూలమైందికూడా. ఆర్-వాలెట్, సాంప్రదాయవాలెట్లు జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ యూటిఎఫ్ మొబైల్ యాప్‌ని ఉపయోగించడం ద్వారా రైలు వినియోగదారులందరికీ ముఖ్యంగా అన్‌రిజర్వ్ సాధారణ బోగీలలో ప్రయాణించే ప్రయాణికులు దూరపరిమితి నడలింపుతో అధిక ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. ప్రయాణికులు స్టేషన్‌లలో టికెట్‌ల కొనుగోలు కోసం క్యూలలో నిలబడే అవసరం లేకుండా ఏ ప్రదేశం నుంచి అయినా సాధారణ టికెట్ల కొనుగోలు చేయవచ్చునని, మరింత సౌకర్యవంతమైన ప్రయాణం చేయవచ్చునని ఆయన పేర్కొన్నారు.

# జగన్ పాలనలో అడ్డుఅదుపు లేకుండా అక్రమ ఇసుక దందా: రూ.వేలకోట్ల దోపిడీ

## - ఇసుక దందాలో జగన్‌రెడ్డికి రూ.50 వేల కోట్లు - ‘కూటమి’ ప్రభుత్వం రాగానే ఇసుక దందాపై విచారణ జరిపిస్తాం - టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి కొనకళ్ల

**అమరావతి, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ పాలనలో ఇసుక దందాకు అడ్డుఅదపులేకుండా పోయిందని, ఇసుక దోపిడీలో జగన్‌రెడ్డి వేలకోట్లు దండుకున్నారని మాజీఎంపి కొనకళ్ల సత్యనారాయణ విమర్శించారు.. సుప్రీం కోర్టు తీర్పు జగన్ రెడ్డికి చెంపపెట్టు అని అన్నారు. గురువారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు. నేషనల్ ట్రిబునల్ పొల్యూషన్ బోర్డు ట్రిబునల్ అనుమతిలేకుండా అనధికారికంగా 110 మైన్స్, అక్రమంగా 500 మైన్స్‌లో ఇసుక తవ్వకాల దందాకు తెరలేపి వైకాపా నేతలు వేలకోట్లు దండుకున్నారన్నారు.. ఈ ఇసుక దోపిడీపై నేషనల్ గ్రీన్ ట్రిబునల్‌కు నరేంద్రకుమార్ ఫిర్యాదు చేయగా, జెపి వెంచర్ సుప్రీం కోర్టుకు వెళ్లటంతో గుట్టురట్టు అయ్యిందన్నారు. జెపి వెంచర్స్ కాలం అయిపోయినా తవ్వేసి దోచుకున్నారన్నారు.

అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తున్న రీచ్‌లను మూసివేయాలని సుప్రీం కోర్టు ఆదేశించిందని అన్నారు . అనుమతులు ఉన్న రీచ్‌ల్లో సిసి కెమెరాలు పెట్టాలని ఆదేశించిందని కొనకళ్ల చెప్పారు.. ఇప్పటి వరకు అధికారులతో మ్యానేజ్ చేసిన జగన్ నెత్తిపై బండపడినట్టు అయ్యిందన్నారు. రాష్ట్రంలో ‘కూటమి’ ప్రభుత్వం రాగనే ఇసుక దందాపై విచారణ జరిపి తిన్నదంతా కక్కిస్తామని అన్నారు. ఇసుక ధరమూడు రెట్లు పెంచారని, రూ. వెయ్యి ఉన్న ట్రాక్టర్ ఇసుక ధర రూ.3వేలకు చేరిందన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలతో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిందన్నారు. ఈ ఘటనలో 40 మంది మృతిచెందారని, వారి చావులకు కారణం జగన్‌రెడ్డి అని అన్నారు. అక్రమ ఇసుక దందాలో జగన్‌రెడ్డికి రూ50వేలకోట్ల వాటా దక్కిందన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో ముస్లింలకు రక్షణ కరవు

## టిడిపి రాష్ట్ర అధికారి ప్రతినిధి సయ్యద్ రఫీ

**అమరావతి, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి పాలనలో ముస్లింపై దాడులు పెరిగాయి, ముస్లింలకు రక్షణ లేకుండా పోయిందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ విమర్శించారు.. గురువారం పార్టీకేంద్ర కార్యాలయంలో ఆయనమీడియాతో మాట్లాడారు.. జగన్ తన మేనిఫెస్టోలో ముస్లింలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు.. జగన్ పాలనలో ముస్లింలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.. మైనార్టీలు తమ సొంతకాళ్లపై నిలబడేందుకు టిడిపి ప్రభుత్వం పెట్టిన దూకాన్ మకాన్ పథకాన్ని జగన్ ఎత్తేశారన్నారు.. మైనార్టీ కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కూడ ఇవ్వలేదన్నారు. వక్ఫ్‌బోర్డు ముస్లిం మైనార్టీలకు సంబంధించిన ఆస్తులను రీసర్వే చేయించి, పూర్తిస్థాయిలో శాశ్వత ప్రాతిపదికన వాటిని పరిరక్షిస్తూ స్థిర ఆస్తులను డిజిటలైజేషన్ చేసి ఆయా వర్గాలకు ఉపయోగపడేలా ప్రత్యేక ప్రణాళిక చేస్తానని చెప్పారని, కానీ జగన్‌రెడ్డి వాటిని అమలు చేయలేదన్నారు.. వైకాపా నేతలు, ఎమ్మెల్యేలు ముస్లిం ఆస్తులు కైంకర్యం చేస్తుంటే ముస్లీం ఆస్తులను కాపాడే ప్రయత్నంచేయలేదన్నారు.. ముసిం మైనార్టీ చెల్లెమ్మలకు వైఎస్సార్ పెళ్లి కానుక రూ.లక్ష ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకు ఆర్థికసాయం చేస్తానని చెప్పి ఏ ఒక్కరికీ ఒక్క రూపాయి కూడ ఇవ్వలేదన్నారు. ఇమామ్‌లకు ఇళ్లస్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టిస్తానని చెప్పి ఒక్క ఇల్లుకూడా నిర్మించలేదన్నారు.

# 6న వేమగిరిలో విజయ శంఖారావం సభ

## - ప్రధాని మోడీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ రాక - లక్షమంది వస్తారని అంచనా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 2, ప్రభాతవార్త :** ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన రాజమహేంద్రవరం సమీపంలోని వేమగిరి జాతీయ రహదారి పక్కన విజయ శంఖారావం, బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఈ సభలో ప్రధాని నరేంద్ర మోడీ, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొనున్నారు.బిజెపి, తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సుమారు లక్ష మంది వస్తారని అంచనాతో ఏర్పాట్లు చేపడుతున్నారు. గతంలో మహానాడు బహిరంగ సభ జరిగిన ప్రదేశంలోనే ఈ సభ జరగనుంది. ఎలాంటి తుఫాను, గాలి వానలు వచ్చినప్పటికీ చెక్కు చెదరని అధునాతన వేదికను సిద్ధం చేస్తున్నారు. భారీ కేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ముగ్గురు నేతలు వచ్చేందుకు అనువైన హెలీ ప్యాడ్ ప్రదేశాలను గురువారం ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, జిల్లా పి. జగదీష్, ఎఎస్పీలు అనిల్‌కుమార్, రాజ్‌కుమార్ రాజు, జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్‌లు పరిశీలించారు. నాలుగు ప్రదేశాలను హెలీ ప్యాడ్లు కోసం ఐజి సందర్శించారు. తొలుత ఆంధ్రభూమి యూనిట్ వెనుక ఉన్న లేఔట్‌ను పరిశీలించారు. అయితే అక్కడ చెట్లు అధికంగా ఉన్నాయని గుర్తించారు. అలాగే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యకర్తల సమావేశాలు జరిగిన ప్రాంతాన్ని కూడా పరిశీలించారు.అక్కడ చెట్లు లేకపోవడంతో మూడు హెలీ ఫ్యాడ్లు ఏర్పాటుకు అనుకూలంగా ఉందని గుర్తించారు. అలాగే బస్సులు, కార్లు, ఆటోలు, మోటారు సైకిల్లు పార్కింగ్ సంబంధించి పలు ప్రదేశాలను పోలీసు, రెవెన్యూ ఇతర అధికార యంత్రాంగం పరిశీలించారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ కాశీ రాజు, ఈ బహిరంగ సభకు సంబంధించి అధికారులతో



చర్చించారు. ఎంతమంది ప్రజలు వస్తారు, ఎన్ని కార్లు, బస్సులు రావచ్చు అనే విషయాలు ముందు చెబితే అందుకు సంబంధించి ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు చేస్తామని ఐజి అశోక్‌కుమార్ బిజెపి నాయకులకు సూచించారు. ప్రధానమంత్రి వచ్చిన తర్వాత ట్రాఫిక్ నిలిపి వేస్తామని అందువల్ల ముందుగానే ప్రజలు సభా స్థలానికి వచ్చేలా చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ బహిరంగ సభ ఏర్పాటు పరిశీలించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహారావు, జిల్లా పంచాయతీ అధికారి డి.రాంబాబు, సౌత్‌జోన్ డీఎస్పీ అంబికా ప్రసాద్, కడియం సిఐ తులసీదాస్, కడియం, రాజమహేంద్రవరం రూరల్ ఎంపిడీఓలు జి.రాజ్‌మనోజ్, డి.శ్రీనివాసరావు, తహసీల్దార్ రమాదేవి, జిల్లా బిజెపి అధ్యక్షులు బొమ్ముల దత్తు, రూరల్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఆకుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కోసం సిద్ధం పేరిట ఇంటింటికి నవరత్నాలు ప్లస్ ఎన్నికల ప్రణాళిక: సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,మే2,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలందరికి సమ న్యాయం చేస్తూ సీఎం జగన్ నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టోను అందుబాటులోకి తీసుకుని వస్తున్నారని ఏపీ ప్రభుత్వ సలహదారు ,వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.తమ ఎన్నికల ప్రణాళిక అందరికి ఆమోద్యయోగ్యంగా ఉందన్నారు.ఈ మేనిఫెస్టోను తమ ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఇంటింటికి పంపిస్తామన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ,బిజెపి,జనసేన కూటమి మేనిఫెస్టోలో అంశాలు అమలు చేయలేనివని బిజెపి నాయకులే వ్యాఖ్యానిస్తున్నారన్నారు.కూటమి ఎన్నికల ప్రణాళిక విషయంలో టీడీపీ,జనసేన,బిజెపిల మధ్య అభిప్రాయబేధాలున్నారు.తమ నాయకుడు వైయస్ జగన్ ఎంతో బాధ్యతయుతంగా ‘జగన్ కోసం సిద్ధం’ కార్యక్రమం ద్వారా మేనిఫెస్టోనే ఇంటి ఇంటికి పంపిస్తున్నారు.మీరు గమనిస్తే జగన్ మోహన్ రెడ్డి మా మేనిఫెస్టోను అన్ని అధికార ఫాట్ ఫామ్స్ లో బహిరంగంగా పెట్టారు. ఇది ఒక పార్టీగా మన బాధ్యతను గుర్తు చేస్తుంది. అదే విధంగా ‘జగన్ కోసం సిద్ధం’ అనే ప్రచారంతో ప్రతి ఇంటికీ మా మేనిఫెస్టోను అందజేస్తున్నాం, తద్వారా మీ హామీలను నెరవేర్చడంలో మా నిబద్ధత వారికి తెలుసు, సీఎం వైయస్ జగన్ ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోను వైయస్ఆర్‌సీపీ స్టార్ క్యాంపెయినర్లతో కలిసి నేతలు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పాల్గొంటున్నారన్నారు.గత అయిదేళ్ళలోను జగన్ ఇంతే పారదర్శకంగా ఉన్నారన్నారు.తాను అమలు చేసే పథకం పట్ల ప్రజలకు నమ్మకం కలిగించారన్నారు.అందుకే అవినీతి లేని పారదర్శక పాలనను అందించారన్నారు.వాలంటీర్ల ద్వారా పెన్షన్లు ఇంటివద్ద ఇవ్వకుండా చంద్రబాబు తన మద్దతుదారుల ద్వారా న్యాయస్థానాలను,ఈసీకి ఫిర్యాదు చేసి అడ్డుకున్నారన్నారు.ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారు : సిఎం ప్రధాన సలహాదారు అజయ్‌కల్లం

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపై కొందరు అనవసర రాద్ధాంతం సృష్టిస్తున్నారని సీఎం జగన్ ప్రధాన సలహదారులు అజేయ కల్లాం స్పష్టం చేసారు.ఈ చట్టం అమలులోకి రావడానికి ఇంకా ఏడాదికిపైగా సమయం పడుతుందన్నారు.అందులోని న్యాయస్థానం అనుమతి తరువాతనే చట్టం అమలులోకి వస్తుందన్నారు.మీడియాకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపై సమాచార పత్రాన్ని అజయ్‌కల్లాం విడుదల చేసారు. అర్బన్, రూరల్ ప్రాంతాలను సర్వే చేస్తున్నామని తెలిపారు. గ్రామ,కంఠాల సర్వేను చేపడుతున్నామన్నారు.ఇప్పట వరకు 6వేల గ్రామాల్లోనే సర్వే పూర్తయిందన్నారు.ఇంకా 11వేల గ్రామాల్లో ఇంకా సర్వే పూర్తి కావాల్సి ఉందన్నారు.ఈ సర్వే పూర్తయితే భూవివాదాలు తగ్గిపోతాయన్నారు. ఇప్పటి వరకు దేశంలో భూములకు టైటిల్ అనేదే లేదన్నారు.ప్రస్తుతం ఉన్న డాక్యేమెంట్లు ఆధారాలే తప్ప,. యాజమాన్యపు హక్కులు కావన్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా భూయాజమాన్య హక్కులు సంక్రమిస్తాయన్నారు.ఇది ఇష్టంలేని కొందరు అడ్వోకేట్లు లేని వివాదాన్ని సృష్టిస్తున్నారన్నారు.అర్భన్ ప్రాంతాల్లో డ్రోన్ సర్వే చేపట్టారు.ఫీల్డ్ సర్వే చేపట్టాల్సి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఫీల్డ్ సర్వేపూర్తయిందన్నారు.ఆరు వేల గ్రామాల్లోనే ఫీల్డ్ సర్వే పూర్తి చేస్తే కేవలం 2శాతం మాత్రమే వివాదం వచ్చిందన్నారు.ఈ సర్వే పూర్తయితే భూవివాదాలు తగ్గిపోతాయన్నారు.ఇప్పటి వరకు దేశంలో భూములకు టైటిల్ అన్నదే లేదన్నారు.ప్రస్తుతమున్న డాక్యుమెంటు ఆధారాలే తప్ప,యాజమాన్యపు హక్కులు కావన్నారు.సర్వే పూర్తయితే ప్రస్తుతమున్న పాస్ పుస్తకాలకంటే,రెండింతలు పాస్ పుస్తకాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు.ఈ తరహా విధానం తేవాలని చాలా మంది ఐఎఎస్‌లు కలలు కంటారన్నారు.టైటిల్ ఇచ్చిన తరువాత కుడా అభ్యంతరాలకు రెండేళ్ళ పాటు గడువు ఉంటుందన్నారు.రెండేళ్ళ తరువాత కుడా ఏమైనా వివాదాల వచ్చి కోర్టులకు వెళ్తే ప్రభుత్వమే మొదటి రెస్పాండెంట్‌గా ఉంటుందన్నారు.




# ప్రధాని ఎదుట ప్రత్యేక హోదా గురించి మాట్లాడే ధైర్యం చంద్రబాబుకు ఉందా?

### రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్

**విజయవాడ,మే2.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో తన ఉనికిని బలీయంగా చాటుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్కం ఠాగూర్ స్పష్టం చేసారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలోని కీలకంశాలను బిజెపి,జనసేన,టీడీపీ కూటమి పేరిట విడుదలైన ఎన్నికల ప్రణాళికలో పొందుపరిచారన్నారు. చంద్రబాబు,పవన్ ఇది కూటమి ప్రణాళిక అంటుంటే బిజెపి కాదంటుందన్నారు.నిజానికి బిజెపికి సొంతంగా ఎన్నికల ప్రణాళిక లేదని,జాతీయ విధానం అంటూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. గురువారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలపై ఒక స్పష్టతను ఇచ్చే కార్డు ఇస్తున్నామన్నారు.నిన్నా,మొన్నటి దాకా ఏపీకి ప్రత్యేక హోదా అంటూ వచ్చిన చంద్రబాబు ఇప్పుడు ఆ విషయం ఎందుకు ఎన్నికల ప్రణాళికలో పెట్టలేదన్నారు. ప్రధాని మోడీ ఎదుట ఏపీకి ప్రత్యేక హోదా. మైనార్టీ డిక్లరేషనుల ముందు ప్రస్తావించే ధైర్యం చంద్రబాబుకు ఉందా ? అని ప్రశ్నించారు.

03-5pg5.qxd:03-5pg5.qxd 01/01/01 7:38 AM Page 1



# ప్రైవేటు ఆస్తి జాతీయవనరు అవుతుందా!

## సుప్రీంకోర్టులో వాదోపవాదాలు.. తీర్పు వాయిదా




**న్యూఢిల్లీ, మే2:** వ్యక్తుల ప్రైవేట్ ఆస్తులను సమాజ ఉమ్మడి ఆర్థిక వనరులుగా పరిగణించడం చట్టబద్ధమేనా అనే న్యాయపరమైన అంశంపై తీర్పును సుప్రీంకోర్టు రిజర్వు చేసింది. ప్రైవేట్ ఆస్తిని సమాజ హితం కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం రాజ్యాంగ అధికారం 39(బి) ప్రకారం చెల్లుబాటు అవుతుందా కాదా అనే మీమాంసను తేల్చే విషయం దీర్ఘకాలంగా సర్వోన్నత న్యాయస్థానం ముందు ఉంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని 9 మంది జడ్జిల ధర్మాసనం ఇటీవల దీనిపై విచారణను కొనసాగించింది. ప్రైవేట్ ఆస్తులు అన్నింటినీ సమాజ ఉమ్మడి ఆర్థిక వనరులుగా నిర్ణయిస్తే భవిష్యత్తులో ఏమీ మిగలదని ధర్మాసనం అభిప్రాయపడింది. సమాజ హితం పేరుతో వ్యక్తుల ఆస్తులన్నింటినీ ప్రభుత్వాలు స్వాధీనం చేసుకుంటాయంది. అదే జరిగితే మనదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రైవేట్ వ్యక్తులెవరూ ముందుకురారని హెచ్చరించింది.

సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ దీనికి అభ్యంతరం తెలుపుతూ ప్రైవేట్ ఆస్తులను సమాజ ఉమ్మడి ఆర్థిక వనరులుగా పరిగణించవచ్చా అనే విషయానికే ధర్మాసనం పరిమితం కావాలని, ఆర్థిక వనరుల పరిధి లోతుల్లోకి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. సమాజ ఉమ్మడి ఆర్థిక వనరుల నిర్వచనం పరిధిలోకి ప్రైవేట్ ఆస్తులు కూడా వస్తాయా అనే కోణంలో పరిశీలిస్తే సరైన సమాధానం లభిస్తుందని పేర్కొన్నారు. 2019 టీకా తయారీ పరిశ్రమను స్థాపించినప్పుడు అది ప్రేవేట్ ఆస్తే. కొవిడ్ విజృంభణ తర్వాత ఆ టీకా పరిశ్రమను జాతీయ వనరుగా భావించామని, అత్యవసర పరిస్థితుల్లో దేశ ప్రజల కోసం వినియోగించుకున్నామని తెలిపారు.

ప్రైవేట్ వనరులోకి ఎవరైనా ప్రవేశించవచ్చు. అయితే అది ఎంత వరకు, ఏ స్థాయి వరకు అనేది ముఖ్యం. దీనిని నిర్ణయించే బాధ్యతను చిన్న ధర్మాసనాలకు అప్పగించడమే సముచితం అని గోపాల్ శంకరనారాయణన్ సూచించారు. మనదేశంలో స్థాపించిన విదేశీ పారిశ్రామికవేత్తల టీకా తయారీ యూనిట్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే పరిస్థితి ఏమిటని ధర్మాసనం ప్రశ్నించింది. అప్పుడు విదేశీయులు ఎవరూ మన దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రాకపోవచ్చని ప్రధాని న్యాయమూర్తి అన్నారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తదితరులు వాదనలు వినిపించారు. అనంతరం ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచినట్లు తెలిపింది.

ఈ కేసులో ప్రధాన పిటిషనర్ ముంబయికి చెందిన ప్రాపర్టీ ఓనర్స్ అసోసియేషన్. మరో 15 పిటిషన్లుకూడా ఇదేవిషయమై దాఖల య్యాయి. సిజెఐ నేతృత్వంలోని ధర్మాసనంలో జస్టిస్ హృషికేశ్‌రాయ్, జస్టిస్ బి.వినాగరత్న, జస్టిస్ సుధాంశు ధూలియా, జస్టిస్ జె.బి.పార్ది వాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర, జస్టిస్ రాజేశ్ బిందల్, జస్టిస్ సతీశ్‌చంద్రశర్మ, జస్టిస్ అగస్టీన్ జార్జి మసీహ సభ్యులుగా ఉన్నారు.



## జాబిల్లిపై మన ల్యాండర్, రోవర్ ఇప్పుడు ఎలా ఉన్నాయంటే..

### తాజా ఫొటోలు విడుదల చేసిన ఇస్రో!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** చంద్రయాన్ -3 మిషన్‌లో భాగంగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) విక్రమ్ ల్యాండర్‌ను, అందులో ప్రగ్యాన్ రోవర్‌ను జాబిల్లిపైకి పంపించిన విషం తెలిసిందే. చంద్రుడిపై విజయవంతంగా దిగి విక్రమ్ ల్యాండర్ చరిత్ర సృష్టించింది. ప్రగ్యాన్ రోవర్ బయటకు వచ్చి జాబిల్లి ఉపరితలం పొటోలను పంపించింది. చంద్రుడి ఉపరితలంలపై నిర్ణీత ప్రదేశాన్ని చుట్టిరావడం కూడా సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసింది. దీంతో చంద్రయాన్ 3 విజయవంతమైందని ఇస్రో సైంటిస్టులు ప్రకటించారు. సుమారు పద్నాలుగు రోజుల పాటు విక్రమ్, ప్రగ్యాన్‌లతో టచ్‌లో ఉన్న ఇస్రో.. చంద్రుడిపై రాత్రికాగానే వాటిని స్లీప్ మోడ్‌లోకి పంపించింది. పక్షం రోజుల తర్వాత తిరిగి కాంటాక్ట్ అయ్యేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జాబిల్లి ఉపరితలంపై రాత్రి పూట మైనస్ 200 డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు పడిపోతాయని, దీంతో విక్రమ్ ల్యాండర్, ప్రగ్యాన్ రోవర్‌ల లోపల అమర్చిన పలు పరికరాలు దెబ్బ తిన్నాయని తెలిపారు. సూర్యరశ్మితో సోలార్ ప్యానెళ్ల ద్వారా వాటిని రీచార్జ్ చేసేందుకు ప్రయత్నించినా ఉపయోగం లేకుండా పోయిందన్నారు. అయితే, విక్రమ్, ప్రగ్యాన్‌ల ప్రయోగం వెనక తమ లక్ష్యం జాబిల్లిపై సేఫ్‌గా ల్యాండవడమేనని, రోవర్‌తో చిన్నపాటి ప్రయోగాలను విజయవంతంగా చేశామని వివరించారు. దీంతో చంద్రయాన్ -3 ప్రయోగ లక్ష్యంనెరవేరిందన్నారు. ఇస్రో విజయానికి గుర్తుగా అవి రెండూ చంద్రుడి ఉపరితలంపై ఎప్పటికీ ఉండిపోతాయని తెలిపారు.

# 400మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం

## రాహుల్ సంచలన ఆరోపణ!



**శివమొగ్గ,ఏప్రిల్ 2:** హసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దాదాపు 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడ్డారని రాహుల్ గాంధీ ఆరోపించారు. మాజీ ప్రధాని దేవగౌడ మనమడు, హసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యానికి పాల్పడ్డారని, వారి వీడియోలు చిత్రీకరించాడని అన్నారు. అటువంటి వ్యక్తికి ఓట్లు వేయాలని కోరిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ .. దేశ మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శివమొగ్గలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన ప్రజ్వల్‌ను మాస్ రేపిస్ట్‌గా పేర్కొన్నారు. ప్రజ్వల్ రేవణ్ణ 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడి, వారి వీడియోలు చిత్రీకరించాడు. ఇది సెక్స్ కుంభకోణం కాదు. ఇది అతిపెద్ద అత్యాచార ఘటన ఓట్ల గురించి వాళ్ల అడుతున్నప్పుడు ప్రజ్వల్ ఏం చేశాడో ప్రతి మహిళ తెలుసుకోవాలి. అతడి గురించి ప్రధానికి ముందే తెలుసు అటువంటి వ్యక్తికి కర్ణాటక వేదికగా మోడీ మద్దతు పలికారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రజ్వల్ ఒక మాస్ రేపిస్ట్ అని బిజెపికి చెందిన ప్రతీ ఒక్క నేతకు తెలుసునని రాహుల్ గాంధీ ఆరోపించారు. అయినప్పటికీ అతడు మద్దతు పలకడమే కాకుండా అతడి పార్టీతో పొత్తుపెట్టుకున్నారని విమర్శించారు.

అటువంటి వ్యక్తికి ప్రచారం చేసినందుకు గాను దేశంలో ప్రతీ మహిళకుప్రధాని మోడీ, అమీత్‌షా సహా బిజెపి నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ, ఎమ్మెల్యే రేవణ్ణ లైంగిక దౌర్జన్యం అభియోగాలపై కేసు నమోదైంది. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది కేసు విచారణకు హాజరు కావాలని వీరిద్దరికీ సిట్ ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. వారం రోజుల సమయం కావలని ప్రజ్వల్ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన దర్యాప్తుబృందం.. ఆయనపై తాజ లుక్‌అవుట్ నోటీసు జారీ చేసింది.

# కొడుకుతోపాటు తండ్రిపైనా లైంగిక హింస ఫిర్యాదులు

## ప్రజ్వల్‌రేవణ్ణ తండ్రి హెచ్‌డి రేవణ్ణపైనా సిట్ ఫోకస్



**బెంగళూరు, మే 2:** జెడిఎస్ సీనియర్ నాయకుడు హెచ్‌డి రేవణ్ణ కుమారుడు ప్రజ్వల్‌రేవణ్ణ ఇప్పటికే లైంగిక హింస కేసులో ఇరుక్కుని విదేశాల్లో ఉన్న తరుణంలో ఇపుడు తండ్రికూడా లైంగిక హింస కేసులో ఇరుకునపడ్డారు. తన ఇంట్లో జరిగిన హవన్ కార్యక్రమం జరిగిన తర్వాతరోజే జెడిఎస్ సీనియర్‌నేత, మాజీ మంత్రి హెచ్‌డి రేవణ్ణ ఒక లైంగికహింస కేసులో ఉన్నట్లు బయటపడింది. ఇందుకు సంబంధించిన భారీఎత్తున విడియోలు, ఫోటోలు కూడా వచ్చాయని చెపుతున్నారు. ఇప్పటికే రెండువేలకు పైగా విడియోలు, ఫోటోలు తన కుమారుడు ప్రజ్వల్‌రేవణ్ణకు సంబంధించి విడుదలయి పార్టీపరంగా తీవ్రచిక్కుల్లో ఇరుకున్నారు. పార్టీకూడా ప్రజ్వల్‌రేవణ్ణను సస్పెండ్‌చేసింది. అంతేకాకుండా కర్ణాటక ప్రభుత్వం ఈ కేసు విచారించేందుకు సిట్‌ఏర్పాటుచేసింది. కర్ణాటక మహిళా కమిషన్‌కూడా ప్రజ్వల్ విషయమై తీవ్రంగా పరిగణిస్తోంది. ఒకమహిళ ఇచ్చిన ఫిర్యాదుప్రకారం చూస్తేప్రజ్వల్ రేవణ్ణ ఆయన తండ్రి హెచ్‌డి రేవణ్ణ కూడా తనను లైంగికంగా హింసించారని తెలిపింది. జెడిఎస్ వ్యవస్థాపకులు మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ మనుమడే ప్రజ్వల్‌రేవణ్ణ, ప్రజ్వల్ హెచ్‌డిరేవణ్ణ కుమారుడు.

తనకు సమాచారం తెలిసిందని, ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు తాను సిద్ధమేనని, సిట్ విచారణకుసైతం తాను భయపడనని, సిద్ధంగా ఉన్నానని హెచ్‌డిరేవణ్ణ తెలిపారు. ప్రస్తుతం జర్మనీలో ఉన్న ప్రజ్వల్‌రేవణ్ణ తాను సిట్ విచారణ ముందుకు హాజరయ్యేందుకు వారం రోజులగడువు కోరారు. అయితే ప్రజ్వల్ కోసం లుకౌట్ నోటీసులు జారీచేసామని కర్ణాటక హోంమంత్రి వివరించారు.



## పుదుచ్చేరిలో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్‌నెట్‌లు!

**యానాం, మే 2:** రోజురోజుకు ఎండలు మండుతున్నాయి. అత్యధిక ఉష్ణోగ్రతలతో పలు రాష్ట్రాలు నిప్పుల కొలిమిలా మారుతున్నాయి. పగటిపూట కాలు బయటపెడితే హడలెత్తిపోవాల్సిందే! కానీ ఆఫీసులు, ఇతరత్రా అవసరాల కోసం బయటకు వెళ్లక తప్పని పరిస్థితి. అలాంటి వారి కోసం పుదుచ్చేరి సర్కార్ మంచి ఆలోచన చేసింది. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఆగే వాహనదారులు ఎండలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు గ్రీన్ నెట్స్‌తో పందిళ్ల మాదిరిగా ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ప్రజా పనుల విభాగం ఆధ్వర్యంలో పుదుచ్చేరి వ్యాప్తంగా పలు సిగ్నళ్ల వద్ద కొంత దూరం వరకు ఈ గ్రీన్ షేడ్ నెట్స్‌ను ఏర్పాటు చేశారు.

# కొవిషీల్డ్‌వల్లనే నా కుమార్తె చనిపోయింది

## సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన యువతి తండ్రి



**న్యూఢిల్లీ, మే 2:** కొవిషీల్డ్ డోసులు తీసుకోవడం వల్లనే తమ కుమార్తె మరణించిందని పూణే కేంద్రంగా పనిచేస్తున్న సీరమ్ ఇన్‌స్టిట్యూట్‌పై సుప్రీంకోర్టులో కేసు దాఖలుచేసారు. కొవిసీల్డ్ వ్యాక్సిన్‌ను సీరమ్‌సంస్థ అభివృద్ధిచేసిన సంగతి తెలిసిందే. వ్యాక్సిన్ తయారీదారు ఆస్ట్రాజెనెకా తమ వ్యాక్సిన్‌వల్ల అత్యంత అరుదైన దుష్ప్రభావాలుకూడా ఉంటాయని అంగీకరించింది. థ్రోంబోసిస్ లేదా థ్రోంబోసైటోపేనియా సింద్రోమ్ ఉంటుందని బ్రిటన్‌కోర్టులో అంగీకరించింది. దీనితో ఇపుడు భారత్‌లోని కేసులు కూడా వెలుగులోకి వస్తున్నాయి. కారుణ్య అనే యువతి 2021 జులైలో కోవిషీల్డ్ వ్యాక్సిన్ తీసుకుందని ఆ డోసువల్లనే తమ కుమార్తెమరణించిందని అన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసింది. ఈబాలిక మరణం వ్యాక్సిన్ డోసువల్ల జరిగిందని చెప్పమలేని తేల్చింది.

బాధితురాలి తండ్రి వేణుగోపాలన్ గోవిందన్ ఇందుకు సంబంధించి పరిహారం కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసారు. అంతేకాకుండా ఒక స్వతంత్రమెడికల్‌బోర్డును ఏర్పాటుచేసి ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఆస్ట్రాజెనెకా దుష్ఫలితాలను ఆలశ్యంగా అంగీకరించిందని, ఈలోపే కొందరు మరణించారని, వారిలోతన కుమార్తెకూడా ఉందని ఆయన వాదించారు. కాగా2021 మార్చినెలలో 15 యూరోపియన్ దేశాలు ఈ వ్యాక్సిన్‌ను అనుమతించలేదు. ఈడోసులు తీసుకున్న తర్వాత రక్తం గడ్డకడుతున్నట్లు ఫిర్యాదులు అందాయి. అంతటితో ఆగకుండా మరికొందరు ఆస్ట్రాజెనెకాపై కేసులు దాఖలుచేస్తారని, మరిన్ని పిటిషన్లు కూడా వస్తాయని ఆయన హెచ్చరించారు. ఈకుట్రదారులే ఈ మరణాలకు బాధ్యత వహించాలని గోవిందన్ తెలిపారు. ఇదిలా ఉంటే సుప్రీంకోర్టులో కార్మికదినోత్సవం రోజున ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలయింది. ఒక వైద్యనిపుణుల ప్యానెల్‌ను ఏర్పాటుచేయాలని, సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఈ బోర్డు సమగ్ర అధ్యయనంచేసేటట్లు ఆదేశించాలని పిటిషన్ దాఖలుచేసారు. బ్రిటన్ కేంద్రంగా ఉన్న ఆస్ట్రాజెనెకా ఇప్పటికే తమ వ్యాక్సిన్‌లో కొంతమేర దుష్ఫలితాలున్నాయని, అత్యంత అరుదుగా మాత్రమే ఉంటాయని అంగీకరించిందని, దీనిపై భారత్‌లోకూడా ఈవ్యాక్సిన్ అమలయినందున విస్తృత అధ్యయనం అవసరమని న్యాయవాది విశాల్ తివారి పేర్కొన్నారు.

## దుబాయ్‌లో మళ్లీ వర్షాలు

### ట్రావెల్ అడ్వైజరీ ఇచ్చిన భారత్ ఎయిర్‌లైన్స్

**షార్జా, మే 2:** తీవ్ర ఎండలతో ఎప్పుడూ ఉక్కిరిబిక్కిరయ్యే ఎడారి దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఇటీవల అనూహ్య వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గత నెలలో ఈఎడారిదేశాన్ని కుంభవృష్టివణికించగా తాజాగా మరోసారి ఇక్కడ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఇప్పటికే పలు అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దయ్యాయి. యుఎఇ వ్యాప్తంగా వాతావరణం మారిపోయింది. దుబాయ్, అబుదాబీసహా పలు నగరాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఫలితంగా దుబాయ్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో పలు విమానాలు రద్దయ్యాయి. కొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. శుక్రవారం వర్షాలు కొనసాగే అవకాశముందని వాతావరణ అధికారులు అంచనావేస్తున్నారు.

# బ్రిజ్‌భూషణ్ స్థానంలో కుమారుడికి టికెట్

## కైసర్‌గంజ్ స్థానంలో కరణ్ భూషణ్‌సింగ్ బిజెపి అభ్యర్థి



**లక్నో, మే 2:** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న అభియోగాలు ఎదుర్కొన్న రాష్ట్రంలోని కైసరన్‌ఘడ్ ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడంలేదు. అయితే ఎన్నికల్లో ఆతని కుమారుడు కరణ్‌భూషణ్‌సింగ్‌కు బిజెపి టికెట్ ఇచ్చింది. హైప్రొఫైల్‌కేసుగా పరిగణించే ఈ నియోజకవర్గం అభ్యర్థిని ఇప్పటివరకూ ప్రకటించ లేదు. ఇందుకోసం బిజెపి మల్లగుల్లాలు పడింది. మహిళా రెజర్లు సాగించిన సుదీర్ఘ పోరాటం బిజెపిని ఇరుకున పెట్టింది. అంతే కాకుండా మళ్లీ బ్రిజ్‌భూషణ్‌కే టికెట్ ఇస్తే పార్టీకి మరికొంత సమస్య అవుతుందని భావించి తండ్రికి బదులు కొడుకును ఈసారి బరిలోకి దించింది.

కైసర్‌గంజ్ ఎంపి స్థానానికి కరణ్‌భూషణ్‌సింగ్‌ను ఖరారుచేసిన బిజెపి అత్యంత కీలకమైన రాయ్‌బరేలి స్థానానికి కూడా అభ్యర్థిని ప్రకటించింది. ప్రతాప్‌సింగ్‌ను తమ అభ్యర్థిగా రాయ్‌బరేలిలో పోటీచేస్తారని ప్రకటించింది. ఆరుపర్యాయాలు ఎంపిగా గెలిచిన బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ లైంగిక ఆరోపణలపరంగా రాజకీయంగా గట్టి సవాళ్లను ఎదుర్కొన్నారు. దేశంలోని ప్రముఖ రెజ్లర్లు వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనలుచేయడంతో బ్రిజ్‌భూషణ్‌ప్రతిష్టకు భంగం కలిగింది. ఈ ఆరోపణలకారణంగా బ్రిజ్‌భూషణ్‌కు బదులు మరొకరివైపు బిజెపి ఫోకస్ పెంచింది. అత్యంత కీలకమైన రాష్ట్రంలో ఒక్క సీటును కూడా వదులుకోకూడదన్న పట్టుదలతో ఉన్న బిజెపి బ్రిజ్‌భూషణ్‌కు ఆ స్థానంలో ఉన్న పట్టుకారణంగా వేరే ఆప్షన్‌లేక ఆతని కుమారుడు కరణ్ భూషణ్‌కే టికెట్ ఖరారుచేసింది. చివరినిమిషం వరకూ కూడా బ్రిజ్‌భూషణ్ తనకు టికెట్ ఇవ్వాల్సిందేనన్న పట్టుతోఉన్నారు. హైకమాండ్‌కూడా ఆయనతో సుదీర్ఘ సంప్రదింపులు జరిపింది. బ్రిజ్‌భూషణ్ పెద్దకుమారుడు ప్రతీక్‌భూషణ్‌సింగ్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

# 'పోల్' పదనిసలు



అమేథీనుంచి లోక్‌సభకు పోటీచేస్తున్న కేంద్రమంత్రి స్మృతి ఇరానీ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## గాంధీ మార్గంలో ప్రచారం.. భేష్ అంటున్న జనం!



**గాంధీనగర్, ఏప్రిల్ 7:** దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఓటింగ్ జరగని స్థానాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. నాయకులు వివిధ రకాలుగా ప్రచారాలు చేస్తున్నారు. అయితే గుజరాత్‌లో పోర్‌బందర్ లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల బరిలో దిగిన బిజెపి అభ్యర్థి, కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవియా ప్రత్యేక రీతిలో ప్రచారం సాగిస్తున్నారు. పోర్‌బందర్.. జాతిపిత మహాత్మా గాంధీ జన్మస్థలం. అందుకే మన్సుఖ్ మాండవియా.. మహాత్మాగాంధీ స్ఫూర్తిగా తీసుకుని ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను అడుగుతున్నారు. మన్సుఖ్ మాండవియా గ్రామ గ్రామాన పాదయాత్ర చేస్తూ రోడ్‌షోలకు దూరంగా ఉంటున్నారు. ఈపాత విధానంలో ప్రచారానికి కారణమేమిటని విలేకరులు అడగగా, ఆయన తాను పోర్‌బందర్ నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, అందుకే మహాత్మాగాంధీ పాదయాత్రలు చేపట్టిన మాదిరిగా ప్రచారం కొనసాగిస్తున్నాయని అన్నారు. తన ఎన్నికల పాదయాత్ర ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య మద్దతు వస్తుందని ఆయన తెలిపారు. కాలినడకన ఇంటింటికీ ప్రచారం చేయడం వల్ల ఎన్నికల ఖర్చు కూడా తగ్గిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అనవసర ఖర్చులు తగ్గించాలని అన్నారు. బహిరంగ సభ నిర్వహిస్తే, వేడి వాతావరణంలో జనం కూర్చోలేరని, అందుకే ఇంటింటికీ ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. కాగా పోర్‌బందర్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి లలిత్‌వసోయాపై మాండవ్య పోటీ చేస్తున్నారు. గుజరాత్‌లోని 25 లోక్‌సభ స్థానాలకు మే 7న ఒకే దశలో ఎన్నికలు జరుగనున్నాయి.

## 400 ఓ జోకు.. 200 సీట్లే కష్టం

### బిజెపిపై ఎంపి శశిథరూర్ సెటైర్లు!



**తిరువనంతపురం, ఏప్రిల్ 2:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అధికార బిజెపిపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో తాము 400 స్థానాలు గెలుస్తామంటూ బిజెపి చెప్పడం ఒక జోక్ అని అన్నారు. కాషాయ పార్టీకి 300 సీట్లు రావడం అసాధ్యమని కనీసం 200 స్థానాల్లో గెలవడం కూడా సవాలేనని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్న బిజెపి .. ఇప్పటికే తన ఓటమిని అంగీకరించిందన్నారు. ఈ మేరకు జాతీయ వార్త సంస్థ ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ బిజెపి ఖాతా కూడా తెరిచే అవకాశం లేదని చెప్పారు. మొత్తంగా దక్షిణ భారత్‌లో 2019 ఫలితాల కంటే దారుణంగా ఫెయిల్ అవుతుందని చెప్పారు. కాగా గత నెల 26న పోలింగ్ జరిగిన రెండో దశ లోక్‌సభ ఎన్నికల్లో శశిథరూర్ తిరువనంతపురం స్థానం నుంచి బరిలో నిలిచారు. అక్కడ బిజెపి నుంచి కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, సిపిఐ నుంచి పి రవీంద్రన్ పోటీ పడుతున్నారు. తిరువనంతపురంలో తన గెలుపు చాలా సులువుగా ఉంటుందని ఆయన చెప్పారు. ఇక గత మూడుసార్లు తిరువనంతపురం నుంచి ఎంపీగా విజయం సాధించారు. ఈసారి కూడా గెలిస్తే నాలుగోసారి వరుసగా ఆ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు అవుతుంది. ఇప్పటి వరకు 190 స్థానాలకు దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగాయని, వాటిల్లో ఎక్కువ శాతం తమకే అనుకూల ఫలితాలు వెలుబడే ఛాన్సు ఉన్నట్లు చెప్పారు.

## బారాముల్లా నుంచి ఒమర్ అబ్దుల్లా బరిలోకి!




**శ్రీనగర్, ఏప్రిల్2:** లోక్‌సభ 2024 ఎన్నికలు ఇప్పటికీ రెండు దశల్లో పూర్తయింది. ఈ నెల 7న మూడో దశలోఎన్నికలు జరగనున్నాయి నాలుగు, ఐదోదశల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో మాత్రమే కాకుండా .. జమ్మూ కాశ్మీర్‌ప్రాంతాల్లో కూడా ఓటింగ్ జరగనుంది. ఈ తరుణంలో నేషనల్ కాన్ఫరెన్స్ వైస్ ప్రెసిండెంట్ 'ఒమర్ అబ్దుల్లా జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లా లోక్‌సభ నియోజకవర్గానికి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్ ట్రెజరర్ షమ్మీ ఓటెరాయ్, జమ్మూ అండ్ కశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జీ ఎన్ మోంగాతో పాటు ఒమర్ అబ్దుల్లా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈయన పీపుల్స్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు సజాద్ లోన్‌తో పాటు ఒమర్ అబ్దుల్లా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈయన పీపుల్స్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు సజాద్ లోన్‌తో పోటీ పడనున్నట్లు తెలుస్తోంది. పిడిపి ఈ స్థానం నుంచి రాజ్యసభ మాజీ ఎంపీ మీర్ ఫియాజ్ బరిలోకి దింపింది. నామినేషన్ వేయడానికి మే 3 చివరితేదీ కాగా, మే 20న పోలింగ్ జరగనుంది. బారా ముల్లా విలేకరులతో మాట్లాడుతూ.. పీపుల్స్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఆర్టిక్ 370ని పునరుద్ధరించడానికి కట్టుబడి ఉంటే.. తాను అన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంటానని చెప్పారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడైన ఒమర్ అబ్దుల్లా 2009 తర్వాత తొలిసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. జమ్ముకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా దక్కేవరకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోనని ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఆయన ప్రమాణం చేశారు. దీంతో సుమారు 20సంవత్సరాల తరువాత మళ్లీ లోక్‌సభ ఎన్నికలబరిలో అడుగుపెట్టారు.

## ఒడిశానుండి జార్ఖండ్ మాజీ సిఎం సోదరి పోటీ!



**రాంచీ, ఏప్రిల్ 2:** దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఒడిశాలోని మయూర్‌భంజ్ లోక్‌సభ స్థానం నుంచి జార్ఖండ్ ముక్తి మోర్చా మహిళా నేత, మాజీ సిఎం హేమంత్ సొరెన్ సోదరి అంజనీ సొరెన్ ఎన్నికల బరిలో దిగారు. అంజనీ సొరెన్ జార్ఖండ్ ముక్తి మోర్చా వ్యవస్థాపకుడు శిబుసోరెన్ కుమార్తె. మయూర్‌భంజ్ స్థానం నుంచి అంజనీ సొరెన్ పోటీలోకి దిగడంతో ఇక్కడ త్రిముఖ పోరు నెలకొంది. ఈ స్థానంలో బిజెపి నాబా చరణ్ మాఘీని రంగంలోకి దింపింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడి నుంచి బిజెపి విజయం సాధించారు. అయితే బిజెపి నాడు విజయం సాధించిన బిశేశ్వర్ తుడు స్థానంలో నాబా చరణ్ మాఝీకి అవకాశం కల్పించింది. ఇదే స్థానం స్థానం నుంచి సుదమ్ మారాండీ బిజెపి టికెట్‌పై పోటీ చేస్తున్నారు. సుదామ్ మరాండి ఒకప్పుడు ఒడిశా జార్ఖండ్ ముక్తి మోర్చా అగ్రనేతగా ఉన్నారు. అయితే ఆ తరువాత అతను బిజెడిలో చేరారు. సుదామ్ మరాండీకి స్థానికంగా ప్రజల మద్దతు ఉందనే మాట వినిపిస్తుంటుంది. అయితే ఇప్పుడు ఇక్కడి నుంచి జేఎంఎం తరఫున అంజనీ సొరెన్ ఎన్నికల బరిలో దిగడంతో ఈ లోక్‌సభ స్థానంలో పోరు ఆసక్తికరంగా మారింది. మయూర్‌భంజ్ జార్ఖండ్‌లోని సింగ్‌భూమ్ జిల్లాలో సరిహద్దును పంచుకుంటుంది. 2019లో అంజనీ సొరెన్ ఈ స్థానం నుంచి పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. మయూర్‌భంజ్ లోక్‌సభ స్థానంలో గిరిజనుల సంఖ్య అత్యధికం. ఇక్కడ ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఆరింటిని షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేశారు. జేఎంఎంతో పొత్తు కారణంగా ఇక్కడ కాంగ్రెస్ తన పార్టీ అభ్యర్థిని నిలబెట్టలేదు.

# టి 20 అఫ్గాన్ జట్టు కెప్టెన్‌గా స్పిన్ మాంత్రికుడు




**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీ పాల్గొనేందుకు వివిధ దేశాలు తమ జట్టును ఎంపిక చేయంలో తలమునకలై ఉన్నాయి. ఇప్పటికే ఇంగ్లండ్, భారత్, ఆస్ట్రేలియా తదితర దేశాలు తమ తమ టీమ్‌లను ప్రకటిచాయి. తజాగా ఆఫ్ఘనిస్థాన్, నేపాల్, ఒమన్ వంటి దేశాలు ప్రపంచ కప్‌లో పాల్గొనే జట్ల ఆటగాళ్లను ప్రకటించాయి. ఇందులో భాగంగా ఆఫ్ఘనిస్థాన్ జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు సారధిగా స్పిన్ మాంత్రికుడు రషీద్ ఖాన్ ఎంపికయ్యాడు. 19 ఏళ్ల యువ వికెట్ కీపింగ్ బ్యాటర్ మొహమ్మద్ ఇషాక్, 20 ఏళ్ల స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ నంగ్యాల్ ఖరోటీలకు వరల్డ్ కప్ జట్టులో అనూహ్యంగా చోటు దక్కింది. గత వరల్డ్ కప్‌కు దూరంగా ఉన్న కరీం జనత్, నూర్ అహ్మద్‌లకు ఈసారి అవకాశం దక్కింది. ఆఫ్ఘన్ల ప్రధాన బలమైన స్పన్ విభాగంలో రషీద్ ఖాన్‌తో పాటు, మోహ్మద్ నబీ, ముజీబ్ ఉర్ రెహ్మాన్, నూర్ అహ్మద్ ఉన్నారు. పేసర్ల విభాగంలో నవీన్ ఉల్ హక్, ఫరీద్ అహ్మద్, ఫజల్ హక్ ఫారూకీ వరల్డ కప్ జట్టుకు ఎంపికయ్యారు. ఇక వికెట్‌కీపర్ల కోటాలో రహ్మానుల్లా గుర్బాజ్ జట్టులోకి రాగా, స్పెషలిస్ట్ బ్యాటర్లుగా ఇబ్రహీం జద్రాన్, నజీబుల్లా జద్రాన్ ఎంపికయ్యారు. ఆల్ రౌండర్ల కోటాలో కరీం జనత్, గుల్బదిన్ నైబ్, హజ్రతుల్లా ఒమర్‌జాయ్ జట్టులోకి వచ్చారు. సిదిక్ అటల్, హజ్రతుల్లా జజాయ్, సలీం సఫీ ట్రావెలింగ్ రిజర్వ్ ప్లేయర్లుగా ఎంపికయ్యారు. ఆఫ్ఘనిస్థాన్ జట్టు కెప్టెన్‌గా రషీద్ ఖాన్, వికెట్ కీపర్‌గా రహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, నజీబుల్లా జద్రాన్, మహ్మద్ ఇషాక్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మహ్మద్ నబీ, గుల్బాదిన్ నాయబ్, కరీం జనత్, నంగ్యాల్ ఖరోటీ, ముజీబ్ ఉర్ రహ్మాన్, నూర్ అహ్మద్, నవీన్ ఉల్ హక్, ఫజల్హాక్ ఫరూకీ, ఫరీద్ అ్మద్ మాలిక్ ఉన్నారు.

నేపాల్ జట్టు: టీ 20 ప్రపంచ కప్‌లో పాల్గొనే 15 మంది సభ్యులతో కూడిన జట్టును నేపాల్ క్రికెట్ అసోసియేషన్ ప్రకటించింది. ఎటువంటి అంచనాలకు తావివ్వకుండా అందరూ ఊహించినట్లు నేపాల్ క్రికెట్ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. ఇటీవల ఒమన్ వేదికగా జరిగిన ఏసీసీ ప్రీమియర్ కప్‌లో అద్భుతమైన ప్రదర్శన కనపరచిన ప్లేయర్లకు వరల్డ్ కప్‌లో స్థానం కల్పించింది. ఈ టోర్నీలో నేపాల్ జట్టుకు రోహిత్ పాడెల్ నాయకత్వం వహించనున్నాడు. ఇక జట్టులో ఆసిఫ్ షేక్, అనిల్

## నేపాల్ జట్టుకు సారథిగా రోహిత్ పాడెల్

## ఒమెన్ టీమ్‌కు కొత్తగా అకిబ్ ఇలియాస్ నాయకత్వం

కుమార్ సా, కుశాల్ భుర్టెల్, దీపేంద్ర సింగ్ ఐరీ, లలిత్ రాజ్‌బన్షి, కరణ్ కెసి, గుల్షన్ ఝా, సోంపాల్ కమీ, ప్రతిస్ జిసి, సందీప్ జోరా, అవినాష్ బోహార, సాగర్ ధాకల్, కమల్ సింగ్ ఐరీ ఉన్నారు. కాగా ఐసీసీ టీ 20 వరల్‌న కప్‌కు నేపాల్ అర్హత సాధించడం ఇది రెండో సారి. అంతకు ముందు బంగ్లాదేశ్‌లో జరిగిన 2014 టీ 20 వరల్డ్ కప్‌లో నేపాల్ తొలిసారి ఆడింది.

ఒమన్ టీమ్: టీ 20 ప్రపంచ కప్‌లో తమ దేశం తరపున పాల్గొనే క్రికెట్ జట్టును ఒమన్ ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన తమ జట్టును ఒమన్ క్రికెట్ బోర్డు మీడియాకు విడుదల చేసింది. ఈ జట్టుకు ఆల్ రౌండర్ అకిబ్ ఇలియాస్ సారథ్యం వహించనున్నాడు. ఇప్పటి వరకూ తమ జట్టు కెప్టెన్‌గా వ్యవహరించిన జీషన్ మక్సూద్‌పై వేటు వేసిన ఒమన్ క్రికెట్ ఆ బాధ్యతలను ఇలియాస్‌కు అప్పగించింది. ఇలియాస్ గత కొంత కాలంలో ఒమన్ క్రికెట్ జట్టులో కీలక ప్లేయర్‌గా కొనసాగుతున్నాడు. ఇక ఇటీవల ఏసీసీ ప్రీమియర్ కప్‌లో అదరగొట్టిన ఆగటాళ్లకు వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కింది. ఈ జట్టులో అకిబ్ ఇలియాస్ (కెప్టెన్), జీషన్ మక్సూద్, కశ్యప్ ప్రాపతి, ప్రతీక్ అథవాలే (వికెట్ కీపర్), అయాన్ ఖాన్, షోయబ్ ఖాన్, మోహమ్మద్ నదీమ్, నసీమ్ ఖుషీ (వికెట్ కీపర్), మెహ్రాన్ ఖాన్; బిలాల్ ఖాన్, రఫీవుల్లా, కరీముల్లా, ఫయా/జ్ బట్, షకీల్ అహ్మద్ ఉన్నారు. ఇక రిజర్వ్‌లో జతీందర్ సింగ్, సమయ్ శ్రీవాస్తవ, సుఫ్యాన్ మెహమూద్, జే ఒడెద్రాలు ఉన్నారు.



# భారత్, పాక్ మ్యాచ్‌లన్నీ లాహోర్‌లోనే

**దిల్లీ:** వచ్చే ఏడాది జరగాల్సిన ఇంటర్నేషనల్ ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యమిస్తున్న పాకిస్థాన్ ఎలాగైనా భారత్ క్రికెటనజట్టును స్వదేశంలోనే ఆడించాలని పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలోనే భారత్‌ను ఎలాగైనా తమ దేశానికి రప్పించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఇందుకు ఈ మెగా టోర్నీ కోసం తమ దేశంలోని లాహోర్, కరాచీ, రావల్పిండి వేదికలను ఇప్పటికే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఖరారు చేసింది. అంతే కాకుండా వీటికి సంబంధించిన ప్రతిపాదనను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు (ఐసీసీ) సమర్పించింది. అంతేకాకుండా టీమిండియా జట్టుతో ఆడే మ్యాచ్‌లను లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో మాత్రమే జరిపిస్తామని క్రికెట్ కౌన్సిల్‌కు స్పష్టం చేసింది. ఇక టీమిండియా జట్టు భద్రత విషయంలో వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకుంటామని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వద్ద పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రతిపాదించినట్లు సమాచారం. ఇదే సమయంలో ఈ ప్రతిపాదనకు సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ)తో సంప్రదించకుండానే ఏక పక్షంగా ప్రతిపాదించడం పట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అయితే భారత ప్రభుత్వం మాత్రం పాకిస్థాన్‌కు టీమిండియా క్రికెట్ జట్టును పంపించేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇచ్చేందుకు అంగీకరించడం లేదు.

# ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌కు స్టార్ ప్లేయర్లు డుమ్మా



## ఆందోళనలో ఫ్రాంచైజీల నిర్వాహకులు

**ఢిల్లీ:** ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 సీజను 17 పూర్తి కాకుండానే పలువురు స్టార్ ప్లేయర్లు ప్లే ఆఫ్స్‌కు డుమ్మా కొట్టనున్నారు. ఈ సీజనులో వివిధ జట్లు తరపున కీలకంగా వ్యవహరిస్తున్న ఈ స్టార్ ప్లేయర్లు ప్లే ఆఫ్‌కు వచ్చే సరికి దూరం కావడంతో సంబంధిత ప్రాంఛైజీల నిర్వహకులు ఆందోళనలో ఉన్నాయి. మరోపక్క ఐపీఎల్ సీజన్ పూర్తి యిన తరువాత జూన్ 1 నుండి ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 ప్రపంచ కప్-2024 ప్రారంభం కాబోతోంది. ఈ టోర్నీలో పాల్గొంటున్న దేశాలు ఒక్కొక్క టిగా తమ టీమ్‌లను ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే వివిధ దేశాల ప్లేయర్లు ప్రస్తుతం ఇడియన్ ప్రీమియర్ లీగ్‌లో పలు ప్రాంఛైజీల తరపున ఆయా జట్ల నుండి ఆడుతున్నారు. ఐపీఎల్‌లో ఆడుతున్న పలువురు ప్లేయర్లు ఇప్పుడు టీ 20కి సంబంధిత దేశాలు తమ తమ జట్లను ప్రకటించడంతో అందులో చోటు దక్కించుకున్న వారంతా ప్లే ఆఫ్‌కు చేరకుండానే తమ దేశాలకు వెళ్లిపోతున్నారు. ప్రస్తుత ఐపీఎల్‌లో చాలా మంది ఇంగ్లాండ్ ప్లేయర్లు ఆడుతున్నారు. వీరిలో బట్లర్ రాజస్థాన్ రాయల్స్‌లోను, మొయిన్ అలీ చెన్నూ సూపర్ కింగ్స్ తరపున, జానీ బెయిర్ స్టో, సామ్ కరన్, లియామ్ లివింగ్ స్టోన్‌లు పంజాబ్ కింగ్స్ నుండి, ఫిల్ సాల్ట్ కోల్‌కతా నైట్ రైడర్స్ నుండి, విల్ జాక్స్, రీస్ టోప్లీలు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

అయితే వీరంతా ఐపీఎల్ వదిలి ఇంగ్లాండ్ చేరుకోనున్నారు. టీ 20 వరల్డ్ కప్ కోసం ఎంపి చేసిన జట్టులో వీరంతా ఉన్నారు. ఈ నెల 22 నుండి స్వదేశంలో పాకిస్థాన్‌తో జరిగే టి 201 సిరీస్ కోసం ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు వీరందరినీ సెలక్ట్ చేసింది. అలాగే ఈ సిరీస్‌లో భాగమవ్వాలని బోర్డు ఆదేశించింది. ఈ కారణంగా వీరు ఐపీఎల్ చివరి మ్యార్‌లకు అందుబాటులో లేకుండా పోతున్నారు. పాకిస్థాన్‌తో సిరీస్ ముగిసిన తర్వాత ఇంగ్లాండ్ జట్టు ఈ నెల 31న కరేబియన్ దీవులకు వెళ్లనుంది. జూన్ 4న బార్డబోస్ వేదికగా స్కాట్‌లాండ్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. గ్రూప్ బిలో ఉన్న ఇంగ్లాండ్ గ్రూప్ దశలో స్కాట్‌లాండ్, ఆస్ట్రేలియా, నమీబియా, ఒమన్ దేశాలతో పోటీ పడనుంది.



# టెన్నిస్‌లో భారత్‌కు షాక్

**ఢిల్లీ:** మాడ్రిడ్ ఓపెన్‌లో ఇండియా టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్నకు షాక్ తగిలింది. మెన్స్ డబుల్స్‌లో ఆస్ట్రేలియాకు చెందిన మాథక్యూ ఎబ్డెన్‌తో కలిసి టాప్ సీడ్‌గా బరిలోకి దిగిన బోపన్న తొలి రౌండ్‌లోనే ఓడి ఇంటిదారి పట్టాడు. మాడ్రిడ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహాన్ బోపన్న- మాథ్యూ ఎబ్డెన్ 6-7 (4/7), 5-7 తేడాతో సెబాస్టియన్ కోర్డా-జోర్డన్ థామ్సన్ చేతిలో పోరాడి ఓడిపోయారు. మరోవైపు సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ రఫెల్ నడాల్ పోరాటం ప్రిక్వార్టర్స్‌లోనే ముగిసింది. 22 ఏండ్ల చెక్ రిపబ్లిక్ ప్లేయర్ జిరి లెహక 7-5, 6-4 తేడాతో నడాల్‌కు చెక్ పెట్టాడు.

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్‌మార్కెట్లు

**ముంబై, మే 2:** దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ, రికార్డు జిఎస్‌టీ వసూళ్లు, త్రైమాసిక ఫలితాలు సూచీలను ముందుకు నడిపించాయి. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం మరో పాజిటివ్ అంశం. ఉదయంసెన్సెక్స్ 74,391.73 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమై చివరికి 128.33 పాయింట్లు పెరిగి 74,611.11 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 37.80 పాయింట్లు పెరిగి 22,642.65 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.46గా ఉంది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్, టాటా స్టీల్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటక్ మహీంద్రా బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, విప్రో, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ చమురు ధర 84.21



డాలర్ల వద్ద కొనసాగుతోంది. ప్రైవేట్ రంగ బ్యాంకు కోటక్ మహీంద్రా బ్యాంకు షేర్లు గురువారం కుంగాయి. కంపెనీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కెవిఎస్ మణియన్ తక్షణ మే ఆ బాధ్యతల నుంచి వైదొలిగినట్లు ఆ బ్యాంకు ప్రకటించడం ఇందుకు కారణం. దాదాపు మూడుదశాబ్దాలుగా కోటక్ మహీంద్రా బ్యాంకుకు మణియన్ సేల వందిస్తున్నారు. మరోవైపు ఆన్‌లైన్ ద్వారా కొత్తకస్టమర్లు చేర్చుకోవడం, క్రెడిట్ కార్డుల జారీపై ఆర్‌బిఐ ఇప్పటికే ఆంక్షలు విధించిన విషయంవిదితమే. ఈ క్రమంలో కోటక్‌షేరు ఒదశలో 4శాతంమేర క్షీణించి యేడాది కనిష్టానికి చేరింది.

# టెక్‌దిగ్గజాల మధ్య రూ.1.66 లక్షల కోట్ల ఒప్పందం..

**వాషింగ్టన్, మే 2:** ప్రపంచంలోని టాప్ టెక్ దిగ్గజ కంపెనీల మధ్య ఒప్పందం జరిగినట్లు కోర్టు పత్రాల ద్వారా బట్టబయలైంది. ఆపిల్ సఫారి బ్రౌజర్‌లో గూగుల్ డిఫాల్ట్ సెర్చ్ ఇంజిన్‌గా ఉండడానికి 2022లో 20 బిలియన్ డాలర్లు చెల్లించినట్లు గూగుల్‌మాతృసంస్థ ఆల్ఫాబెట్ ఇంక్ తెలిపింది. గూగుల్‌కు వ్యతిరేకంగా కోర్టులో దాఖలైన యాంటీట్రస్ట్ దావాలో ఈ విషయం వెలుగు చూసింది. ఆన్‌లైన్ ప్రకటనల ఆదాయం కోసం గూగుల్ సెర్చ్ ఇంజిన్ చట్టవిరుద్ధంగా గుత్తాధిపత్యాన్ని కలిగి ఉందని యుఎస్ కోర్టులో గతంలో యాంట్రీట్రస్ట్ వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఈ కేసులో రెండు టెక్ దిగ్గజాల మధ్య ఒప్పందం జరిగినట్లు ఇటీవల తేలింది. విచారణ జరుపుతున్న న్యాయ శాఖ యేడాది చివర్లో ఈ అంశంపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. ఇటీవల జరిగిన విచారణలో రెండు కంపెనీల మధ్య ఒప్పందం జరిగిందని ధ్రువీకరించాయి. ఇందుకోసం జరిగిన చెల్లింపుల మొత్తాన్ని బహిర్గతం చేయకుండా చూడాలని భావించినట్లు కొన్ని కథనాల ద్వారా తెలిసింది. కోర్టు విచారణలో నంబర్లు వెల్లడించకుండా ఈ ఒప్పందానికి గూగుల్ 'బిలియన్లు' చెల్లించినట్లు ఆపిల్ చెప్పింది. ఆపిల్ డిఫాల్ట్ బ్రౌజర్‌గా ఉన్నందుకు సెర్చ్ ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయలో 36శాతం గూగుల్ ఆపిల్‌కు చెల్లిస్తున్నట్లు తెలిసింది. కోర్టు పత్రాల వల్ల ఆపిల్‌కువస్తున్న ఆదాయమార్గాల గురించి కూడా స్పష్టత వచ్చినట్లయింది. 2020లో ఆపిల్ నిర్వహణ ఆదాయంలో దాదాపు




17.5 శాతం గూగుల్ నుంచి సమకూరిందేనని అంచనా. గూగుల్ డిఫాల్ట్ ఒప్పందాల్లో ఆపిల్ డీల్ అత్యంత ముఖ్యమైంది. యుఎస్‌లో అధికంగా ఉపయోగించే స్మార్ట్‌ఫోన్ సెర్చ్ ఇంజిన్ సఫారి బ్రౌజర్ కావడంతో గూగుల్‌కు ఈ ఒప్పందం ప్రధానంగా మారింది. 2002లో సఫారీ బ్రౌజర్‌లో గూగుల్‌ను ఉచితంగా ఉపయోగించేందుకు ఆపిల్ మొదట అంగీకరించింది. కానీ సెర్చ్ ప్రకటనల ఆదాయం పెరుగుతున్న కొద్దీ దాన్ని ఇరు కంపెనీలు పంచుకోవాలని నిర్ణయించుకున్నాయి. మే 2021 నాటికి సఫారి బ్రౌజర్‌లో డిఫాల్ట్ సెర్చ్ ఇంజిన్ కోసం ఆపిల్‌కు నెలకు ఒక బిలియన్ డాలర్లు కంటే ఎక్కువే చెల్లించిందని ప్రాసిక్యూటర్లు తెలిపారు.

# అదానీ పోర్ట్స్ లాభం రూ.2వేల కోట్లు..

**ముంబై, మే 2:** అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ గురువారం తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. మార్చి2024లో ముగిసిన ఆర్థికత్రైమాసికంలో కంపెనీ లాభం 76శాతం పెరిగి రూ.2,040 కోట్లను ఆర్జించింది. ఇది క్రితం యేడాది ఇదే కాలంలో రూ.1,158కోట్లుగా నమోదైంది. కార్యకలాపాలద్వారా ఆదాయం గత యేడాది మార్చి త్రైమాసికంలో రూ.5,797కోట్లు కాగా, ఇప్పుడు అది 19శాతం పెరిగి రూ.6,897 కోట్లకు చేరుకుంది. త్రైమాసికంలో వడ్డీకి ముందు ఆదాయాలు, పన్నులు, తరుగుదల, రుణ విమోచన 24 శాతం పెరిగి రూ.4,045 కోట్లకు చేరుకుంది. యేడాది ప్రాతిపదికన అదానీపోర్ట్స్ 28శాతం వృద్ధితో రూ.26,711కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ముఖ్యంగా పోర్ట్‌ల వ్యాపార ఆదాయంలో 30శాతం, లాజిస్టిక్స్ వ్యాపారంలో 19శాతం పెరుగుదల మద్దతునిచ్చింది. దీంతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ రూ.2ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేరుకు రూ.6 డివిడెండ్ ప్రకటించింది. ఇటీవల కొనుగోలుచేసిన గోపాల్‌పూర్ పోర్ట్‌తో పాటు, ప్రస్తుత సంవత్సరంలో విజింజం పోర్ట్‌ని ప్రారంభించడం ద్వారా వ్యాపారాన్ని విస్తరిస్తున్నాము. త్వరలోమరిన్ని పెట్టుబడులువచ్చేఅవకాశముందని ఎపిసెజ్ హోల్-టైమ్ డైరెక్టర్ అండ్ సిఇఒ అశ్వనీ గుప్తాఅన్నారు. ఇదిభారతదేశంలో 13 పోర్ట్‌లు, టెర్మినల్స్‌ను నిర్వహిస్తోంది. గుజరాత్‌లోని ముంద్రాలో అతిపెద్ద కంటైనర్ హ్యాండ్లింగ్ పోర్ట్‌ను కలిగిఉంది.

# విన్సోల్ ఇంజినీర్స్ ఐపిఒ

**ముంబై, మే 2:** విన్సోల్ ఇంజినీర్స్ ఐపిఒకు వస్తోంది. కంపెనీ ఐపిఒపై ఇప్పటికే సూపర్ హైప్ కొనసాగుతోంది. దీంతో అసలు షేర్లు పెట్టుబడిదారుల కోసం తెరుచుకోక ముందే గ్రేమార్కెట్లో ప్రీమియం ధర పలుకుతూ సునామీ సృష్టిస్తున్నాయి. వాస్తవానికి కంపెనీ సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి వ్యాపారంలో నిమగ్నమై ఉంది. కంపెనీ ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల బెట్టింగ్ కోసం మే 6 నుంచి మే 9 వరకు అందుబాటులో ఉండనుంది. ప్రస్తుతం గ్రే మార్కెట్లో ఒక్కో షేరుపై వాస్తవ ఇష్యూ ధర కంటే 125 శాతం ప్రీమియం కొనసాగుతోంది. ఐపిఒలో పెట్టుబడిదారుల కొనుగోలు కోసం కంపెనీ గరష్ట ఇష్యూ ధరను రూ.75గా ప్రకటించింది. ఈ లెక్కన ప్రస్తుతం గ్రేమార్కెట్ ప్రీమియం ఒక్కో షేరుకు రూ.95 పలుకుతోంది. అంటే ఇదే లిస్టింగ్‌రోజు వరుస కొనసాగితే ఒక్కో షేరు రూ.170 వద్ద మార్కెట్లోకి అరంగేట్రం చేయొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంటే ఐపిఒలోకంపెనీ షేర్లను పొందే పెట్టుబడిదారుల సంపద రెట్టింపు అవనుంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం షేర్ల కేటాయింపు మే10న, మార్కెట్ లిస్టింగ్ మే14న ఉండొచ్చని తెలుస్తోంది.

# ఆర్‌బిఐ వడ్డీరేట్ల తగ్గింపు మరింత ఆలస్యం!

**న్యూఢిల్లీ, మే 2:** అంచ నాలకు మించి ద్రవ్యోల్బణం పెరగడంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన వడ్డీరేట్లను యధాతథంగా ఉంచింది. దీంతో భారతీయ రిజర్వ్ బ్యాంకు కూడా వడ్డీరేట్లను తగ్గించడానికి సంవత్సరం చివరి త్రైమాసికం వరకు ఆలస్యం చేస్తుందని తాజా సర్వే వెల్లడించింది. వరుస ఏడు సమావేశాల్లో కూడా ఆర్‌బిఐ వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులుచేయలేదు. ద్రవ్యోల్బణం 4శాతం వద్ద స్థిరంగా ఉండకపోతే రేట్లను తగ్గించడం చాలా కష్టం అని గతంలో గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. మార్చిలో ద్రవ్యోల్బణం 5శాతం కంటే తక్కువగా ఉంది. అయినప్పటికీ, ఆర్‌బిఐ లక్ష్యానికి పూర్తిగా చేరువకాలేదు.

ప్రస్తుత రెపోరేటు 6.50 శాతం వద్ద ఉంది. ఎండ వేడి కారణంగా ఆహార ఉత్పత్తులు తగ్గి వాటి ధరలు పెరగ డంతో ద్రవ్యోల్బణం పెరుగుదలలో హెచ్చు తగ్గులు వస్తున్నాయి. సర్వే ప్రకారం, ఆర్థికవేత్తలు తమ త్రైమాసిక ద్రవ్యోల్బణ అంచనాలను డిసెంబర్ వరకు కొద్దిగా తగ్గించారు.

పూర్తి ఆర్థిక సంవత్సరానికి 4.5శాతం వద్ద మార్చకుండా ఉంచినట్లు సర్వేలో వెల్లడైంది. వడ్డీరేట్లను మరింత తగ్గించడం ద్వారా తమ కరెన్సీ విలువ తగ్గే అవకాశం ఉందని భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు జాగ్రత్త పడుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14